# ఆంధ్రసచిత్ర వార పత్రిక

17-7-70



40 పైసలు



# అదిగో అక్కడే మీ సొమ్మును దాచుకొంటున్నారు !

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మీ బిడ్డ కోసం ఒక సేవింగ్స్ బ్యాంక్ ఎకౌంటును ప్రారంభించండి. అతనికి భద్రతగల సురక్షితమైన జీవితారంభమును సమకూర్చండి.

చెక్కుల మూలకంగా నడపబడే మైనర్ల సేవింగ్స్ బ్యాంక్ ఎకౌంట్లు ప్రారంభించ వచ్చును:

(ఎ) సహజమైన లేక కోర్టు వల్ల నియమించ బడిన సంరక్షకుడు ప్రారంభించి అతడే మైనరు వ్యక్తుడగు వరకూ మైనరు తరపున ఎకౌంటును నడపవచ్చును. వ్యక్తుడైన తరువాత సదరు మైనరు స్వయంగా ఎకౌంటును నడుపుకో నారంభించును.

(బి) తామే స్వయంగా డిపోసిట్లను వుంచి సొమ్మును తిరిగి తీసుకొనుచుంత గల 14 సంవత్సరములు లేక అంతకు మించిన వయస్సు గల పిల్లలు ప్రారంభించ వచ్చును.

## స్టేట్ బ్యాంక్ సేవ నిమిత్తం

Aiyars. S.1997 T L


SREE PADMALAYA MOVIES
కృష్ణ సమర్పించు
శ్రీ పద్మాలయ మూవీస్
అగ్నిపరీక్ష
దర్శకత్వం: కె. వరప్రసాదరావు M.A.
నిర్మాత: జి. ఆదిశేషగిరిరావు
సంగీతం: ఆదినారాయణరావ్
కెమెరా: వి.యస్.ఆర్. స్వామి
NVKR

# ఉత్తరాలు

## కథలు

తన నాన్న [మల్లన్న] తాగు వదాలని, త్రాగుడు మానాలని దేవునికి "దణ్ణం" పెట్టుకున్న ఐదేళ్ళ కుర్రవాడు, అనుకున్న దానికి వ్యతిరేకంగా జరిగితే, దేవుడు లేడు, లేనేలేడు అన్న దగా పడిన తాత మాటలు హృదయంలో హత్తుకుని మారుమోగితే ఇక పెద్దయ్యాక అతడు నాస్తికుడవక ఏమవుతాడు?

అజ్ఞానంతో, పేదరికంతో బాధపడే పేదల భయంకర దృశ్యాలను బాహ్యంగా చూపించిన వై. రాంబాబు గారికి నా కృతజ్ఞతలు.

శర్మగారి, భగవానునిపాదాలు ధనమున్న చోటనే కళకళలాడుతాయని చాటి చెప్పే కథానిక బాగుంది.

ఈ రెండు కథానికలకు అన్వయము ఉందని గోచరిస్తుంది.

ఎస్. ఆర్. తార [హైదరాబాదు]

## సీరియల్

"నండూరి విఠల్" రచనలను లైక్ చేసే పాఠకులలో నేనూ ఒకర్తిని. వాస్తవానికి దగ్గరగా వుండి, విచిత్ర మనస్తత్వాలు గల పాత్రలను పరిచయం చేయడం యీ రచయిత ప్రత్యేకత. "మమత" సీరియల్ యింటరెస్టింగ్‌గా ఉంది.

శ్రీమతి "పరిమళా సోమేశ్వర్" రచించిన, "అపార్థం" కథ వోల్డ్ వైన్ యిన్ న్యూ బాటిల్ వలె వుంది.

అపరాజిత సీరియల్ మిక్కిలి యింటరెస్టింగ్‌గా ఉంది.

కుమారి కోటగిరి భారతి [చింతలపూడి]

## వ్యాసాలు

చేగొండి రామజోగయ్యగారు వ్రాసిన "తెలుగ్గోడు" అన్న వ్యాసం చదివే వారి హృదయాలను కదలించి, ఒకనాటి విశాలాంధ్రకు సర్వశోభాయమానంగా ప్రకాశించి, ఈనాడు దీర్ఘకాల రోగిలా, ఉందంటే ప్రజల హృదయాలు ఎంత బాధ పడతాయో ఊహించుకోవచ్చు. ఐహిక సంబంధమైన ఆస్తులు ఏవిధంగానైనా పంచుకోవచ్చు. ఏవిధంగానూ పంచుకోలేని అక్షరమాలను, కవిత్రయ విరచితంబైన మహాభారతం యిటువంటి వాటిని విశాలాంధ్రతో ఎవరికి ఎల్లా పంచుతారు? కాని గుండెలు పిండి చేసే పంపకాలు తప్పవనిపిస్తుంది.

కొంపెల్ల రాజ్యలక్ష్మి (ఎ. ఆర్. పి. కాంప్,)

* * *

మీ పత్రిక [వారపత్రిక]లో కొంచెం మదరాసు తెలుగు వాసనలు కనపడుతున్నాయి. అందుకే శ్రీకృష్ణగారి న్యూఢిల్లీ లేఖలో రాష్ట్రపతి, విస్పృహ, నక్సలయిటు వంటి పదాలు కనపడుతున్నాయి. సరైన తెలుగులో అచ్చు వేయలేరా మీరు?

ఇంకా, 26—6—70 పత్రిక [వారపత్రిక]లో యం. గిరిజాకుమారి గారి, ఇదీ లోకం కథలో, 'వినోద్ వో చిన్న హెల్ప్ చేసి పెట్టాలన్న వందన [కథలోని పాత్ర] కథాంతంలో, వినోద్‌కి జ్వరంలా వచ్చినపుడు 'నీకు చాలా జ్వరంగా వుంది. నీవు లేగవకు అంటుంది. రచయితలు కథలోని పాత్రలని బట్టి, సంభాషణలు, కూర్చితే బాగుంటుంది. చవుకబారు, బజారు భాష వాడితే, నలభై పైసలు ఖర్చు పెట్టినందుకు మనస్సు బాధ పడుతుంది.

రామకృష్ణారావు [మద్రాసు]

* సరైన తెలుగు ఏదో తెలిస్తే తప్పకుండా అచ్చు వెయ్యటానికి ప్రయత్నిస్తాము. సం॥

* * *

# సహజ సౌందర్యముతో కనపడుటకు



## ఆశా
## సౌందర్య సాధనలు




asha
కాస్మెటిక్స్

శ్రేష్ఠ ద్రవ్యాలతో చేయబడిన ఆశా ఫేస్ పౌడరు మీ ముఖ వర్చస్సుయొక్క సహజ సౌందర్యమునకు మెరుగులు దిద్దుతుంది. మీ ముఖము గంటల కొలది అందముగా ఉంటుంది. నేచురల్, రేచెల్, పీచ్ మరియు తెలుపు, నాలుగు దివ్యమైన ఛాయలలో లభిస్తున్న వాటి నుండి మీ వర్చస్సుకు సరిపోయే దానిని ఎంచుకోండి.

మీ ముఖము తాజాగా, మృదువుగా మరియు అందముగా ఉండుటకు ఆశా వ్యానిషింగ్ క్రీమును వాడండి. మీరు సహజ సౌందర్యముతో కనబడుటకు పౌడరును అద్దుకొనే ముందు రాసుకొనుటకు ఇది దివ్యముగా ఉంటుంది.

ఆశా కాటుక మీ చక్కని కళ్లకు చల్లదనమును విశ్రాంతిని ఇస్తుంది.

మీ అలంకరణను ఆశా కుంకుమతో పూర్తి చేయండి. ఇది ద్రవరూపములో లేక ముద్దగా, మూడు వివిధ రంగులలో లభిస్తోంది.

## న్యూఢిల్లీ లేఖ

3—7—70 సంచికలో శ్రీ ఎస్. నజీర్ అక్వపురంగారి లేఖ చదివాను. చివరి పేరాలో ఆయన కేల్కొనిన మొదటి పదం అర్ధజ్ఞానంతో ఆయన లేఖ కూడి వుంది అని చెప్పటానికి విచారిస్తున్నాను.

శ్రీకృష్ణ గారి 19—6—70 న్యూఢిల్లీ లేఖను శ్రీ నజీర్ సరిగా అర్థం చేసుకోలేకపోయారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితిని వివరిస్తూ కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకున్న మేడమ్ గాంధి వల్ల భారతదేశం ఎదుర్కొనే సమస్యలలో కొన్ని ఆయన వివరించారు.

కాశ్మీ గురించి ప్రస్తావిస్తూ అక్కడ లేని స్వాతంత్ర్యం ముస్లిముల కిక్కడ లభిస్తుంది అనే భావం స్ఫురించేలా వ్రాసారు. నిజంగానే అక్కడి ముస్లిములకీ స్వాతంత్ర్యం వుందా ఆలోచించండి.

'ఇక ముసల్మానులను ఐ. ఎ. ఎస్.కి కూర్చొనకుండా అడ్డు పెడుతున్నారా'' అనటంలో వారిపై ఆంక్ష విధించాలని కాదు. వారికి సర్వసదుపాయాలు అందుతున్నాయని చెప్పటానికి. కాంగ్రెసు విభజనకు ముందు ఈనాడు మేడమ్ గాంధి వోటి వెంట వున్న 'మత దురభిమానం'' వెంటి అంశాలపై ఆలోచించడం జరిగిందా. ఇప్పుడివి లేవనెత్తడం ముసల్మానుల వోట్లు సంపాదించడానికి గాదా?

ఇప్పుడు జరుగుతున్న మతకలహాలలో ఎక్కువ భాగం ముస్లిముల వల్లనే జరిగినట్లు హోం మంత్రి చవాన్‌గారి స్టేటుమెంటు శ్రీ నజీర్ చదువ లేదనుకుంటాను.

అయినా ఇందిర ముఠా జాతీయ భావం గల్గిన సంస్థల [ఆర్. ఎస్. ఎస్.] పై ఎందుకు విరుచుక పడుతున్నట్లు.

దేశ విభజనకు దోహదం చేసిన ముస్లింలీగ్ ఈనాడు మేడమ్‌గాంధిని ఎందుకు బలపరుస్తున్నది.

''భారతదేశంలో మర్యాద గల కుటుంబాలకు చెందిన ముస్లిములు లేరా'' అని అనడంలో మర్యాద గల కుటుంబాలనేకములు మనదేశంలో వుండగా

## ఉత్తరాలు

పాకిస్తాన్ వైపు చూడడమెందుకు అని ఆయన అభిప్రాయం కావచ్చు.

ఎక్కువమంది శ్రీ నజీర్ సూచించినట్లు దగ్గరి మసీదులు వదిలి దూరంగా వెళతారా అన్న మాట సమంజసమే. దీనికి సమాధానం ''ఎందరో ముసల్మానులు'' అన్న శ్రీకృష్ణ వాక్యంలోనే వుంది.

1965 లో పాకిస్తాన్—భారత్ యుద్ధంలో ముసల్మానులు నిజంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసారు. కారణం ఆనాడు మనకు సుస్థిరమయిన ప్రభుత్వాధినేత లాల్‌బహదూర్‌జీ ఉన్నారు. కానీ ఈకాలం 'శకునం రాకూడని వారే శంఖుస్థాపనలు చేస్తున్న కాలం'' అని శ్రీ నజీర్ తెల్సుకోవాలి.

ఈనాడు మనకు కావలసినది ఒకరినొకరు విమర్శించుకోవడంగాదు. నిజానిజాలు తెల్సుకుని ఒకటిగా బ్రతకటం. సోషలిజం పేరుతో దేశాన్ని స్వప్రయోజనాలకు అనుగుణంగా త్రిప్పుకుంటున్న [వి] నాయకులకు బుద్ధి చెప్పడం.

శ్రీ నజీర్ సోదరుడు ఈ విషయాల నన్నింటిని సహృదయంతో అర్థం చేసుకుంటారనుకుంటా

వాణి [రాజమండ్రి]

### గ మ ని క

ఈ వారం మధ్య పేజీల్లో ప్రచురించిన 'ఆరాధన' కొత్త సీరియల్ ఆరంభంలోని శ్లోకం—

కస్తూరీ తిలకం లలాట ఫలకే
వక్షస్థలే కౌస్తుభం
నాసాగ్రే నవమౌక్తికం కరతలే
వేణుం కరే కంకణం
సర్వాంగే హరిచందనంచకలయం
కంఠేచ ముక్తావళీమ్
గోపస్త్రీ పరివేష్టితో విజయతే
గోపాల చూడామణిః॥

అని వుండాలి. పాఠకులు గమనించ గోర్తాము. సం॥




# ఆంధ్రపత్రిక వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 17—7—'70
శ్రీసాధారణనామ సం॥ఆషాఢ మా॥ శుద్ధ త్రయో॥

సంపుటము: 63 సంచిక: 44

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్


ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1.

పోస్టుద్వారా

| | |
|---|---|
| సంవత్సర చందా | 26.00 |
| 6 మాసముల చందా | 13.00 |
| 3 మాసముల చందా | 6.50 |


## విషయానుక్రమణిక

ముఖచిత్రం
కానుదేశు ఫొటో. ప్రభాకర్



అబ్బ, ఎంత కంపు కొడుతోంది!
హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ వ్యవహారాలు
పాత కాంగ్రెసు దృష్టిలో కొత్త కాంగ్రెసు.
కొత్త కాంగ్రెసు దృష్టిలో పాత కాంగ్రెసు
రాజకీయ అస్థిరత్వం
కేరళ
పంజాబ్

# బాబూజీ, శివాజీ, ఛోటారాజా...

జనవరి 1971 లో పార్లమెంటరీ ఎన్నికలకి రాజకీయ పక్షాలు సిద్ధం అవుతున్నారు. కేంద్ర మంత్రివర్గం సవరింపులు, పాత కాంగ్రెసు కమిటీ మూన్నాళ్ల సభలు నేటికి సూచనలు.

కేంద్ర మంత్రివర్గం సవరింపులు ఎందుకు జరిగాయి? దేని కోసమూ కాదు, అనుకోనటం పొరపాటు. ఒకటి— మేడమ్ ఇందిరా గాంధిగారు తమ పక్షానికి రెండు భుజాల వంటి బాబూ జగజీవనరాం మియాన్ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్‌లకి, 'మీరు లేకపోయినా మేము బతకగలము, మీ అవసరం తీరింది కాబట్టి మిమ్మల్ని తోసి వేస్తున్నాము!' అని చెప్పి వెయ్యటం జరిగింది. మియాన్ సాహెబ్ కోరలు చూపించపోయారు కాని, వీరు రాజీనామా చేస్తున్నారనే పుకార్లని కొన్ని పత్రికలు ప్రచురించాయి కాని ప్రధానమంత్రి [లేక వారి సలహాదారులు] మియాన్ సాహెబ్ చేసిన అల్లరి చాలు. ఇక ఆయనని పారిశ్రామికాభివృద్ధి శాఖ నుంచి కదపటం మేలు అని నిశ్చయం చేసుకున్నట్లు తోస్తుంది. మియాన్ సాహెబ్ నాయకత్వం కింద పారిశ్రామికాభివృద్ధి శాఖ కాస్తా పారిశ్రామికాభివృద్ధి పొందని శాఖ అయిపోయింది. వారు సాధించిన కీడుని సరిదిద్దటానికి కనీసం అయిదు సంవత్సరాలు పడుతుందని విచక్షణ కల విజ్ఞులు చెప్తున్నారు. వీరి కృషితో దేనినయినా పోల్చాలంటే 'ఇంటరిమ్ ప్రభుత్వం' కాలంలో లియాకత్ అలీ ఖాన్ బడ్జెట్టునే పోల్చాలని చెప్పవచ్చు.

## నెహ్రూ ఉపాయం

సింహాసనానికి పోటీ చెయ్యదలచుకున్న వారందరినీ నాశనం చెయ్యటం శ్రీ నెహ్రూ అనుసరించిన ఉపాయం. వారి కుమార్తెగారు కూడా అదే ఉపాయాన్ని అనుసరిస్తున్నారు.

## బాబూజీ సహాయం

ఒకప్పుడు శ్రీయుతులు మొరార్జీ దేశాయి, జగజీవనరావ్, చవాన్‌లు రాజ్యాధికారానికి పోటీదారులు. ఆమె మొదట దేశాయిని నాశనం చేశారు. ఈ సందర్భంలో ఆమెకి శ్రీ జగజీవనరావ్ సాయం కావలసి వచ్చింది. మేడమ్ గాంధిగారికి సంబంధించినంతవరకూ శ్రీ చవాన్ ప్రభువు అయ్యారు, రాష్ట్రపతి ఎన్నిక తర్వాత ఆయన తమ స్వామిభక్తిని నిరూపించుకొనటమే ధ్యేయంగా పెట్టుకున్నారు. మేడమ్ గాంధిగారుగాని, వారి మిత్రులు గాని మాత్రం ఆయనని ఎప్పుడూ నమ్మలేదు. అసలు జగజీవనరావ్ గారిని పార్టీ అధ్యక్ష పదవి, మంత్రి పదవిలో కూడా ఉంచటానికి కారణం—ఆయన సింహాసనం అయితే చవాన్‌గారిని పట్టపగ్గాలుండవనే, అని ఆమె పక్షం వారు అంటూ ఉండేవారు.

మంత్రివర్గం సవరణలలో శ్రీ చవాన్ నష్టపోలేదు(?)యారు. శ్రీ జగజీవన్‌రావ్‌గారికి—మీ యజమానురాలు ఎవరో గుర్తు ఉంచుకోండి, అనే సందేశం చేరింది. ఇదంతా జరిగే ముందే మేడమ్ గాంధిగారు ఆంతరంగిక శాఖ నుంచి 'పరిపాలన' [సర్వీసెస్] ఉపశాఖని తీసివేశారు. ఈ ఉపశాఖకి ప్రత్యేక కార్యదర్శిని ఒకరిని నియమించారు. ఈ కార్యదర్శి ద్వారా అన్ని ప్రభుత్వోద్యోగాలనీ [ప్రభుత్వ రంగం పరిశ్రమలతో సహా] చేతిలో ఉంచుకొనవచ్చు. ఇక సెంట్రల్ ఇంటలిజెన్స్ బ్యూరోని [ఇది దేశవాళీ 'గెస్టాపో' వంటిది!] కూడా తమ కిందకే మార్చుకున్నారు. ప్రధానమంత్రి ఆధిపత్యం కిందకి మారిన మరొక శాఖ— ఆర్థిక శాఖలోని విదేశ ద్రవ్య శాఖ..

ఇటీవల కొన్నిచోట్ల మతకలహాలు జరిగాయి. శ్రీ చవాన్ ఆ చోట్ల పర్యటించారు. పర్యటన ముగిసిన కొంతకాలంలో ఆయన శాఖ నుంచి బదిలీ అయ్యారు. ఇది కొంత విడ్డూరంగానే ఉంది. ఇప్పుడు ఆయన ఆర్థికశాఖమంత్రి మేడమ్ ఇందిరాగాంధీగారికి కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగేగారు కొన్ని ఆదేశాలు చేస్తున్నారు. వాటి ప్రకారం కొన్ని వామపక్ష విధానాలను అమలు జరిపే బాధ్యత శ్రీ చవాన్‌కి ఉంది.

## శివాజీ

శివాజీ ఏకైక ప్రతినిధి అనిపించుకున్న శ్రీ చవాన్ కేంద్ర మంత్రివర్గంలో ఉండేందుకు ఏది చెయ్యమన్నా చేస్తారు, అని ఇక్కడ కొందరు అనుకుంటున్నారు.

బాబూ జగజీవనరామ్‌గారు ఇప్పుడు రక్షణశాఖ మంత్రి అయ్యారు. వారు ఆహార, వ్యవసాయ శాఖలని ఎంత చక్కగా నిర్వహించారో [illegible] కారులు నిర్ణయిస్తారు. రైల్వేలకి సంబంధించినంతవరకూ ఆయన సాధించినది ఒకటి ఉంది. తమ కులాలవారిని ఎందరినో రైల్వేలలోకి తోశారు. అర్హతలు లేనివారు [illegible] చేరటం వల్ల ఈ శాఖలో [illegible]. మేడమ్ గాంధిగారికి ప్రీతిపాత్రులయిన మరొకరు, శ్రీ షానవాజ్ ఖాన్‌గారు, నేడు వెంకి [illegible] జీతం సంపాదించుకుంటున్నారు. వారు [illegible] వారిని ఎందరినో రైల్వే [illegible] చేర్చేవారు. అప్పటి కాలంలో వారు రైల్వే శాఖ ఉపమంత్రి. పెద్దగా—బాబూజీ




—దినతంతి సౌజన్యంతో

షి నవాజ్ ఖాన్‌లు— లౌకిక [సెకులర్] విధానానికి పెట్టిన పేర్లు...

## బలాత్కారం కధ

కొంతకాలం క్రితం కొంతమంది రయిల్వేసార్వర్లు ఆడవాళ్ల కంపార్టుమెంటులో ఉన్న ఒక వనితని బలాత్కరించారు. ఈ ఉదంతం గురించి లోక సభలో అనుకున్నారు. అయినప్పటికీ దానిని బయటికి పొక్కకుండా అణిచి వేశారు. ఈ నేరానికి ఆరోపణలోనయిన వారందరూ ఒక వర్గానికి చెందిన వారు. అదే దీని వెనుక రహస్యం. ఇక మనదేశ రక్షణశాఖ నిర్వహణలో బాబూజీగారు రయిల్వేలలో చేసిన దానిలో నాల్గవవంతు చేసినా చాలు— భారతదేశ రక్షణలు నడలిపోవటానికి.

దినేష్‌సింగ్‌గారు బాగా నవ్వుల పాలయ్యారు. విదేశ వ్యాపారశాఖలో వారు బాగానే పనిచేస్తూ వచ్చారు. కాని, ఆయన ఆశ చాలా పెద్దది. శ్రీ నెహ్రూని మించి పోవాలనుకున్నారు. విదేశ వ్యవహారాల మంత్రి అవాలనుకున్నారు. విదేశ విధానాలలో ఏవిధంగా నడుచుకోవాలో ఆయన అగ్నతో నేర్చిన విద్య. బాల్యంలో స్టాంపులు సేకరించే వారుట. 'వంటగది మంత్రివర్గం' రోజుల్లో వారు ఎలాగో విదేశ వ్యవహారాలశాఖకి తమని మార్పించు కున్నారు. తామే అసలు ప్రధానమంత్రి లాగ ప్రవర్తించటం ప్రారంభించారు. వారి అహం ఇంతా అంతా కాదు. అహంకారానికి రెండు కాళ్లు వచ్చాయి అనేవారు కొందరు ఆయనని గురించి మాట్లాడుతూ.

## ఉద్యోగాల వేట...

ఈ శాఖలో ఆయన ఎందరితోనో పేచీలు పెట్టుకున్నారు. ఇక పార్లమెంటులో ఆయన ధోరణి సంగతి సరేసరి. దీనికితోడు అఖిల భారత కాంగ్రెస్ సంఘం సమావేశంలో ఆయనని విదేశ వ్యవహారాల మీద చర్చకి పిలవలేదు ఇదంతా ఆయనకి జరగయే దానిని సూచించేవే. ఆయన మాత్రం ఏదీ గుర్తించుకోకుండా కొందరు పత్రికా విలేఖరుల సహాయంతో వార్తలలో వెలుగుతూ వచ్చారు. తమ శాఖ మారిస్తే రాజీనామా ఇస్తామని ప్రకటించారు. రాజీనామా మాత్రం రాసి ఇవ్వలేదు. ఉద్యోగాల వేట ఇలా ఉంటుంది.....

ప్రధానమంత్రి శ్రీ దినేష్‌సింగ్‌కి ఉక్కుశాఖ ఇస్తామన్నారు. ఈ శాఖ వద్దని ఆయన ఉత్తరం రాయలేదు ప్రధానమంత్రి గదిలోనుంచి బయటికి వస్తూ శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ [ప్రధాన మంత్రి అంతరంగికులలో ఒకరు] కనిపిస్తే ఆయనతో గంటా ఇరవయి నిముషాలు మాట్లాడారు. ఈ ఎనభయి నిముషాలలో వారు కొత్త శాఖని ఒక దానిని స్వీకరించటానికి వప్పుకున్నారు. ప్రధాన మంత్రితో గదిలో పది నిముషాలు మాట్లాడి అంగీకరించలేకపోయిన దినేష్‌సింగ్‌గారు శ్రీ దీక్షిత్‌తో ఎనభయి నిముషాలు మాట్లాడి పారిశ్రామికాభివృద్ధిశాఖని పుచ్చుకొనటానికి వప్పేసుకున్నారు.

## ఉక్కు, సేవ...

దేశసేవే గనుక ప్రధానమయితే ఉక్కు, భారీ ఇంజనీరింగ్ శాఖ పారిశ్రామికాభివృద్ధి శాఖకన్నా ముఖ్యమయినది. ఈ శాఖ అధ్వర్యం కింద నాలుగు పెద్ద ఉక్కు కర్మాగారాలూ, రాంచీ భారీ ఇంజనీరింగ్ సంస్థ, దక్షిణాదిన రాబోయే మరొక నాలుగు ఉక్కు కర్మాగారాలూ ఉన్నాయి. వీటి నిర్వహణ బాగా జరిగితే దేశానికి ఎంతో మేలు చేకూర్చినట్లే. ఈ శాఖని శ్రీ దినేష్‌సింగ్‌కి ఇస్తామని ప్రధాన మంత్రి అన్నారంటే శ్రీ సింగ్‌పట్ల వారికి ఎంతో విశ్వాసం ఉందన్నమాటే. శ్రీ సింగ్‌మాత్రం ఈ గౌరవాన్ని, బాధ్యతని నిరాకరించారు. తమకి సేవ కన్నా డంబం మీదనే ప్రీతి ఎక్కువ అని నిరూపించుకున్నారు.

ఆయన పారిశ్రామికాభివృద్ధిని ఎందుకు కోరుకున్నారు? పరిశ్రమలకి లయిసెన్సులు ఈ శాఖ ఇస్తుంది కాబట్టి. లయిసెన్సులు పంచిపెట్టేవారికి మంచి పలుకుబడి ఉంటుంది కాబట్టి. అయితే, ప్రధానమంత్రి వీరి ఎత్తుని కనిపెట్టేశారు. పరిశ్రమలకి లయిసెన్సులు ఇచ్చేశాఖని ఈ శాఖ నుంచి తీసివేశారు. ఇక మీద లయిసెన్సులని ఈ శాఖ వారే తనిఖీ వగయిరా చేసినప్పటికీ వాటిని మంజూరు చేసేది ప్రధానమంత్రి అధ్యక్షత కింద ఒక అమాత్య సంఘం, అని నిర్ణయించారు. పారిశ్రామికాభివృద్ధి కావాలని కోరుకున్న శ్రీ దినేష్‌సింగ్ ఇప్పుడు ఎలాగ

(64వ పేజీ చూడండి)

# అత్తగారిలా వుంటే?

"ప్రభ"




ఆశఅనేది లేకపోతే మనిషి బ్రతకలేడు. మనిషి మనుగడమీద ఆశ చాల ప్రభావాన్ని చూపుతుంది. నిన్న జరిగిపోయిన దానిగురించికంటె రేపు జరుగబోయే దానిమీదే ఎక్కువఆశను లోభాన్ని పెంచుకుంటాడు సగటు మనిషి.

పెళ్లయిన రెండేళ్లకే సౌభాగ్యాన్ని చెరపుకుని గాలిలో దీపంలా - నిరాధారంగా మిగిలిపోయిన అన్నపూర్ణలో తిరిగి జీవితేచ్ఛను, ఆశను చిగురింప జేసినవాడు మూణ్ణెల్లన్నా నిండని ఓ పసికాయ. ఆ పసికాయే ఆమె ఆరవప్రాణంగా మిగిలిపోయాడీ ప్రపంచంలో ఆమెకి తోడుగా.

నేను ఎవరికోసం, ఎందుకు బ్రతకాలి? రోజూ ఎంతో మంది శివసాన్నిధ్యంలో చేరతారు కాని నావంటి నిరాశ్రయకి నిర్భాగ్యురాలికి మాత్రం చావు రానివ్వడు ఆ భగవంతుడు, అని విరక్తితో కుమిలిపోతుంటె 'నేనులేనా అమ్మా, నా కోసం బతకవూ? నాన్నలేక నీవు లేకపోతే నే నేమైపోతాను' అన్నట్లు ఒడిలోవున్న బిడ్డ కేవ్వుమనేవాడు. వాడి ఏడ్పు వింటూనే ఆమెలో మాతృత్వం మేల్కొనేది.

చప్పున వాణ్ణి గుండెల కత్తుకుంటూ 'ఎవరూ లేకపోవడమేం? నాకు నీవు లేవూ కోటివేల నిధుల నిక్షేపానివి ... నీకోసమైనా బతుకులో ఆశ పెంచుకుంటూనురా బుజ్జీ, నిన్నుపెంచి నీ నీడలో సేద తీర్చుకుంటానురా నేను' అనుకునేది ఉద్వేగంగా.

ఆమె తలెత్తి చూరులోకి చూసేది తీక్షణంగా. ఆచూరులో గడ్డితో పొందుగ్గా నిర్మించుకున్న భవనంలోంచి పిచికమ్మ కిచకిచలు వినిపించేవి దర్పంగా. 'నేను చూసావా ఎలా పోషించుకుంటున్నానో నా కూనల్ని నీవేమిటి అలా బెంబేలు పడిపోతావు' అని ఎద్దేవా చేసినట్లు వూహించుకొని 'ఒక్కొక్క గింజే ఏరుకుని తినే ఆ అల్ప ప్రాణికన్న లేసిపోయానా నేను శక్తి, యుక్తి, పట్టుదల పుష్కలంగా వున్న స్త్రీ జాతికి వారసురాలనైన నేను బతకడానికి ఎందుకు భయపడాలి? నా కొడుకుని ప్రయోజకుడిగా తీర్చిదిద్ది వాడో యింటివాడయ్యాకే ఈ ప్రాణికి విముక్తి అనుకుందామె దృఢనిశ్చయంతో.

అన్నపూర్ణ అత్తగారికి వెనకాల స్థిరాస్తులేమి లేవు. అబ్బాయి అందచందాలు చదువు, ఉద్యోగం చూసి మోజుపడి అన్నపూర్ణనిచ్చి చేసాడు తండ్రి. విధి వక్రించింది, రాయిలాంటి మనిషి. అకస్మాత్తుగా మృత్యువాత పడ్డాడు. అన్నపూర్ణకి వెనకాదరవు లేక తిరిగి పుట్టింటి ఆశ్రయంలోకే వచ్చేసింది. అత్తగారు కూతురుదగ్గరకెళ్లిపోయింది గడిచేదారి లేక. ముగ్గురన్నయ్యలున్నారు నాకేంలోటు, తోడబుట్టినదాన్ని ఆదుకోకపోతారా అనుకున్న అన్నపూర్ణ అభిప్రాయం తప్పని ఆ తర్వాత సంఘటనలే బోధించాయి.

అన్నలు ముగ్గురూ వేరుపడిపోయి చాన్నాళ్లయ్యింది. అన్నపూర్ణ వచ్చిన కొత్తలో 'దానికేం లోటు మేము లేమా' అని డంబాలు పలికిన అన్నలే తెగించి 'మా యింట్లో వుండమ్మా' అని ఒక్కళ్లూ అనలేదు పైగా ఒదినలు 'ఆ పని సాయం చేయలేదు, ఈ పని సాయం చేయలేదు' అని ఎత్తిపొడుస్తుండే వాళ్లు చాటు మాటుగా.

వాళ్ల ఆదరణ కరువైనా ఈ కఠినోక్తులు మాత్రం భరించలేకపోయిన అన్నపూర్ణ వో రోజు కళ్లనిళ్లు పెట్టుకుంటూ 'అక్కడకే వెళ్లిపోతానమ్మా' అంది తల్లితో.

'వెళ్లిపోతావా! ఎక్కడికే? అక్కడేం వుందని వెళ్తావు?' అదిరిపడి చూసిన తల్లి కోపంగా విదిలించింది.

'తింటానికి లేకపోయినా ఆత్మగౌరవం వుంటుంది లేమ్మా, అది పోగొట్టుకుంటూ ఇక్కడ పడివుండేకన్న ఒక పూట పస్తు వున్నా అక్కడే వుండటం మంచిదని' నసుగుతూ చెప్పిందామాట. భర్త వున్నప్పుడే తనని అభిమానంగా చూడలేని అత్తగారిప్పుడు తనని ఎంత ఆదరణగా చూస్తుందో అని మనసులో వో మూల శంకిస్తూనే వుంది. అత్తగారి భయంకర స్వభావం తల్చుకుంటె అన్నపూర్ణకి వంటి మీద తేళ్లు జెర్రులు పాకినంత భయంగా వుంటుంది ఇప్పటికే. తను వో కోడలికి అత్తగారినవనే మాట నిద్రలో కూడా మర్చిపోలేనంత అహంకారి. ఆవిడ అత్తగారి దర్పంతో పెట్టిన పాట్లు ఆ అధికారం ఏ కోడళ్లకూ వద్దు బాబూ అనుకునేది అప్పట్లో, అటువంటి అత్తగారి దగ్గరకే తిరిగి వెళ్లాలంటె శరీరం కంపిస్తున్నది భయంతో. కాని, అడుగడుక్కీ చిన్నబోతూ అవమానింపబడుతూ వుండేకన్నా ఆ బతుకే ఎన్నో రెట్లు మెరుగ్గా అనిపిస్తున్నది.

కూతురి మొహంలో ఏం చదివిందో ఆ తల్లి 'నువ్వెవరికో ఎక్కడకూ వెళ్లవద్దు, మనిద్దరమూ దక్షిణంవేపు వసారాలో వుందాము' అంది దృఢంగా

'కూతురు వచ్చింది తల్లిని విడదీసింది' అని కోడళ్లు నూటి పోటిగా అంటున్నా లెక్కలేనట్లు కూతురితో దక్షిణం వేపు వసారాలో వేరే పొయ్యి పెట్టించుకుంది అన్నపూర్ణ తల్లి. కొడుకులు పండిన పంటలో కొంత యిచ్చేవారు తల్లికి. అప్పడాలు వత్తి, విస్తళ్లు కుట్టి, పై ఖర్చులకు పొదుపుచేసేది అన్నపూర్ణ. అన్నపూర్ణకు ఆశలన్నీ ఆ కొడుకు మీదే. వాణ్ణి పెంచి ప్రయోజకుడిగా చేసి వాడో యింటివాడై పెళ్లాం బిడ్డలతో కలకల్లాడుతుంటె చూసి ఆనందించడమే నా ఆశయం. తల్లిగా నా కర్తవ్యాన్ని నెరవేర్చేలా నాకు సహాయపడు భగవంతుడా అనుకునేది — నిశ్శబ్ద నిశీథిలో గతాన్ని నెమరువేసుకుంటూ భవిష్యత్తులోకి ఆశగా తొంగిచూస్తూ.

రోజులు గడుస్తున్నాయి. బోసినవ్వులతో మూగసైగలతో తల్లి ఆనందానుభూతులకు దోహదకారైన పసివాడు తప్పటడుగుల్లోకి చిలకపలుకుల్లోకి ఎదిగివచ్చి తల్లి మనసుకి మరింత సంతోషాన్ని చేకూరుస్తున్నాడు. నడుస్తూ నడుస్తూ బోర్లపడిపోతాడు, నీళ్లబిందెలు దొర్లించేసి పక్కున నవ్వుతాడు, వాడు ఏదో ఒక అల్లరి చేస్తూనే వుంటాడు. వాడు చేసే అల్లరితో ఒక్కోసారి అన్నపూర్ణకు మహా విసుగుపుట్టేది. కోపం పట్టలేక చెళ్లున ఒక్కటేసేది. వాడు బిత్తరపోయిచూసి అంతలోనే గుక్కపట్టి తల్లిని వాటేసుకునేవాడు. వాడు ఏడుస్తుంటె అన్నపూర్ణలోని మాతృహృదయం తల్లడిల్లిపోయేది పాపిష్టిదాన్ని ఎలాకొట్టానో? నా చేతులు విరిగిపోను నా బాబుకేదూ, నా బంగారుకొండ, ఇంకెప్పుడూ కొట్టను గాక కొట్టను, అనుకునేది, పొంగిపొరలే వాత్సల్యంతో వాణ్ణి ముద్దు చేస్తూ. అంత ఏడుపూ ఏమయ్యేదో కిలకిలా నవ్వేసేవాడు.

వాడు పెరిగి ఇంటిని వో కొలిక్కి తెచ్చేదే కాకుండా ఆ యిరుగు పొరుగు ఇళ్లన్నీ చక్కేసి వచ్చేవాడు. వాడి అల్లరి చేష్టలు తనకి ముద్దుగాని ఇంకొకళ్లకి ముద్దెలా అవుతుంది, అందుకే వాడుచేసే అల్లరి అన్నపూర్ణ ప్రాణానికి వో సమస్య అయ్యి కూర్చుంది. వాడు అల్లరిచేస్తే మందలిస్తుంది. కోపం పట్టలేక ఒకటి వేస్తుంది కాని ఎవరన్నా వాణ్ణి అదిలించినట్లుగాని కొట్టినట్లుగాని చూపిందా అన్నపూర్ణ భరించలేకపోయేది. 'ఎంతలా కొట్టేశారో? వాళ్లకి పిల్లల ముదు ముచ్చట్లు తెలిస్తేకదూ'అని బాధపడిపోయేది

వాడు తన కన్ను కప్పి బైటికెళ్తే చాలు ఆ తల్లి ప్రాణం తల్లడిల్లిపోయేది. 'వాడు అల్లరి చేస్తున్నాడేమొ వాణ్ణి బాత్తున్నారేమొ'అని అసలు వాడి అల్లరికి జడిసే ఎక్కడికీ వెళ్లేది కాదు. వో వేళ వెళ్లినా కళ్లన్నీ వాడిమీదే, 'నాకు మిగిలిందే వీడు, వీడు లేకపోతే నేనూ లేను' అనుకుంటుండకూడా. ఎప్పుడన్నా కొడుక్కి

## అత్తగారిలావుంటే

జ్వరం వచ్చి మంచం ఎక్కితే 'ఆ పాపిష్టి జ్వరం నా కైనా వచ్చిందికాదు పసివెధవని పట్టి పీడిస్తున్నది' అని వ్యగ్రురాలయ్యేది. తిండిలో అయినా మొదట కొడుకు పొట్ట ఆలోచించే తన విషయం చూసుకునేది 'నేను తినేస్తే వాడికి చాలదేమో. ఈ కాస్త వాడికే వుంచుతాను' అనుకునేది.

ఒకసారి బంధువుల యింటికి వెళ్ల వలసి వచ్చింది. పొరుగూళ్లో కొడుకు ఏం ఆగడాలు చేస్తాడో అని, కొడుకుని తల్లి కప్పజెప్పి వెళ్లింది కాని ఆమె దృష్టంతా యింటిమీదే వుండిపోయింది. 'ఏం అల్లరి చేస్తున్నాడో అమ్మని ఎన్ని ముప్పతిప్పలు పెడుతున్నాడో? అమ్మ కన్నుగప్పి వీధిలోకి వెళ్తాడేమో? అమ్మ చూస్తుందో లేదో? కొంపదీసి దేనికింద యినా పడడు కదా—అమ్మ వాడికింకా అన్నం పెట్టిందో లేదో? వాడి ఆకలే వాడికి తెలియదు. కడుపునిండా తిన్నాడో లేదో' ఇలా పరిపరి విధాల పోయే ఆలోచనలతో పరితపిస్తూ ఆందోళనగా తిరిగింది. మనసక్కడ నిలవడగా వుండలేక వెంటనే బైలుదేరిన చోటికి వచ్చేసింది.

ఇలా అడుగడుక్కీ ఆందోళన, ఆరాటం పడుతూ కొడుకుని పెంచుకొస్తున్నది అన్నపూర్ణ. కొడుకు వయసు పెరిగే కొలదీ ఆమె భయాలు మరోలా వుండేవి. చిన్నప్పటిలా అల్లరిచేసి ఇంటిమీదకు ఏం గొడవలు తెస్తాడో అనే భయసందేహాలకు, పరుగెత్తి చెట్లెక్కి పడి, కాలో, చెయ్యో విరుచుకుంటాడనే ఆందోళనకి దూరమైనా వ్యక్తుడైన కొడుకు స్కూలు ఉద్యమాల్లో పాల్గొంటాడేమో, ఏ రాజకీయ విష వలయాల్లో అయినా చిక్కుకుంటాడేమో, పార్టీల్లో చేరి ఏ అఘాయిత్యాలు చేసి తన కడుపులో చిచ్చు పెడతాడో అని లోలోపలే హడలిపోయేది. రాత్రిపూట కాస్త ఆలస్యంగా వస్తే చాలు సవాలక్ష ప్రశ్నలు వేసేది ఆలస్యానికి కారణం చెప్పమంటూ. చప్పున వాణ్ణి ఏ యింటివాణ్ణి చేస్తేగాని ఈ తిరగడాలు తగ్గవు, నా మనసుకీ నిశ్చింత వుండదు, అనుకునేది ప్రయోజకుడైన కొడుకుని తనివిదీరా చూస్తూ.

బెల్లం చుట్టూ చీమలు చేరినట్లు పెళ్లికెదిగిన కొడుకున్న తల్లిచుట్టూ చాలమంది చుట్టాలు చేరి యోగక్షేమాలు విచారిస్తుంటారు. పనిలో పనిగా 'ఏవమ్మో వదినా, నీ కొడుక్కి పెళ్లిచేయాలను కోవడం లేదా? అబ్బాయి పెళ్లికెదిగి కూర్చున్నాడు; చూస్తున్నావా మరి సంబంధాలు? మా కింతలో పప్పన్నం పెట్టవా' అని అతి లౌక్యంగా అడిగి సమాధానం రాబట్టుకుంటారు. వీలైతే అబ్బాయిని తమ పిల్లకే ఖాయం చేసుకోవచ్చు అనే పేరాశతో.


ఇదివరకంతా మొహం చాటేసిన బంధువులే ఇప్పుడు అన్నపూర్ణని వెతుక్కుంటూ వచ్చి పరామర్శిస్తున్నారు. 'ఆడదానివంటే నువ్వేనమ్మా. భర్త పోయినా జంకకుండా నీ కొడుకుని పెంచి పెద్ద చేసావు. అదే మరో ఆడదైతే బెంబేలు పడిపోయేదే సుమా. అంత చిన్నప్పుడే భర్త పోవడం, కాళ్లకి సంకెళ్లుగా ఓ పసివాణ్ణి అప్పగించడం— నీ లాంటి కష్టజీవికి ఆ భగవంతుడే తోడు నిలుస్తాడమ్మా! చూడూ మనబ్బాయి చేసే ఉద్యోగం ఏవిటి అన్నావు? పర్మనెంటుదేనా లేక టెంపరరీ పోస్టా' అని అతి తెలివిగా ప్రశ్నిస్తున్నారు కూడా.

ఇదంతా తన మీద ప్రేమాభిమానాలు కావని, వాళ్లకి కావల్సింది తన కొడుకే అని సూక్ష్మంగా గ్రహించిన అన్నపూర్ణ వాళ్ల లౌక్యానికి నవ్వుకునేది. ఇన్నాళ్ళు నేను తిన్నానో, ఉన్నానో అని అజన్నా పట్టించుకోలేని వీళ్లకి అమాంతంగా నామీది ఇంత ఆదరాభిమానాలు ఎలా కలిగాయబ్బా! అని విస్తుపోయేది ఒక్కోసారి.

'పిచ్చిదానా ఆ మాత్రం గ్రహించలేవా? ఆడబిడ్డలు మరుదులు లేని సంసారం. ఒడిచి కట్నం కానుకల దగ్గర ఆట్టే లెక్కించవని, ఓవేళ అడిగినా ఆ ఆడదాన్ని బుట్టలో పెట్టకపోతామా అనే దీమాతో నీ చుట్టూ తిరుగుతున్నారు తెలుసా' అని అంతరాత్మ హెచ్చరించింది.

'చేసుకునేది వాడు, వాడి కిష్టమైతే నా అభ్యంతరం ఏం వుంది' ఎవరైనా మాటిగ 'మా పిల్లని నీ కొడుక్కి చేసుకోరాదుటమ్మా' అని అడుగుతే పై సమాధానం యిచ్చేది. వాళ్ల తృప్తికోసం వెళ్ళి పిల్లని చూసి వచ్చేది. 'నీ కిష్టమైతే నాకూ యిష్టమే' అని కర్ర విరక్కుండా పాము చావకుండా వుండేలా సమాధానం చెప్పే కొడుకుని చూస్తే ఎంతైనా పొంగిపోయేది అన్నపూర్ణ. 'వీడు నా అదృష్టం కొలదీ నాకు లభించిన వరాల పంట. నా సౌభాగ్యాన్ని తుడిచి వేసినా తల్లిగా దైవం ప్రసాదించిన వరం వీడు, నా తర్వాతే తలిమ్మా విషయాలు అనుకుంటాడు, తల్లిని మనస్ఫూర్తిగా అభిమానించే పుత్రుడు లభించడం నా పూర్వజన్మ సుకృతం అనుకునేది కొడుకువైపు గర్వంగా చూస్తూ.

'నీ యిష్టం అన్నంతలోనే ఎవరో ఒకర్ని



తెచ్చి కట్టేస్తానా. అన్ని విధాల వాడికి నచ్చే పిల్లను, ఈడూ జోడు సరిపోయే కోడల్ని తెచ్చుకుంటాను గని' అతిశయంగా నవ్వుకునేది. ఆ నవ్వులో నా కొడుకు అందరి పిల్లలవంటివాడూ కాదు అనే ధీమా కనిపించేది.

ఆమె అనుకున్నట్లుగానే మంచి సంబంధము కుదిరింది. కొడుకూ అంగీకారం తెలిపాడు. వో శుభముహూర్తాన్న కొడుకు నెత్తిమీద అక్షింతలు పడి వో యింటివాడయ్యాడు. కాని ఆ క్షణంలో మాత్రం అన్నపూర్ణ చాల వ్యాకుల పడిపోయింది. అంతరంగంలో ఈ క్షణంనుంచి తన కొడుకు కొడుకు కాదని, కోడలికి మొగుడని వాడి యోగక్షేమాలన్నీ ఆ కోడలు పిల్లే చూసుకుంటుందేమో, అనుకోగానే ఎవరో హృదయంమీద సమ్మెటతో అదిమినట్లు విల విల్లాడి పోయింది. 'ఛీ, నా బిడ్డ అటువంటివాడు కాదు రక్తం ధారబోసి పెంచుకొచ్చాను అమ్మ తర్వాతే భార్య అనుకుంటాడు, పూర్వంలాగనే నామీద ఆదరాభిమానాలు చూపిస్తాడు అనవసరంగా నేను కలతపడుతున్నాను నాని' అని మనసుకి సమాధానం చెప్పుకుందామె.

కోడల్ని నెలలోనే కాపురానికి తీసుకొచ్చింది. కొడుకు కోడలు ఇంట్లో ముచ్చటగా తిరుగుతుంటే మురిసిపోయేది కాని ఏదో వెలితి అస్పష్టంగా కనిపించేది అన్నపూర్ణకు. కొడుకు ఇదివరలా తన వెనకే తిరుగుతూ 'అమ్మా అన్నంపెట్టు ... అమ్మా బట్టలు తీసియ్యి, తలకి నూనె రాయమ్మా' అని తొందరపెట్టడం లేదు పైగా ప్రతిపనికి 'ఏయ్ రాజీ ఇలారా ? ఇది చేయ్'అని పనులు పురమాయించి చేయించుకుంటున్నాడు భార్యతో. కనీసం భోజనం వేళైనా నేను జ్ఞాపకం రానా ... నన్ను పిలవడా అని ఆతురతగా ఎదురుచూసే ఆ తల్లి మనసుకి అప్పుడూ నిరాశే ఎదురయ్యేది. కొడుకు కోడలు నవ్వుతూ పేల్తూ సరదాగా తిరగడం తనకే యిష్టమేగాని కోడలురాకతో కొడుకింతగా మారిపోతాడని ఆమె అనుకోలేదు. అందుకే ఇంత బాధపడిపోతున్న దామె.

వో రోజు చాల పెందలాడే వచ్చాడు కొడుకు. కోడలు హడవిడిగా ముస్తాబవు

# రంగుల రాట్నం

# స్కంకు

స్కంకులుండే ప్రదేశం! క్రొత్త ముందు వెనకలు చూసి నడవటం మంచిది!



ఒకకథ చెప్తుంటారు. హాస్యానికే అనుకోండి. పలుగురు స్నేహితులు పోతూఉన్నారట. ఒక గుహలోకి "స్కంకు" దూరిందిట. దాన్ని పట్టాలని ఒక్కొక్క స్నేహితుడు లోపలికి పోయి "స్కంకు" వాసన భరించలేక బయటకు పరిగెత్తుకొని వస్తున్నారుట. ఆఖరివాడు లోపలికి పోయాక స్కంకే బయటకు వచ్చేసిందిట! నెదజల్లే దుర్గంధానికి స్కంకు ప్రసిద్ధి. అలాటి స్కంకు కూడా అతని వాసన భరించలేక పోయిందట.

అమెరికాలో ఉంటాయి స్కంకులు. మెఫిటిస్ అనేది ముఖ్యమైన జీనసు. పిల్లి ప్రమాణంలో నల్లగా ఉంటుంది. వీపుమీద రెండు తెల్లని పొడవు చారలు, నుదుటిమీద నామంలాగా తెల్లని గీత లుంటాయి. స్పయిన్‌లో గేల్ అనే దానిమీద గీతలకు బదులు వీపుమీద పెద్ద పెద్ద చుక్కలుంటాయి.

స్కంకులో పాయువు (ANUS)కు రెండు ప్రక్కలా రెండు గ్రంధులున్నాయి. వీటిలోంచి పసుపు పచ్చని ద్రవం స్రవిస్తుంది. దాని విడుదల స్కంకు ఇష్టంమీదనే ఆధారపడి ఉంటుంది. ప్రమాదం అనిపిస్తే స్కంకు తొణకదు, బెణకదు. దాని శరీరం మీద తెల్లని గీతల్ని ప్రదర్శిస్తుంది. కనబడలేదేమోనని పూర్తిగా ముందు కాళ్లమీద నిలబడి తన శరీర వర్ణాన్ని బాగా చూపిస్తుంది. అదే 'నన్ను చేరకు నీకే ప్రమాదం' అని హెచ్చరిక. తెలిసినవాడెవడైనా వెంటనే పరుగు తీస్తాడు. లేదా 10—12 అడుగుల దూరం వరకు తన ద్రవాన్ని చిమ్మగలుగుతుంది. భరించరాని ఆ వాసన అరమైలు వరకు వ్యాపిస్తుంది. అవసరమైతే రెండు మూడు సార్లు వరుసగా చిమ్మగలుగుతుంది. అమాత్రం ఈ మాత్రం తెలిసిన జంతువు దాని దరిదాపులకు పోదు, దీనితత్వం తెలిసి.

ఇంత జరిగినా స్కంకు ఉపయోగం లేకపోలేదు. మనిషితో చాలుగా ఉండడానికి వీటికి ఎంతో సరదా. మానవ నివాసాలకి దగ్గరగానే నివసిస్తాయి. దాని పిల్లలు చాల ముద్దుగా సరదాగా ఆడుకొంటాయి మనుషులతోటి. అయితే వాటి స్రావగంధులని సమూలంగా పెరికి వేయడం ముందు చెయ్యవలసిన పని. దాని "ఫర్" కూడా కొంత విలువయినదే. అందుకే వీటిని ప్రత్యేకంగా పెంచుతారు.

చలికాలంలో ఉత్తరాది ప్రాంతాల్లో, చలిభరించలేక స్కంకులు కొన్ని కూడి హైబర్నేషన — అంటే 5, 6 నెలలపాటు, సమాధిఅయి తిరిగి వసంతకాలంలో బయటకు వస్తాయి.

కున్నది. ఈ మధ్య వాళ్ళు తరుచూ ఎక్కడకో ఒక దగ్గరకు వెళ్తూనే వున్నారు. ప్రతిసారీ అనుకునేది అన్నపూర్ణ మాటవరసకైనా కొడుకు 'నీవూ వస్తావేంటమ్మా' అని అంటాడేమో అని. 'కాని వాళ్ళ సరదాలేమిటో వాళ్ళకేగాని అమ్మ అనే నో ప్రాణి ఈ యింట్లో పడి వుందని వాడికెలా తెలుస్తుంది?' అనుకునేది. కొడుకూ కోడలు చెట్టాపట్టా లేసుకుని వెళ్ళిపోతుంటె, 'ఇవ్వాళ కూడా ఏ సినిమాకో షికారుకో వెళ్తున్నారేమో' అనుకుంది కోపంతో అసహనంతో లోలో పలే మండిపోతూ. కొడుకు చెప్పుల్లో కాళ్ళెడుతూ 'మేము వచ్చేసరికి పొద్దు పోతుందేమొ మాకోసం చూడకుండా నువ్వు భోంచేసెయ్యమ్మా' అన్నాడు.

అడక్కూడదని తెలిసినా 'ఎక్కడికి ప్రయాణం' అంది ఉద్వేగాన్ని అణుచుకుంటూ.

'ఫ్రెండ్సు అంతా కలిసి సరదాగా ఎగ్జిబిషన్‌కి వెళ్తున్నారు వీలైతే అటు నుంచి సినిమాకి కూడా వెళ్తాము' నసుగుతూ అసలు సంగతి బైటపెట్టాడు కొడుకు.

'ఉహూఁ' దీర్ఘంగా నిట్టూర్చిందామె. స్వార్థపరుడైన ఈ కొడుకు గురించేనా తను అనునిత్యమూ తపించిపోయేది? తన కోర్కెలు సర్దాలు అన్నీ విస్మరించి సర్వస్వం నా బిడ్డే అనుకున్నది

# అత్తగారిలావుంటే

ఈ అనుభవాల కోసమేనా? ఈ మగపిల్లలింత త్వరగా ఎలా మారిపోగలరు ఏ అద్భుతశక్తి వాళ్ళనలా మారుస్తున్నదో? ఆలోచనల్తో మెదడు వేడెక్కిపోతుంటె అలా ఎంతసేపు కూర్చుండిపోయిందో ఆమెకే తెలియదు.

'ఏమి టన్నపూర్ణత్తా అంత దీర్ఘాలోచన్లో పడిపోయావు' అని ఎదిరింటి లీలావతమ్మ అడిగేసరికి త్రుళ్ళిపడి తిరిగి చూసిన ఆమె సమాధానంగా నవ్వి 'కూర్చో భోజనాలైపోయాయా' అంది మాట మళ్ళిస్తూ.


'అప్పుడేనా ఊరుమాట మణుగుతేనేగాని మా యింట్లో భోజనాలు పూర్తికావు. మా రాణిగారు (లీల తన అత్తగార్ని అలాగే చెప్తుంది) పురాణ కాలక్షేపానికి వెంచేస్తే యువరాజులుంగారు షికారు వెంచేసారు, వాళ్ళు వచ్చేవరకు యింటి కాపలా ఈ సేవకురాలిదే. నీకోడలు చాలా అదృష్టవంతురాలత్తా నీలాంటి అత్త దొరకాలంటె ఎన్ని పూజలుచేస్తే లభిస్తుందంటావూ. నిన్నొక మొన్నొక పెళ్ళయింది వాళ్ళని సరదాగా తిరిగిరమ్మని పంపిస్తావు యింటిని కాస్తూ కూర్చుంటావు మా అత్తగారైతే తిరగటాలు సరదాలు నావంతు అని వెళ్ళిపోతుంది దర్జాగ, మేము సర్దాగ ఎక్కడ కెళ్తామన్నా సాగనివ్వ

రావిడ, ఇదంతా నా దురదృష్టంలే' దిగులుగా నవ్వింది లీల.

'నేనా? మంచిదాన్నా, పొరబడుతున్నావు...' అనాలనుకున్న అన్నపూర్ణ ఆ మాటల్ని మింగేసింది మళ్ళీ ఇంతకు ముందేకదూ కొడుకూకోడలు తనని పిలవకుండా ఎక్కడికో వెళ్తున్నారని ఆపూర్వ పడింది. నయం ఆమాట పైకే అనేసు లేదు ఈపిల్ల తనమీదకూడా దురభిప్రాయాన్ని పెంచుకునేది.

అత్తలందరూ ఒకే మూసలో పోసినట్లుంటే ఈకోడళ్ళ గతేంగాను ... అని ఇంకా ఏమో ఏమో చెప్తూనేవుంది లీల. అన్నపూర్ణకు తను తొలిగా కాపురానికి వెళ్ళిన రోజులు జ్ఞాపకం వొచ్చాయి.

తన అత్తగారు ఇలాగే తన్ని ఎక్కడికీ వెళ్ళనిచ్చేది కాదు. కనీసం భర్తతో అయినా స్వేచ్ఛగా మాట్లాడనిచ్చేది కాదు. 'ఏవిటా వికవికలు? ఎవరన్నా వింటె నవ్విపోతారు' అని తీవ్రంగా మందలించేది. ఆవిడ ఎదురుగా భర్తతో మాట్లాడ్డానికికూడా వణికిపోయేది, మాతృవిధేయుడైన ఆ కొడుకూ తనతో ముభావంగా వుండేవాడు. భర్తతో కలిసి సరదాగా తిరగాలని బజారునుంచి పూలపొట్లం తెచ్చి తనని పూరిస్తూ ఆ పూలు తనకివ్వాలని, కొంటె మాటలతో చిలిపి చేష్టలతో తనని అలరించాలని ఇంకా ఎన్నో ఎన్నో వూహించుకునేది. అవన్నీ కలల్లాగానే మిగిలిపోయాయి. తనకి భర్తకి మధ్య నో పెద్ద అగాధంలా వుండేది తన అత్తగారు. ఆవిడంటె తన కెంతో అసహ్యం వేసేది. కోపం వచ్చేది దుఃఖం పెనవేసుకునేది కాని అసహాయురాలు మనసులో కోపాన్ని, కసిని దిగమింగుతూ ఆ జీవితానికి అలవాటు పడుతుండగా విధి తనని నిర్దాక్షిణ్యంగా శిక్షించి ఆ మాత్రం సుఖాన్ని కూడా దూరం చేసింది. గతాన్ని తల్చుకుంటుంటె కళ్ళు జలపాతాలయ్యాయి. ఆమె కన్నీటికి అర్థం చెప్పుకోలేని లీల 'వస్తానత్తా మా రాణిగారు వెంచేసే వేళయ్యింది, నేను కనిపించకపోతే రాత్రిపూట ఏవిటా పెత్తనాలు అని విరుచుకుపడుతుంది' అంటూనే ఆగకుండా వెళ్ళిపోయిందామె.



'నేనూ అత్తగారి అడుగుజాడల్లో అనుసరించాలనుకుంటున్నానా' ఆత్మవిమర్శన చేసుకుంది అన్నపూర్ణ.

'వద్దు వద్దు నీ అత్తగారినే ఆదర్శంగా తీసుకున్నావంటే కథ మామూలే. అత్తగార్లు మారాలి, బాగా మారాలి మేమూ ఒకనాటి కోడళ్ళమే కదా అని కనువిప్పు కలిగితే అందరిలోను, అప్పుడే ఆ అత్తాకోడళ్ళకి అభిమానాలు పుట్టాయి ఒకరిమీద ఒకరికి.

కోడలిమీద అసూయ పెంచుకుని ద్వేషంతో పగసాధించే అత్త ఏవీ బావుకో లేదు ఆప్యాయత, ఆదరణలో లభించే ఆనందం వేరు, నీ అత్తని నీవు ఎంత ద్వేషించుకునేదానివో ఒక్కసారి ఆలోచించు? అలాగే నీ కోడలూ ద్వేషిస్తే నీకెలా వుంటుంది? అత్తల దృక్పథం మారాలి వాళ్ళూ మనుష్యులే వాళ్ళల్లోనూ మానవత్వం వుందని నిరూపించుకో.

కొడుకు మన మనిషే. కోడలిమీదే అధికారం చూపెంచాలి అనే మూఢాచారం నశించిపోతే గాని కోడలిగా వచ్చే ఆడపిల్ల సుఖపడలేదు. ఒక యింటివాడైన కొడుకు, అమ్మచాటు బిడ్డలా ఆకుమాటున పిందిలా అణగివుంటే భార్యగా వచ్చే ఆడపిల్ల వ్యక్తిత్వంలేని భర్తని ఎప్పటికీ గౌరవించలేదు. భర్తనుండి ఆదరానురాగాలు లభిస్తాయనే ఆశతోనే పుట్టింటిమీద మమతానుబంధాలను తెంచుకుని వస్తుంది ఆడపిల్ల. అటు ఆ బంధమూ తెంచుకుని ఇటు మెట్టినింటా ఆదరణ లభించపోతే ఎంత కోతగా వుంటుంది?

పెళ్లి చేసుకున్న అబ్బాయి తన చుట్టూ ఓ వలయం గీచుకుంటాడు దానిలో తన భార్య, తన బిడ్డలు అనే మమతానుబంధాలను పేర్చుకుంటాడు. తనకో యిల్లంటూ ఏర్పడ్డాక ఆడదిగాని మొగవాడుగాని అటువంటి స్వార్థపూరిత వాతావరణం సృష్టించుకోకపోతే వాళ్ళ బ్రతుకులకు అర్థాలే వుండవు, ఇదే సృష్టిలోని నిగూఢ రహస్యం 'ఏ అదృశ్యవాణో జ్ఞానబోధ చేసినట్టు అనిపించింది అన్నపూర్ణకు. ఈ కొద్దిరోజుల నుంచి పడే మానసికవేదన పెనుగాలికి చెదిరిపోయే మేఘశకలాల్లా చెదిరిపోయింది. మబ్బు తెర చాటు తప్పించుకుని ప్రకాశవంతంగా వెలిగే చందమామలా ఆమె అంతరంగము తేలికపడింది.

'అవును అబ్బాయి అడ్డాలనాటి బిడ్డడు కాదుగా వాడింకా నా అదుపు ఆజ్ఞలో పెట్టుకోవడానికి? వాడూ ఓ యింటి వాడయ్యాడు; వాడికుండే ఆశలు వాడి కుంటాయి. వాటికి నే నెందుకు ప్రతిబంధకాలు కల్పించాలి? ఈ రోజునుంచి నేనేమీ బాధపడను, వాళ్ల ఆనందాల్లో పాలు పంచుకుంటా నిక' అనుకుంది అన్నపూర్ణ సజలనయనాలతో. కొడుకు, కోడలు రాకకోసం మారిన మనసుతో ఎదురు చూడసాగిందామె. ●

# ప్రశ్నోత్తరాలు

....కె. రామలక్ష్మి....

### ఎమ్. కె. ఆర్, విజయవాడ

జీవితంవల్ల ప్రయోజనం ఏమిటి?

జీవితంవల్ల చాలామంది గ్రహించేది అనుభవం మాత్రమే!

### కె. బి హెచ్, చింతలపూడి

మిమ్మల్ని ఎవరేనా ద్వేషిస్తే, మీరూ ద్వేషిస్తారు. మెచ్చుకొంటే మెచ్చుకుంటారు కదా. మీకూ అందరికీ తేడా ఏమిటి?

ఉందని నేనెప్పుడన్నాను?.. . . . కాని ఒక్కటి మటుకు చెప్పగలను. తిట్టిన వాళ్లని సేఫ్‌గా వదిలేయవచ్చు, మరిచిపోవచ్చు. పొగిడే వాళ్లమీదే ఓ కన్ను వడేసి ఉంచాలి!

### సి. కె. ఐ, శ్రీశైలం డామ్

చల్లని వెన్నెలలోగాని, ప్రశాంతమైన వాతావరణంలో కూర్చునిగాని లేఖ రాయడం లేదు. వంటింట్లో గందరగోళంగా ఉన్న సామానులమధ్య కూర్చుని వంట చేస్తున్నప్పుడు హఠాత్తుగా మీరు గుర్తుకొచ్చారు.

అదీ—నిజమైన సాన్నిహిత్యం అంటే. . . . . మీకు తెలుసో, తెలీదో, నా పెళ్లయిన కొత్తలో మా యింటి ప్రశాంతంలో కూర్చుంటే అక్షరంముక్క రాక అక్క ఇంటికి వెళ్లి వంటింట్లో పీటమీద కూర్చుని రాసేదాన్ని రేడియోనాటకులు!. . ఇప్పుడా గందరగోళం మాకూ వచ్చేసి— ప్రాణానికి హాయిగా ఉంది.

### ఎస్. ఎస్. ఎల్, వెంకటగిరి

శ్రీమతి రామలక్ష్మమ్మగారూ, హిందూ సంప్రదాయ సిద్ధముగా నొసట కుంకుమ బొట్టు పెట్టుకొనుట ఆచారముగదా. ఇది తమ సౌభాగ్య సహధర్మమును చాటించుటకా? ఒకవేళ సహధర్మమును విడనాడి ధరించుట బాహ్య ప్రపంచమును మభ్య పెట్టుటే కదా! తమరి నిశిత విమర్శలు అర్థిస్తున్నాను.

మీ లేఖ చదవగానే మా మీసాల మేష్టారు జ్ఞాపకం వచ్చారు! వారు ఏం చెప్పినా ఆ మీసాల మూలాన చాలా గంభీరంగా ధ్వనిస్తుందని నమ్మేవాళ్లం. అలాగ్గా మీరు అడిగినదాని గాంభీర్యం చూస్తే జడుపుగానే ఉంది — క్లుప్తంలో మా మామూలు భాషలో మీరడగదలచినది—బొట్టు ఎందుకు పెట్టుకోరని అనుకుంటాను. అలవాట్లు అనేవి చాలా వ్యక్తిగతమైనవి.ఎనిమిదో ఏడు పెళ్లి చేయడం సంప్రదాయం, అంచేత ఇప్పుడెందుకు చేయరంటే ఎలా?! బొట్టు కట్టు తీరులు, ఇతర సంప్రదాయపు అలవాట్లలాగనే మారడంలో ప్రమాదం ఏముంది? ఇంకొన్నాళ్ళు పోతే పెద్ద బొట్టు పెట్టుకుంటే పెద్ద పతివ్రత అనే స్థితికి నమ్మకాలు దిగజారుతాయి కాబోలు! కుంకుమ తిలకం అలంకరణ ప్రాయమేననీ, అంచేత ఇష్టాయిష్టాలపై దాన్ని ధరించడం ఆధారపడి ఉంటుందనీ— యింకా నేను నమ్ముతున్నాను.

### కె. ఆర్, ఆర్, నరసరావుపేట

ఆరు సంవత్సరములనుండి వెతుకుతున్నా ఆత్మీయుడైన స్నేహితుడు దొరకలేదు.

వెతక్కండి. తానే రావచ్చు!!.

### కిన్యా, బరంపురం

ప్రచురణకాని కథలు గేయాలు పత్రికలవారు తిప్పి పంపేటప్పుడు, అవి ఎందుకు అనర్హమైనవో రిమార్కు చేసి రచయితలకు తెలియచేసినట్టయితే ఆ రచయితలకు కొంత మేలు చేసినవారవుతారు కదా?

నిజమే. కాని ఏ రచయితా తన రచన అనర్హమని అనుకోడు. విమర్శిస్తే సహృదయంతో తప్పొప్పులు ఒప్పుకునే కొత్త రచయితలు చాలా అరుదు ఇక రెండోది, ఈ రోజుల్లో పత్రికలవారి కార్యాలయాలకి వస్తున్న 'సాహితీ భారం' అంచనావేసి తిప్పి పంపడం అన్నది అనూహ్యమైన విషయం. అందుకని విడిగా ఎడిటర్నుని వేయాలి. ఇంత తాపత్రయం ఎందుకని పత్రికలవారు సింపుల్‌గా 'ఆర్' అని మార్కు చేసి తిప్పి పంపేస్తుంటారు. మంచి పత్రికాధిపతులైతే యీ 'ఆర్' సులభంగా తుడిచేసుకునేలా ఓ మూలకి వేస్తారు. కసి ఉన్నట్టయితే పేజీ వెనకవేసి ప్రాణం తోడతారు. పాపం రచయిత యీ కాగితం అంతా మళ్లీ కాపీచేసి ఇంకో పత్రికకి పంపుకోవలసి వస్తుంది.....ఒకందుకుసంతోషించాలి. కథలు మింగే పత్రికలకంటె తిప్పి పంపే పత్రికలు మెరుగు!

### ఎ. కె. ఆర్, అనంతపురం

మీ శ్రీవారు ఈ మధ్య విశ్వామిత్రుని వేషం వేసుకుని మహాబలిపురం సముద్రపు టొడ్డున మేనక అండ్ డాన్సింగ్ పార్టీతో ఫోటో తీయించుకున్నారు. మీకు తెలుసా?

ఆ! మీలాంటి కలహభోజులా సంగతి నా దాకా మోయకుండా ఎలా ఉంటారండీ!

### ఎస్. పి, బెల్గ్రేడ్, జంషెడ్‌పూరు.

మీరు బొట్టు పెట్టుకోరు, వాలుజడ లేదు, చేతులకు గాజు లుండవు, మంగళ సూత్రం అసలే లేదు. మరి మీరు పచ్చి బ్రాహ్మణులై ఉండి చూట్టానికి క్రిస్టియనులాగా కన్పిస్తారనుకుంటాను.

మీరు చెప్పిన అన్నీ ఉండే క్రైస్తవులు సహితం ఉన్నారు మరిచిపోకండి. వేషాన్ని, భాషని పట్టికాదు బ్రాహ్మణు డెవరు? అబ్రాహ్మణు డెవరు అని నిర్ణయించేది. అది వారి జీవన విధానం బట్టి నిర్ణయించాలి రోజుల్లో.

### పి. వి. పి. హైద్రాబాదు

శరత్ దేవదాసుపై మీ అభిప్రాయం నా కెంతో నచ్చింది...

అయ్య బాబోయ్! నచ్చితేనా బ్రతకనివ్వరా దేవదా!!...నేను మీకు చేసిన ద్రోహమేమిటి?

### టి. ఎస్ ఆర్, ఎటుపాలెం

ఈ రోజుల్లో వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వాటికి కారణం? పెరగకుండా వాటిని అదుపులో ఉంచలేమా?

ఉంచవచ్చు—అంతా కలిసికట్టుగా కొనడం కంట్రోల్‌చేస్తే. కాని అది సాధ్యమా?! ఎప్పుడూ డబ్బున్నవాళ్ళు ఎంతైనా ఇచ్చి కొనడానికి సిద్ధపడతారు. లేనివాళ్ళు ఎలాగాలేదని పూరుకోరు. ఎంతకైనా కొని బ్లాక్‌లో అమ్మడానికి తహతహలాడుతారు. ఈ రకంగా రెండు విధాలా బ్లాక్‌మార్కెట్ ధరలు పెరిగేలా చూస్తారు..... ఈ ధరలు కంట్రోల్ చేయడం—పిల్లికి గంట కట్టడం లాంటిదే.

### ఎ. ఎస్. ఆర్ ఎస్, మార్టేరు

ధైర్యంతో పంపే శ్రోతల పేర్లను పొడి అక్షరాలుగా వేస్తారు. ఏమిటా రహస్యం?

మీరు శ్రోతకాదు. పఠిత....ఇక ఈ పొడి అక్షరాల వెనుక చాలా గాథ ఉంది.

### బి జె, మద్రాసు

అక్కయ్యగారు మీరు చాల అందముగ యుంటారట?

చూసే వాళ్లనుపట్టి కన్పిస్తుంటాను తయ్యా.

### డి. ఎస్. ఎస్, విశాఖపట్నం-4

విన్నారా ఈ వింత? ఆరుద్రగారు ఈ మధ్య ఏ పత్రికలోనో డజనుమంది అమ్మాయిల మధ్యన కూర్చున్నారు...


కూర్చుంటే ఫరవాలేదు. చిదానందమూర్తిలా ఆ నవ్వేమిటండీ?!.....

# టాప్ రహస్యము!



క్రొత్త బినాకా టాప్‌లో మాత్రమే ఒక రహస్యమైన పదార్థము ఉంది కనుక యీ టూత్ పేస్టు మీ నోటిలో అన్ని మూలలకు, పళ్ల మధ్య చిన్న చిన్న సందులలోనికి చొచ్చుకొని పోయి ఆ చోట్లలో ఉన్న సూక్ష్మ క్రిములను నాశనము చేస్తుంది. అందుకనే మీ నోరు రోజంతా సంపూర్ణముగా శుభ్రముగా, పూర్తిగా తాజాగా ఉంటుంది. అలా మీ నోటి ఆరోగ్యమునకు సంపూర్ణ రక్షణ కలుగుతుంది!


ఈ నిదర్శనమును మీరు చూడగలరు! పరిశోధనాగారములో జరిగే యీ పరీక్షను నేడే మీ యింట్లో చేసి చూడండి!



ఒక గాజు గిన్నెను తీసుకొని దానిలో నీరు పోయండి. బొగ్గు గుండను లేక రంగు పొడరును పైని మీద చల్లండి.



బినాకా టాప్‌ను కొంచెము నీళ్లలో కలపండి. ఆ ద్రావకము ఒక చుక్కను గాజు గిన్నె మధ్యలో వేయండి.



బినాకా టాప్ ఎంత త్వరగా అన్ని వైపులకు చేరి మలిన మును పోగొట్టి, ఉపరితలమును స్వచ్ఛముగా, తేటగా చేస్తుందో మీరే చూడండి.




**బినాకా టాప్ ...సంపూర్ణ నోటి రక్షణ యొక్క రహస్యము**

mcm/ciba/150a



నండూరి విఠల్

**జరిగిన కథ**

స్వామికి స్కూల్లో టీచరు ఉద్యోగంతోపాటు రఘుపతిగారింట్లో ఆశ్రయం కూడా దొరకటంతో అదృష్టవంతుడినని అనుకున్నాడు. అయితే రఘుపతి గారమ్మాయి పావనికి ప్రైవేటు చెప్పాల్సి వచ్చేటప్పటికి అతడికి పచ్చి వెలక్కాయ గొంతున పడ్డట్లయింది. పావని గడుగ్గాయి. ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ వుండే ఆ అమ్మాయి స్వామికి కాస్త ఇబ్బందిగానే తయారయ్యింది. పావనికి సంబంధాలు వస్తున్నాయి పోతున్నాయి. ఒకటీ కుదరడం లేదు. స్వామి వేషభాషల్ని మార్చేసింది పావని. అతనిప్పుడు మంచి సంపాదనపరుడయ్యాడు. తలవని తలంపుగా పూర్తి రాజకీయాల్లో అతను ఇరుక్కోవలసి వచ్చింది. తత్ఫలితంగా పావని అతనికి దూరమై పోయింది.

## 15

'టైమెంతయింది'

'ఏమో'

'పదకొండు దాటింది'

'దాటనీ'

'ఈ రాత్రికిక్కడే పడుకుందామనుకుంటున్నావా?'

'నీకు అభ్యంతరం లేకపోతే?

'నా అభ్యంతరం సంగతేముంది లే అక్కడ అందరూ నీకోసం ఎదురు చూస్తుంటారు'

'నాకోసం ఎదురుచూసే మనిషి వెళ్ళిపోయింది'

'ఎందుకలా బెంబేలు పడిపోతావు? పోయినవాళ్ళతో పోలేంగదా? పావని కంగారు పడుతుంది. వెళ్ళు బావయ్యా పెందరాళే యింటికి'

'వెళ్ళకుండా ఎంతకాలం ఇలా ఉండగలవ్? తల్లీతండ్రీ పోవడమనేది నీ ఒక్కడికే జరగడం లేదుగదా బావయ్యా ఈ ప్రపంచంలో?'

'అదికాదు శ్రీదేవి'

'ఏం కాదు?'

'నీకు తెలియదు. ఎలా-ఎలా చెప్పను. చెప్పకుండా యెలా భరించను'

'నువ్వు ఆడపిల్లవు కాదు. బావయ్యా మగ మహారాజా. నిజానికి నాలాటి అబల కష్టాలు భరించలేక ఏడుస్తుంటే— నీలాటివాడు కళ్ళుతుడిచి ఓదార్చాలి. అటువంటిది నిన్నే నేను ఓదార్చాల్సి వస్తూంది.'

చేతులతో చెంపలు నిమిరి స్వామి చెక్కిళ్ళు తుడిచింది శ్రీదేవి. స్వామి ఏడ్చి ఏడ్చి ఒక్కసారి లేచాడు ఏదో బంధాన్ని త్రెంచుకున్నట్టు.

'శ్రీదేవీ! ఒకమాటడిగేనా?'

'చెప్పు'

'చెప్పనా?'

'సందేహమెందుకు బావయ్యా. ఇంత దూరం వచ్చాం జీవితంలో, చిన్నతనాలూ పిగ్గులూ అన్నీ ఎక్కడివక్కడ త్రెంచుకుని—చెప్పు. దాపరికం లేకుండా చెప్పు. నాకు అంత ఆత్మీయంగా కబుర్లు చెప్పే మనిషెవరూ లేరని నీకూ తెలుసు'

'నన్ను అపార్థం చేసుకోకు శ్రీదేవి'

'ఉన్నమాట చెప్పటానికి మనిద్దరి మధ్య యింత ఉపోద్ఘాతం కావాలంటావా?'

'నువ్వు నాతో వచ్చెయ్యగలవా శ్రీదేవి?'

'బావా?'

'ఔను..

'ఏమిటి నువ్వంటున్నది?'

'అమ్మ పోయిన క్షణంనుంచీ అనుకున్న మాటే అంటున్నాను.

'నీకేం మతి పోలేదుగదా?'

'నువ్వు అతన్ని నిజంగా ప్రేమిస్తున్నావా?'

'అతనంటే—సోమా సూర్యారావుగారినా?'

'చెప్పు. అతన్ని వదిలి రాలేవా? బ్రతికినంతకాలం మనం కలిసివుందాం. ఎన్నడూ నీకు అన్యాయం చెయ్యను. నమ్ము శ్రీదేవి'

'నమ్మటానికీ నమ్మకపోవటానికీ ఏముంది బావయ్యా? అన్యాయం మళ్ళ చేస్తేమాత్రం ఏమయింది? తృప్తిగా

భరించగలను. కాని...'

'?!'

'మనం కలిసి బ్రతికే యోగమేవుంటే యెలా జరిగిందంటావా?'

'అది మేం చేసిన తప్పు. క్షమించు శ్రీదేవీ'

'ఒకొక్కసారి తప్పుకూ ఒప్పుకూ తేడా తెలియదు, ఆయా పరిస్థితుల్నిబట్టి అలా చలామణి కాబూతుంటుందంటే?

'పోనీ రాగలవా చెప్పు. అతన్ని వదిలిపెట్టలేవా? నువ్వే అన్నావుగా వదిలిపోతానంటూ రోజుకు పదిసార్లు బెదిరిస్తున్నాడని?'

దీనంగా నవ్వింది శ్రీదేవి పల్చగా.

'ఏమంటావ్ శ్రీదేవీ? నీకు నాలాంటి నీడ కావాలి. నాకు నీలాంటి తోడు కావాలి.'

'కావాలనుకో. కాని—చేతులు కాలి పోయాయి. ఇప్పుడు ఆకులు పట్టుకుంటే గాయం యింకా రేగుతుంది. అంతే. అదీగాక— నువ్వు ఏదో ఉద్రేకంలో యిలా అంటున్నావుగాని — చూస్తూ చూస్తూ పావనికి అంత ద్రోహం చేయగలవా? అలా తృణీకరించగలవా?'

'ఆవిడను నేను తృణీకరించలేదు



ఆవిడే నన్ను తృణీకరించింది. ఈ పరిస్థితుల్లో అటువంటి మనిషితో నే బ్రతకలేను. అమ్మను బ్రతికించుకోలేను—'

త్రుళ్ళిపడింది శ్రీదేవి.

'శ్రీదేవీ?'

'నీకు నిజంగా మతి స్థిమితం తప్పుతూంది.'

'నిజం శ్రీదేవీ! మతి స్థిమితం పోగొట్టుకున్న అమ్మను బ్రతికించుకుంటానికే నీ సహాయంకావాలంటున్నాను. నీకు తెలియదు.'

'ఏమిటి బావయ్యా నువ్వు చెబుతున్నది?'

'నా జీవిత రహస్యం.'

'అంటే?'

'నమ్మగలవా శ్రీదేవీ నే చెబితే?'

'ఎందుకు నమ్మను బావయ్యా?'

'మా అమ్మ మా అమ్మకాదు. నిజం. అమ్మ చెప్పింది ఆఖరి ఊపిరి విడిచే ముందు. ఎంత అజ్ఞానంలో బ్రతికానో చూడు ఇన్నాళ్ళూ. ఇన్నేళ్ళూ. నన్ను కన్నతల్లి రంగజమ్మ?'

'నమ్మలేను బావయ్యా.'

'నేనూ నమ్మలేదు. కాని ఆఖరి ఊపిరి పీలుస్తున్న మనిషి, అబద్ధం చెబుతుందంటావా? చిన్నాడు నన్ను అమ్మచేతిలో పెడుతూ కళ్ళు తుడుచుకుంది. ఆ కన్నీటిరహస్యం అప్పుడు నాకు అర్థం కాలేదు. ఆ అజ్ఞానంలో యింతకాలం — ఒక అమ్మను పోగొట్టుకుని — మరొక అమ్మను సంపాదించుకున్నాను. ఈ విచిత్రమైన ఈ పరిస్థితికి ప్రతిఫలంగా నేను పొందింది ఏమిటో పోగొట్టుకున్నది ఏమిటో ఎవరు నిర్ణయించగలరు?' ఎంత పనిచేసింది? 'పిన్ని' అని పిలిచిందీ నోరు కన్నతల్లినే. కథలు చెబుతూ— నవ్విస్తూ, కవ్విస్తూ, ఒక్కసారిగా కళ్ళు తుడుచుకుని—నేను ఎవరిని బాబూ నీకు-అంటూ అడిగేది. ఆ ప్రశ్నకు నేనిచ్చిన సమాధానం? పిన్నివి! ఆ ఏడుపుకు అప్పుడు అర్థం తెలుసుకోలేక పోయాను. తెలుసుకుని కన్నతల్లి కన్నీటిని తుడవలేకపోయాను. ఇంత పోగొట్టుకున్నాక— ఇప్పుడు తెలుసుకున్నాక— యింకా వదిలిపెట్టుకోగలనా?'

'ఎక్కడుంది ఆవిడ?'

'పిచ్చాస్పత్రిలో,'

నిట్టూర్చింది శ్రీదేవి.

'అమ్మను బ్రతికించుకుంటానికి నీ సహాయం కావాలి శ్రీదేవీ. అర్థం చేసుకోలేవా నన్ను. ఏమంటావు శ్రీదేవీ. నువ్వు కాదంటే నాకు మరొక మార్గంలేదు. అమ్మను తెచ్చుకుందాం. పిచ్చిదికానీ, వెర్రిదికానీ శేషజీవితం నా చేతులమీదనే కరిగిపోనీ. కాని శక్తిలేని ఈ చేతులకు— ఈ మనస్సుకు— ఈ ఒంటరితనానికి— నువ్వు బలంగా నిలవాలి శ్రీదేవీ— ఎవరు తల్లి? ఎవరు బిడ్డ? అంతా మిథ్య. ఈ బంధాలు—ఈ మమకారాలు ఈ కన్నీటి వగర్పులు— జన్మాంతరబంధానికి అర్థమేమిటి? చావు నిజం చెబుతుంది. ఎందుకు భయం నిజాన్ని చూసి? అమ్మ తగలబడిపోతుంటే—కళ్ళముందు— ఏం చేయగలిగాను? ఏం చేయటానికుంది శక్తి? ఆ మంటల వెలుగులు— ఆ వెలుగునీడలు— నవ్వుతున్నట్లనిపించింది అమ్మ—'

'బావయ్యా! బావయ్యా!!'

'నవ్వాలనిపించింది నాకూ బిగ్గరగా నవ్వాను. ఎంత దూరం—ఆకొండ— మసకచీకట్లో—కొండవెనకనుంచి మబ్బుల పూలరథం వచ్చింది. అమ్మ కూర్చుంది రథంలో. నాయనా స్వాములూ వెర్రి వాడివిరా. నువ్వు నన్నూ ఆలుపెస్తేలు పాస్తే నా కష్టాలు తీరిపోతాయిరా అంటూ ఎంత దూరం చేయిచాచి నా తల నిమిరింది. చల్లనిచెయ్యి. నీళ్ళబిందెలు మోసిమోసి చల్లబడింది— 'నిన్ను కడుపున మోయని పాపానికి, నీళ్ళబిందెలు మోసి ప్రాయశ్చిత్తం చేసుకున్నానురా బాబూ' అంటూ ఖిలా నవ్విందో తెలుసా?'—

'బావయ్యా — కొంపతీసి నీకు మతి పోవడం లేదుగదా!'

'నువ్వు కాదంటే నిజంగానే పోతుంది, జానను ముందు'

'చేతులెత్తి నమస్కారం పెడుతున్నాను కాసేపు పడుకో బావయ్యా నామాట వినవూ?'

'జానను'


'సరేలే పడుకో. ఎంతకాల ముండగలవు యిలా నిద్రాహారాలు లేకుండా?'

'ఒకమాట చెప్పనా? రేపే మన ప్రయాణం—ముందేం చేయాలంటే...'

'ముందు కాసేపు పడుకో తర్వాత నువ్వేం చెప్పినా వింటాను'

బలవంతంగా మంచంమీద పడుకో బెట్టి దుప్పటి కప్పింది.

'పడుకుంటా ఈ సమయంలో నాకు కావలసింది నిద్ర. నాకూ తెలుసు. కాని నువ్వు యిలా — పోని దగ్గర కూర్చో



శ్రీదేవి. ఏమిటో ప్రవాహంలో కొట్టుకు పోతున్నట్టుంది. భయం-ఏదో వైకల్యం అపార్థం చేసుకోకు కూర్చో.'

మంచంమీద ప్రక్కనే కూర్చుంది శ్రీదేవి. ఆమెచేతిని అతనినోటికి అడ్డం పెట్టింది. కళ్ళు మూసింది బలవంతంగా. కసిరింది. ఆమెచేతిని గుండెలకు హత్తుకుని నిద్రపోయాడు స్వామి.

* * *

తెల్లవారింది. బారెడు ప్రొద్దెక్కే వరకూ చైతన్యం లేని బండరాయిలా నిద్రపోయాడు స్వామి. శ్రీదేవి లేపకపోతే అలాగే పడుకుని వుండేవాడేమో.

నిద్రలేచేసరికి కాఫీ అందించింది శ్రీదేవి.

'సూర్యారావు ఏడి?' అన్నాడు స్వామి.

'వెళ్ళిపోయాడు' అంది శ్రీదేవి.

'ఎక్కడికి?'

'నాకు తెలియదు.'

'చెప్పావా?'

'ఏమిటి?'

'మన సంగతి?'

'భయమేముంది? బావయ్యతో వెళ్ళిపోతున్నానని చెప్పేను'

'ఏమన్నాడు?'

'వెళ్ళవద్దంటూ బ్రతిమలాడటం మొదలుపెట్టాడు 'రోజుకు పదిసార్లు బెదిరించావుగదా నన్ను వదిలిపోతానని. చివరకు నేనే నిన్ను వదిలిపోతున్నాను చూడు' అని అతని సాధింపులన్నింటికీ ఒక్కమాటతో బదులు చెప్పాను.

'ఏదో కోపంలో అన్నాను. నువ్వుపోతే నే బ్రతకలేనంటూ ఏడవటం మొదలు పెట్టాడు. నేనుపోతే తాను ఈ ప్రపంచంనుంచే పోతానంటూ బెదిరించాడు. క్షమించమన్నాడు. భార్యా భర్తల మధ్య మాత్రం పట్టుదలలూ పోట్లాటలూ రావా అన్నాడు. అంతమాత్రాన తెగేదాకా అందరూ లాక్కుంటున్నారా అన్నాడు. చంటిపిల్లాడిలా కుమిలి కుమిలి ఏడ్చాడనుకో పాపం. జాలి అనిపించింది బావయ్యా'

నిట్టూర్చాడు స్వామి.

'సాయంత్రం బండికి మన హైదరాబాదు ప్రయాణం వున్నట్టేనా?'

మాట్లాడలేదు స్వామి.

'ఏమిటి నిన్ను నమ్ముకుని— ఉన్న ఆ కాస్త బంధం తెంచుకున్నాను ఆ సూర్యారావుతో...'

'శ్రీదేవీ?'

'ఎందుకలా నిట్టూరుస్తావు బావయ్యా. తప్పో ఒప్పో ఒక నిర్ణయానికి వచ్చాం. ఇంత జరిగిపోయినదాన్ని గురించి ఆలోచించకూడదంటాను. అసలు ఈ ఆలోచనలే బావయ్యా మనిషి జీవితాన్ని తినేసేవి. అన్నీ మరిచిపో. ఇన్నాళ్లకు భగవంతుడు మనిద్దరినీ ఒకచోటకు చేర్చాడు. ఒకటి కమ్మన్నాడు. నీ నీడలో సుఖంగా బ్రతికే అవకాశమిచ్చాడు. ఇదంతా నా అదృష్టం. మరొకరి దురదృష్టమనుకో. ఈ ప్రపంచపుతీరే అంత. ఒకరి అదృష్టం మరొకరి దురదృష్టం. చిన్న చేపను పెద్దచేప మ్రింగుతుంది. ఆ పెద్ద చేపను తిమింగిలం తింటుంది. ఈ అనుభవాల తర్వాత నా కనిపించింది బావయ్యా. ప్రాణి మనుగడకు మూలస్తంభం స్వార్థం. దయాదాక్షిణ్యాలు పెట్టుకుంటే బ్రతకలేం బావయ్యా. ప్రవాహంలో నిజంగా కొట్టుకుపోయా బ్రతికింది నేను. దొరికిన ఆధారాన్ని వదిలిపెట్టుకొనేటంత తెలివితక్కువదాన్నంటావా చెప్పు?'

అసహనంగా మాట్లాడుతున్న శ్రీదేవిని నివ్వెరపోయి చూస్తున్నాడు స్వామి.

'ఏమిటి బావయ్యా అలా కొయ్యబారిపోయావ్? కొంపతీసి మీ ఆవిడ గుర్తు రాలేదుగదా? ఇంత పెద్ద మలుపు తిరుగుతూంది మన జీవితం. ఈ సమయంలో మనస్సులు దాచుకోవడంకూడా అంత మంచిది కాదేమో. అందుకే చెబుతున్నాను. అందుకే మరొకమాటకూడా నిన్ను అడగాలనుకుంటున్నాను. అడగనా?'

'ఊఁ'

'నువ్వొకమాట ఇవ్వాలి. నిన్ను నమ్ముకుని — నువ్వుతప్ప మరెవ్వరూ లేరనుకుని — నన్ను నమ్ముకున్న సూర్యారావుని కూడా వదిలిపెట్టి — నీతో లేచివస్తున్నాను. నువ్వు మాటివ్వాలి నాకు. పదిమంది పెద్దవాళ్ళూ అంగీకరించి ఆశీర్వదించే సంబంధం కాదు మనది. ఆత్మసాక్షిగా ఒకటి కాబోతున్నాం. నీ అంతరాత్మ సాక్షిగా—మళ్ళీ ఎన్నడూ నన్ను వదిలి

కూరలూ గుణాలూ:

## దోసకాయ

ఇది చలవ చేస్తుంది. మూత్రాశ్మరి. (మూత్రపు సంచిలో రాళ్లు పుట్టెడిరోగం) మూత్రకృచ్ఛము, (మలమూత్ర శుక్లములు వికృతిని పొంది పొత్తి కడుపులో చేరడంవల్ల మూత్ర నిరోధం కలిగి—అందువలన మూత్రం అతి కష్టంగా వెలువడే మేహరోగం) మూలవ్యాధి, రక్తపైత్యం గలవారికి మేలు చేస్తుంది. మూత్రం బాగా జారీ అయేటట్లు చేస్తుంది.

లేతకాయ పైత్యాన్ని హరిస్తుంది, శక్తినిస్తుంది. వీర్యానికి చలవనిస్తుంది.

ముదరకాయ పైత్యం, కాక చేస్తుంది అధికంగాతింటే కడుపులో నొప్పి పుడుతుంది. వాతం శ్లేష్మం చేస్తుంది.

దీని దుర్గుణాలకు విరుగుళ్ళు.—1. శొంఠి 2. సోపు 3. ఉప్పు 4. తేనె 5. మిరియాల చూర్ణం

దోసవండు చలవ చేస్తుంది. మూత్రాన్ని బాగా జారీ చేస్తుంది, విరేచనం గావిస్తుంది గురుత్వంగా వుంటుంది. శ్లేష్మ వాతాల్ని పుట్టిస్తుంది. దీనికి విరుగుళ్ళు :— గోధుమ పిండి. దోసకాయకు చెప్పినవి.

దోసవిత్తుల చూర్ణం పైత్యశాంతిని, మేహశాంతిని చేకూరుస్తుంది వీర్యవృద్ధి గావిస్తుంది. మూత్రకృచ్ఛము, కడుపులో వుండగు జ్వరం (టైఫస్ ఫీవర్) అతిమూత్రం గలవారికిది మేలు చేస్తుంది.

సేకరణ:— ఆకుండి నారాయణమూర్తి

పెట్టనని ప్రమాణంచెయ్యి బావయ్యా.'
వెయ్యి చాచింది శ్రీదేవి.

ఆ చెయ్యి పట్టుకుని తల వంచుకున్నాడు స్వామి.

'మాటియ్యాలి బావయ్యా?'

'మనిషిమీద లేని నమ్మకాన్ని—ఆమనిషి మాట నిలబెట్టగలదంటావా?'

'నా జాగ్రత్తనాది మరి. ఇది జీవన్మరణ సమస్య నాకు. రేపు మీ ఆవిడ వస్తుంది, నాయింటిమీదకు యుద్ధానికి వస్తుంది. పదిమంది పెద్దల్ని పిలిపించి మన సత్యంటో పంచాయితీ పెట్టిస్తుంది. ఆ మంత్రం పారకపోతే చివరకు నీ కాళ్ల మీదపడి తల బద్దలుకొట్టుకు ఏడుస్తుంది. ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తుంది. నువ్వు ఏమాత్రం లొంగినా—అణుమాత్రం మెత్తబడ్డా నా పరిస్థితి ఏమౌతుందో ఆలోచించు. చివరకు మొండికెత్తి ఏ బండరాయో కట్టుకొని, ఏ మోట బావిలోనో పడి ప్రాణం తీసుకుంటుందనుకో. ఆ తర్వాత నువ్వు గుండెలు బాదుకుంటూ, ఈ దారుణ పాపానికి నన్ను కారణంగా, కనీసం ప్రేరణగ జమకట్టి బతికి ఉన్నంత కాలం నన్ను ద్వేషించే పరిస్థితి నీకొస్తే ఆ హింస నేను భరించగలనంటావా చెప్పు? మాట్లాడు బావయ్యా. ఈ భయంకర పరిస్థితులన్నింటినీ తట్టుకుంటానికి నువ్వు సిద్ధపడాలి. పావని విషయం—అసలు మీకు పెళ్లి అయిన సంగతే మరిచిపోవాలి. వింటున్నావా బావా?'

'ఊఁ'

'ఒకరకంగా పాపభీతి—జాలి—మమకారం—ఇలాంటి దౌర్భాగ్యలక్షణాలన్నీ కూడా మనం మరిచిపోవాలి. గతాన్ని మరిచిపోవడం అంత సులభంకాదనుకో. కాని గుండె రాయి చేసుకోవాలి. ఇన్నాళ్లు పావని చేతి అన్నం తిన్నావు. ఒక మంచంమీద ఒకటిగా పడుకుని, ఒకరి ఊపిరి వెచ్చదనాన్ని ఒకరు అనుభవించారు, బతుకును గురించి, భవిష్యత్తునిగురించి, కలలు కంటూ. నా దగ్గరున్నప్పుడు, నన్ను చూసినప్పుడు, నీకు ఆ పరిస్థితులూ సరాగాలూ అన్నీ గుర్తుకు వస్తాయి. పావని నీడ మనని దయ్యంలా పట్టి పీడిస్తుంది. తండ్రి పోయాక ఆమె అనాథైపోతుంది. మగదిక్కులేక, తిండిలేక, నీడలేక ఎటువంటి అఘాయిత్యాలకు తలబడుతుందో—ఆ వయసులో ఉన్న పిల్ల—ప్రపంచం నలిపివేస్తే నన్ను నిందించకూడదు బావయ్యా నువ్వు'

'శ్రీదేవీ!'

'ఎందుకు బావయ్యా అలా కంట తడిపెడ్తావ్? పొల్లుమాట చెప్పలేదు నేను. ఉన్న పరిస్థితీ, మనం ఎదుర్కోనబోయే పరిస్థితులూ చెబుతున్నానంతే—ఏమంటావు? ఇంక జీవితంలో పావనిగురించి ఆలోచించనని, దానిముఖం చూడనని నువ్వు ప్రమాణం చెయ్యాలి. చేతిలో చెయ్యివేసి ప్రమాణం చెయ్యి బావా?'

శ్రీదేవి రెండుచేతులూ పట్టుకుని—ముఖానికి అద్దుకున్నాడు.

'నాకు తెలుసు బావయ్యా అంత కఠినుడివికాదు నువ్వు. అంత నిర్దయగా బతకలేవు నువ్వు. పాపం చేయగలిగిన సామర్థ్యం కూడా అందరు మనుష్యుల్లో సమానంగా వుండదు. చేసినా దాన్ని హరించుకోగల జీర్ణశక్తి అందరికీవుండదు. నువ్వు అంతకు తెగించలేవు—పావని అంత నాశనమయ్యాక—నన్ను బతికించలేవు కాదంటావా?'

'ఏ—మో'

'వెర్రిబావయ్యా! నీ మనస్సు నేను అర్థం చేసుకోలేనంటావా? కొన్ని విషయాల్లో మగవాళ్లు మరీ చంటిపిల్లల్లా ప్రవర్తిస్తారు తెలుసా? పోన్లే. ముందే తేలిపోయింది. నిన్ను నమ్ముకుని ఆయుస్సు పోగొట్టుకున్నాను.'

'శ్రీదేవి' మూలిగినట్లు నీరసంగా కేకపెట్టాడు స్వామి.

'శ్రీదేవి అని కాదు బావయ్యా నువ్వు పిలవాల్సింది పావనీ అని పిలిచిచూడు. భార్యపేరు పిలవడానికి కూడా సిగ్గెందుకు? ఎన్నిసార్లు ఎన్నిరకాల వంపులు వంచి పిలవలా ఆపేరు నువ్వు? పిలిచిచూడు ఎక్కడున్నా పరిగెత్తుకొస్తుంది. వచ్చి—నువ్వు యింత అఘాయిత్యం తలపెట్టినందుకు చెంపలు వాయించి గుంజీలు తీయిస్తుందో—నీ మనసు ప్రకారం నడుచుకుంటూ నీ కష్టసుఖాల్ని జీవితాన్ని మనోవాక్కాయ కర్మలా ధర్మపత్నిగనుక పంచుకు తీరాలంటుందో పరీక్షించి చూడుబావా—మరీ అంత—పోనీ నే పిలవనా? పావనీ—పావనీ'

తడిక ప్రక్కన నిలబడిన స్త్రీమూర్తి వచ్చి, స్వామి పాదాలమీద పడింది.

'పావనీ'

'ఏమండీ'

సిగ్గుపడుతూ బయటకు నడిచింది శ్రీదేవి.

* * *

అది పిచ్చాస్పత్రి.

'రంగజమ్మా? ఓ. ఆవిడ పరిస్థితి నయమయింది. ఇంతకుముందే డిశ్చార్జి చేశారు. ఆవిడ కుమారుడనుకొంటా. తీసుకు వెళ్లాడు. బహుశా సూపరింటెండెంటుగారి గదిలో ఉన్నారేమో యింకా. చూడండి'


స్వామి పావని చేయి పట్టుకుని పట్టరాని ఉద్వేగంతో సూపరింటెండెంటు గదిలో అడుగుపెట్టాడు తడబడుతున్న కాళ్లతో—తందరిస్తున్న గుండెలతో. విభ్రాంతిపోయి చూశాడు ఆ స్త్రీమూర్తిని. ప్రక్కన కుర్చీలో ఆనందం కనిపించాడు. లలికిడికి వెనక్కు తిరిగి—'హో స్వామీ—దా—మా అమ్మ' అంటూ ఆ స్త్రీమూర్తిని పరిచయం చేశాడు.

'అన్నయ్యా!'—మాట పెగిలి రాలేదు స్వామి గొంతునుంచి.

ఎల్లప్పుడూ మనిషి మనస్సు—కేవలం మాటలమీదనే ఆధార పడదు!.

(అయిపోయింది)


# క్రొత్త మర్ఫీ ముసాఫిర్ 400




రు. 293*

*కేం. ఎక్సైజు డ్యూటీతో సహా.
సేల్సు టాక్సు అదనం.

## మర్ఫీ ముసాఫిర్ ఘనతను గురించి ఏం చెప్పాలి! ముసాఫిర్ 400 రూపంలో ఇప్పుడు 4 బ్యాండ్లలో లభిస్తోంది.




క్రొత్త మర్ఫీ ముసాఫిర్ ఎంతో శక్తి వంతమై మీరు కోరిన స్టేషన్— తగినంత బలమైనది కానియ్యండి కాకపోనియ్యండి —ఎంతో స్పష్టంగా, మధురంగా వినగల్గుతారు. షార్ట్ వేవ్ మీద గూడా తేలికగా ఎన్నో స్టేషన్లను ఈ ట్రాన్సిస్టరు మీకందించ గల్గుతుంది. ఎందువల్లనంటే మొదట్లో కేవలం రెండే షార్ట్ వేవ్ బ్యాండ్లు ఉండేవి; ఇప్పుడు క్రొత్త మర్ఫీ ముసాఫిర్ లో మూడు షార్ట్ వేవ్ బ్యాండ్లు ఉన్నాయి.

క్రొత్త మర్ఫీ ముసాఫిర్ 400 మీద రేడియో కార్యక్రమాలు ఎటువంటి ఇతర ఆటంక పరచే ధ్వనులు లేక ఎంతో హాయిగా ఆనందంగా వినవచ్చును. ఫ్లోరసెంట్ ట్యూబు లేక డి. సి. ఎలక్ట్రిక్ మోటర్ మొదలైన వాటినుండి కలిగే బయటి ఆటంకములు కూడా చాలా తక్కువగా ఉంటాయి. దీనికంతా షార్ట్ వేవ్ రిసెప్షన్ కొఱకు క్రొత్త మర్ఫీ ముసాఫిర్ లో ఏర్పాటు చేయబడిన మ్యాగ్నెటిక్ లూప్ ఏరియల్ కారణం.

ఇంతేకాక క్రొత్త మర్ఫీ ముసాఫిర్ 400 పొందుపుగా ఎక్కువకాలం పనిచేసే తేలికగా లభించగల డ్రై బ్యాటరీల పై పని చేస్తుంది.



**మర్ఫీ** *ఇంటిలో అందరి అభిమానము!*

NAS 365

# స్నేహఫలం

హేమలత వెంకటేశ్వరరావు




ఆది జూన్ నెల. అప్పుడే స్కూలు 10 గంటలు అయిందేమో బడిలోని గంట గణ గణ మని మ్రోగింది. పిల్లలందరు బిల బిల మంటూ ఎవరి క్లాసు రూమ్‌లోకి వాళ్లు వెళ్లుతున్నారు. క్రొత్తగా జాయిన్ అయిన పిల్లలు బిత్తర చూపులు చూసుకుంటూ ఎక్కడ కాళీ వుంటే అక్కడికి వెళ్లి కూర్చుంటున్నారు.

అది ఆరవ తరగతి. అప్పుడే క్లాసులోకి టీచర్ వచ్చింది. అటెండెన్సు రిజిష్టరు తెరచి ఒక్కొక్కళ్ల పేరు పిలిచి

అటెండన్సు వేసుకుంటుంది. అదే సమయంలో ఒక కుంటి అమ్మాయి చంకల్లో కర్రలతో మెల్లిగా నడచుకుంటూవచ్చింది. ఆ అమ్మాయికి సుమారు 13 ఏళ్లుంటాయి. ఒక జడ వేసుకుంది. వేసుకున్న పరికిణీ జాకెట్టు అక్కడక్కడ చిరిగిపోయి వుంది. కాని చూడటానికి చాలా అమాయకురాలిలాగా వుంది. అందరివైపు ఒకసారి చూసింది అందరు తనకంటే చిన్నవాళ్లే అని గ్రహించి కొంచెము సిగ్గుపడి, మెల్లిగా కర్రల సహాయంతో నడచుకుంటూ టీచర్ వద్దకు వెళ్లి తను క్రొత్తగా ఆ క్లాసులో జాయిన్ అయినట్లు ఒక రసీదు చూపించింది. టీచర్ ఆ కాగితం అందుకొని పేరు రిజిస్టరులో ఎక్కించుకొని తిరిగి కాగితం ఇచ్చివేస్తు ఇక వెళ్లి కూర్చోమన్నట్లు తల వూపింది. ఆ అమ్మాయి చుట్టు చూసింది, ఎక్కడ ఖాళీ వుందా అని. చివరకు ఒకచోట ఖాళీ కనిపించగా అక్కడకి వెళ్లి కూర్చుంది. కర్రలు ఒక ప్రక్కగా పెట్టింది. తన ప్రక్కనున్న అమ్మాయిని చూసింది. రెండు జడలు వేసుకొని పైకి కట్టింది. రెడీమేడ్ గౌను వేసుకుంది. అవతల ప్రక్క అమ్మాయితో చుక్కలు కలిపే ఆట ఆడ్తూ ఇటుప్రక్కకి తిరిగి కుంటి అమ్మాయితో

'నీ పేరేమిటి?' అని అడిగింది.

అప్పుడా కుంటి అమ్మాయి 'నా పేరు విజయ. మరి నీ పేరు?' అని అడిగింది.

'నా పేరు అనురాధ' అంది పది ఏళ్ల అనురాధ గుండ్రటి కళ్లు త్రిప్పుతూ.

ఇలా విజయకి, అనురాధకి మాటలు కలిసేయి.

అప్పుడప్పుడే బడులు తెరిచేరు కాబట్టి ఇంకా క్రొత్త పుస్తకాలు రాలేదు. టీచర్లు అటెండన్సు తీసేసుకొని వారి పనేదో వారు చూసుకుంటున్నారు. పిల్లలు కూడా నిశ్శబ్దంగా కూర్చుని మాట్లాడుకోవడమో, ఆడుకోవడమో చేస్తున్నారు. మధ్యాహ్నం లంచ్ అవర్ అయింది. అందరు లేచారు. విజయ కూడా మెల్లిగా లేచి కర్రలందుకొని తెచ్చిన నోట్‌బుక్ చేత్తో పట్టుకొంది. అప్పటికే కొంతమంది క్లాసురూమ్ విడిచి వెళ్లిపోయేరు అనురాధ కూడా ఇందాక తన ప్రక్కన కూర్చున్న అమ్మాయితో క్లాసు రూమ్ దాటపోతూ ఒక్కసారి వెనక్కి తిరిగి విజయకేసి చూసి 'మేము అన్నం తినటానికి వెళ్లుతున్నాము నీవు కూడా వస్తావా?' అని అడిగింది. అప్పుడు విజయ—

'నేను తెచ్చుకోలేదు' అంది. వెంటనే అనురాధ 'మేము పెడ్తాము రా. తిందువు గాని.' అంది. 'ఊహూ. రేపట్నించి తెచ్చుకుంటాను. అప్పుడు ముగ్గురం కలిసి తిందాము.' అంది విజయ. 'నువ్వు రాకపోతే ఊరుకోను. నువ్వు వచ్చి తినాల్సిందే.' అంది అనురాధ విజయ దగ్గరికి వచ్చి చెయ్యి పట్టుకొని. ఇక తప్పదన్నట్లుగా విజయ వాళ్లతో బయలుదేరింది. క్లాసు రూమ్ దాటిన తర్వాత 'దీని పేరు చెప్పటం మరచిపోయాను. దీని పేరు 'వనజ'అంది' అనురాధ తన ప్రక్కనున్న అమ్మాయిని చూపిస్తూ. వనజ ఒక్కసారి విజయ వైపు చూసి కళ్లు త్రిప్పేసుకుంది.

ముగ్గురు కలిసి నీడగా వున్న ఒక చెట్టు క్రింద కూర్చున్నారు. అంతలో ఒక కుర్రాడు వచ్చి చిన్న స్టీలు కేరియర్ తెచ్చి అనురాధ కిచ్చాడు. అనురాధ టిఫిను మూతలో కొంచెము కూర అన్నము.కొంచెము మజ్జిగ అన్నము పెట్టి విజయ ముందుకు తోసింది తినమన్నట్లు. విజయ మొహమాట పడ్తూనే తినటము మొదలు పెట్టింది. వనజ ఇదేమి గమనించనట్లు ఎటో చూస్తు తింటుంది.

ఆ మధ్యాహ్నం గడచిపోయి సాయంత్రము అయ్యింది. గంట కొట్టగానే ఎవరిళ్లకు వాళ్లు వెళ్లిపోయేరు.

* * *

ఇంటి గుమ్మంలో అడుగుపెట్టగానే విజయకి తన అత్తయ్య సత్యవతి అంటున్న మాటలు వినిపించేయి. 'ఈ కుంటిదానికి చదువు కావల్సి వచ్చింది. ఏలాగు తిండి పెడ్తున్నాము కదా! దీని చదువుకి కూడా డబ్బు పెట్టాలి. ఇక్కడేమైనా డబ్బు మూల్గుతున్నది కాబోలు. ఇంట్లోనే ఉండి కూర్చోని ఏదొక పని చేసుకుంటూ ఉండకూడదూ. అయినా బడి 4 గంటలకే విడిచిపెడ్తారు. ఇంకా ఇంటికి ఊడిపడకుండా ఎక్కడ ఏడుస్తుందో' అని ఒక్కసారి బయటకు రాబోయి అక్కడే తల వంచుకొని నించొనివున్న విజయను చూసి 'రావే ఇంకా అక్కడే నిలబడ్డావేం. కొత్త పెళ్లికూతురి కిచ్చినట్లు నీకూ ఎక్కడ హారతి ఇచ్చి లోపలకి తీసుకురావాలా. త్వరగా పిల్లలను తయారుచెయ్యి. వాళ్లు బయటికి వెళ్లి ఆడుకుంటామంటున్నారు.' అని అనేసరికి గుడ్ల నీరు కుక్కుకుంటూ మొదటిరోజే మొదలైనాయి ఆశీర్వచనాలు. ఇకముందు ఎలా వుంటుందో అని అనుకుంటూ లోపలికి వచ్చివేసింది. టైము చూసింది. ఎక్కువేమీ కాలేదు. నాలుగున్నర అయింది అంతే. అంతదూరం వుంది బడి. మెల్లిగా కుంటు కుంటూ వచ్చేసరికి అరగంటైంది.

వంటింట్లోకి తొంగిచూసింది. తల్లి కనిపించలేదు. కాయగూరలు తేటానికి వెళ్లిందేమో అనుకొని వూరుకుంది. అంతలో తల్లివచ్చి కూతురువైపు ఒకసారి చూసి 'ఏమ్మా! ఇప్పుడే వచ్చేవా?' అని కూతురు తల నిమరసాగింది. విజయ సంతోషంగా ఆరోజు జరిగిన సంగతులన్నీ చెప్పింది. అనురాధ ఎంత చలాకీగా వుండేది, వనజ ఎంత ముభావంగా ఉండేది, వారు వేసుకున్నబట్టలు గురించి కూడా చెప్పింది. అప్పుడు వాళ్లఅమ్మ రుక్మిణి 'చూడమ్మా నీవు చాలా జాగ్రత్తగా వుండి ఎవ్వరిచేత మాటపడకుండా మామయ్యకి మంచిపేరు తేవాలి.' అని తల్లి బోధించింది.

విజయ ఆలోచిస్తూ కూర్చొంది. అనురాధ మంచి పిల్లలాగే కనిపిస్తుంది. కాని వనజను చూస్తే కొంచెము గడుసు పిల్లలాగె కనిపిస్తుంది. అంతలో సత్యవతి వచ్చి 'ఇంకా ఇక్కడేమి చేస్తున్నావే పిల్లలకు తలదువ్వి ముఖంకడిగి వాళ్లని తయారు చెయ్యమని చెప్పలేదా?' అని కసిరింది. అప్పుడు ఉలిక్కిపడి ఒక కర్రతో నడచివెళ్లి 4 ఏళ్ల రాధని 5 ఏళ్ల రవిని తయారు చేయటంలో మునిగిపోయింది. ఇంట్లో ఉన్నప్పుడే ఒకకర్ర వాడుతుంది. బయటకి వెళ్లితే త్వరగా నడవటానికి రెండు కర్రలు ఉపయోగిస్తుంది.

ఆరోజు అత్తయ్యే పిల్లలను తీసుకొని షికారుకి వెళ్లిపోయింది. ఇష్టముంటే అత్తయ్యే తీసుకొని వెళ్తుంది పిల్లలను. లేకపోతే తన నేంటలో కూర్చోని ఆడించమంటుంది. ఆ పిల్లలు ఎంత విసిగి

# స్నేహఫలం

స్త్రీతో తనకి బాగా తెలుసు. ఒక్కొక్క సారి కొట్టబోతుంది కూడా. అత్తయ్య చూస్తే తనని బ్రతకనీయదు అని తెలిసి ఊరుకుంటుంది.

రోజూ తనకదే పని. ప్రొద్దుట లేచింది మొదలు పిల్లలకు మొహాలుకడిగి వాళ్ళ టిఫిన్ కాఫీలు ముగించిన తర్వాత స్నానాలు చేయించటము భోజనాలు అయిన తర్వాత వాళ్ళని నిద్రపుచ్చటము. ఒక్కొక్కసారి తల్ప్రాణం తోకకు వస్తుంది. అమ్మకేమో ఏదో పనితో సరిపోతుంది. ప్రొద్దుటే లేచి అంట్లు తోమటము కాఫీ టిఫినుతో సహా వంట ముగించిన తర్వాత బట్టలు ఉతికి, అందరు తిన్నతరువాత తను ఇంత తిని నడుము వాల్చి లేచేసరికి సాయంత్ర మవుతుంది. ఒక్కొక్కసారి మామయ్య రెండుమూడు గంటలకి భోజనమునకువస్తే ఆరోజు నడుము వాల్చటము కూడా ఉండదు. సాయంత్రము మళ్లీ మామూలే. సాయంత్రమైతే తోటపని కూడా ఉంటుంది. తన తండ్రి పరంధామయ్య చనిపోయిన తర్వాత రోజులు గడవక రుక్మిణి విజయ కలిసి ఈ ఇంటికి వచ్చేరు, ఆ మాత్రం ఆదరించరా అని. పాపం మామయ్య మంచివాడే కాని ఏమి లాభం అత్తయ్యచేతిలో కీలుబొమ్మ. అటు అత్తయ్యని ఏమి అనలేడు, ఇటు మా కష్టములు చూడలేడు. తను తల్లి రుక్మిణి ఈ ఇంటికి రాగానే పని మనిషిని, వంటమనిషిని మానిపించేసింది. అత్తయ్య ఎప్పుడూ ఏదో అల్లుకుంటూనో లేక ఏదైనా పుస్తకముచదువుతూనే గది దాటి బయటకు రాదు. ఇక ఇంటిపని అంతా తను, అమ్మ చేయవలసిందే. మొదట్లో తను తల్లికి వంటలోను, తోటపనిలోను ఏలాగో కుంటుకూనే సహాయపడింది. కాని ఒకరోజు తోటలో జారిపడితే తనతల్లి రుక్మిణి అన్నమాట గుర్తుకొచ్చాయి 'అమ్మా, విజయ, ఇంత పని చేస్తున్నదాన్ని ఈమాత్రం చెట్లకు నీళ్ల పొయ్యలేనా కాని నీవుమాత్రం నాకు సహాయపడూతు ఉన్న ఒక్కకాలు కూడా పోగొట్టుకోకమ్మా. అది నేను భరించలేను తల్లి' అప్పటినుంచి తను ఆ పని మానేసింది. తనకి చిన్నప్పటినుంచి చదవాలంటే చాలా ఆశగా ఉండేది. అందుకే పట్టుబట్టి మామయ్యకి అమ్మతో చెప్పించింది. 3 ఏళ్ళక్రితం తను స్కూల్లో చదువుతూ మధ్యలో మానేసింది. అప్పుడు 6 వతరగతి చదివేది. ఇప్పుడూ అదే క్లాసులో చేరింది. పాపం మామయ్య ఏలాగైతేనేం తనని స్కూలులో చేర్పించేడు. అంతే చాలు కష్టపడి చదవాలి, అనుకుంటూ ఆరోజు గడిపివేసింది.

*　　*　　*

ఒకరోజు బడిలో

ఆఖరి పీరియడ్ ఆటలు. అందరు ఎవరికిష్టము వచ్చిన ఆటలు వాళ్ళు ఆడుతున్నారు కాని విజయ పాపం ఆడలేదుగా అందుకని ఒక మూల కూర్చొని వాళ్ళ ఆటలు చూస్తున్నది. అంతలో అనురాధ పరిగెత్తుకుంటూ వచ్చి విజయ ప్రక్కన కూర్చుంది. విజయ ఆశ్చర్యంగా అనురాధ ముఖంలోకిచూచింది అనురాధ అదిగ్రహించి 'నీవు ఒక్కదానివి ఇక్కడ కూర్చొనివుంటే చూచి వచ్చేసేను.' విజయ ప్రేమగా అనురాధ ముఖంలోకి చూచింది. అనురాధ కొంచెము దూరంవెళ్లి ఐదురాళ్లు ఒకే సైజులో వున్నవి తెచ్చి 'మనం గచ్చకాయలు ఆడుదాము' అంది. విజయ సరేనని ఆడటము మొదలుపెట్టింది. ఇద్దరు కొంచెముసేపు గచ్చకాయలు ఆడేరు. కొంచెముసేపు కథలు చెప్పుకున్నారు. మధ్యలో ఒకసారి వనజ వచ్చి అనురాధని ఆడదాము రమ్మని పిలవగా 'ఉహూ నేను ఇక్కడ కూర్చొని ఆడుతాను' అని అనురాధ సమాధానమిచ్చింది. వనజ కోపంగా వెళ్లిపోయింది. ఇలా వారిద్దరు చాల దగ్గరయ్యేరు.

*　　*　　*

ఒకనెల గడచిపోయింది.

ఒకరోజు బడి వదిలిపెట్టగానే అనురాధ విజయవద్దకువచ్చి విజయని 'విజయా ఒకసారి నీ సైన్సు పుస్తకము ఇస్తావా? నిన్న టీచర్ ఇచ్చిన ప్రశ్నకు సమాధానం ఎలా రాయాలో నాకు తెలియటము లేదు. నేను రాసుకోగానే తెచ్చి ఇచ్చేస్తాను'అంది. విజయ సంతోషంగా తన పుస్తకము అనురాధకి ఇచ్చింది.

అనురాధ 'కారు వస్తుంది కారులో దిగపెట్టుతాను మీ ఇంటి దగ్గర' అని విజయతో అంటే విజయ ఒప్పుకోలేదు. అత్తయ్య ఆలస్యం ఐతే కోప్పడుతుందని త్వరగా వెళ్లిపోయింది. కొంచెము సేపట్లో కారురాగా అనురాధకూడా వెళ్లిపోయింది కారులో.

ఆరోజు అనురాధ ఇంటికి వెళ్లిన తర్వాత కాఫీ టిఫిన్చేసి పుస్తకాలు తీసుకొని కూర్చుంది. అనురాధ విజయ పుస్తకంలోనుంచి తను వ్రాసుకోవలసిన సమాధానంకోసరం వెతుకుతుండగా ఒక పేజీలో

ఏదో కాగితం కనపడగా తీసి ఆశ్చర్యంగా చూసింది.

ఆకాగితంమీద ఇద్దరు చిన్నపిల్లలు ఇసుకలో ఆడుతున్నట్లు, చుట్టు చక్కని లొటగీయబడివుంది. విజయ ఎంత చక్కగా వేసిందీ బొమ్మ. తనకిన్ని రోజులనుంచి తెలియనే తెలీదు విజయ ఇంత చక్కగ బొమ్మలు వేస్తుందని మర్నాడు తప్పకుండా అడగాలని అనుకుంది.

* * *

మర్నాడు పుస్తకం ఇచ్చివేస్తూ 'విజయ ఎంత చక్కగా బొమ్మగీసేవు. ఆ ఇద్దరు చిన్నపిల్లలు ఎంత చక్కగా వున్నారు' అంది అనురాధ విజయతో. విజయ ఆలోచించింది. తనెప్పుడు ఆ బొమ్మ గీసేనా అని. అప్పుడు గుర్తుకి వచ్చింది. ఆరోజు అత్తయ్య పిల్లలను తోటలో ఆడిస్తున్నప్పుడు ఏమి తోచక వేసింది. ఇంకకు ముందుకూడా ఊర్లో వున్నప్పుడు తను ఈ ఊరు రాకముందు, చదువు మానేసిన తర్వాత ఇంట్లో కూర్చొని ఏమితోచక చిన్న చిన్న బొమ్మలు, పొలాలగట్టుమీద పశువులు మేస్తున్నట్లు, చెట్టుమీద గూటిలో చిన్న చిన్న కాకిపిల్లలు తొంగి చూస్తున్నట్లు, సూర్యోదయం, అవి ఇంకా ఎన్నెన్నో వేసింది.

'నాకు కృష్ణుడు అంటే ఎంతో ఇష్టము ఒక చిన్న కృష్ణుడు మురళి వాయిస్తున్నట్టు బొమ్మగీసి ఇయ్యవూ' అని అనురాధ అడగగా విజయ ఈ లోకంలోకి వచ్చి 'సరే అలాగే గీసి ఇస్తాను' అంది.

* * *

ఇలాగే ఇంకో రెండునెలలు గడిచేయి. 3 నెలల పరీక్షలు దగ్గరగా వస్తున్నాయి. ఇప్పుడు విజయ అనురాధ ఎంత స్నేహం అయ్యేరంటే బడిలో ఉన్నంతసేపు ఒకరిని విడిచి ఒకరు వుండరు ఎప్పుడూ ఇద్దరూ కలిసి తిరుగుతూ వుంటారు. కాని వనజమాత్రం వీళ్లతో కలవలేకపోయింది. అవసరము ఉంటే మాట్లాడుతుంది. లేకపోతే దూర దూరంగా ఉంటుంది.

ఆరోజు లెక్కల పీరియడ్‌లో టీచర్ పిల్లల్ని హోంవర్కు చూపించమంది కొంతమంది చూపించేరు. చూపించని వాళ్ళని లేచి నిలబడమంది. నిలబడిన



హారిలో అనురాధకూడా వుంది. విజయ అనురాధవైపు చూచి—

'హోమ్‌వర్కు చేసేనన్నావుకదా! మరెందుకు చూపించలేదు' అంది.

'చేసేను కాని ఆపుస్తకము ఇప్పుడు కనిపించటములేదు. చూపించని వాళ్ళ టీచర్ నిలబడమన్నారుకదా! అని నిలబడ్డాను' అంది అనురాధ ఏడుపుముఖంతో.

అనురాధ సరిగ్గా చూసిందో లేదోనని విజయ అనురాధ పుస్తకాలు ఒక్కొక్కటి తీసి చూసింది. అన్ని వున్నాయి కాని లెక్కల హోమ్‌వర్కు పుస్తకం కనబడలేదు విజయకికూడా.

టీచర్ నిలబడివున్న వారందరిని చూపించనందుకు కారణాలు అడుగుతూ బెత్తంతో చేతుల మీద కొడుతూవస్తుంది. సరిగ్గా అనురాధవద్దకు టీచర్ రాగానే అనురాధ ఇలా చెప్పింది. 'టీచర్ నేను హోమ్‌వర్కు చేసేను. పుస్తకంకూడా తెచ్చేను. కాని ఆపుస్తకం ఇప్పుడు వెదికితే కనిపించటము లేదండి. ఎప్పుడు పోయిందో ఏమో!' అంది.

టీచర్ మండిపడి 'అందరు ఇలాంటి కారణాలే చెప్పి తప్పించుకుంటూ వుంటారు హోమ్‌వర్కు చేయటము బద్ధకమువేసి.' అని అందరిని కొట్టినట్లే అనురాధని

# స్నేహఫలం

కూడా చేతులమీద రెండు దెబ్బలు వేసి మూడవ దెబ్బ కొట్టబోతుండగా ఒక్కసారి ప్రక్కనే కూర్చొన్న విజయ ఇక చూడలేక బెంచ్‌ని పట్టుకొని మెల్లిగా లేస్తూ అనురాధని కొట్టకుండా తన చేతులు అడ్డము పెట్టి—

'టీచర్ అనురాధ అన్నది నిజమేనండి నేను ప్రొద్దుటే అడిగితే హోమ్‌వర్కు చేసేనని చెప్పింది. పుస్తకము కూడా చూపించింది. ఇక కొట్టకండి' అంది. టీచర్ కొట్టే మూడవ దెబ్బ అనురాధకి తగలకుండా తను చెయ్యి అడ్డం పెట్టడంతో తన చేతికి తగిలి చుర్రుమంది. అబ్బా ఒక్క దెబ్బకే ఇంత బాధగా వుంటే మూడేసి దెబ్బలు తిన్నవాళ్ళకి ఎంత బాధగా వుందో అనుకుంటూ అనురాధ ముఖంలోకి చూసింది. అను కళ్ళనుండి నీళ్ళు కారుతున్నాయి. విజయ అవి చూడలేక కళ్ళు తిప్పేసుకుంది. మొట్ట మొదటిసారిగా ఆ టీచర్‌మీద విజయకి ఎంతైన కోపము వచ్చింది. కాని ఏం చేస్తుంది.

ఆ రోజు బడి వదిలిపెట్టిం తర్వాత ఎవ్వరు ఏమి మాట్లాడకుండానే విడిపోయేరు.




రెండు రోజుల తర్వాత మూడవ రోజు బడి వదిలిపెట్టగానే అనురాధ విజయతో 'విజయ రేపు ఆదివారం కదా! రేపే నా పుట్టినరోజు. నీవు తప్పకుండా 5 గంటలకు మా ఇంటికి రా.' అంది వాళ్ళ ఇల్లు విజయకి తెలుసునో లేదో అన్నైన ఆలోచించకుండా. విజయకూడా పరధ్యానంగా వస్తానని చెప్పింది, ఒకవేళ అత్తయ్య వెళ్ళమంటేనే వస్తానని చెప్పింది.

అనురాధకి ఏమి ప్రెజెంటేషను ఇవ్వాలా అని ఆలోచించుకుంటూ ఇంటికి బయలుదేరింది. అప్పుడు సడన్‌గా ఒకసారి అనురాధ తనని కృష్ణుడు బొమ్మ వేసి ఇమ్మన్నట్లు గుర్తుకు వచ్చింది. కృష్ణుడు బొమ్మ ఇంతకుముందే వేసింది. కాని ఎప్పటికప్పుడు ఇద్దామనుకుంటూనే మరచిపోయింది. పోని సమయానికి ఉపయోగపడింది. ఆ చిత్రమే అనురాధ పుట్టినరోజుకి ప్రెజెంటేషనుగా ఇవ్వదలచింది.

పరీక్షలు దగ్గరకి వస్తున్నాయిగా ఇప్పటినుంచే కష్టపడి చదవాలి అనుకుంటూ పుస్తకాలు తెరిచింది. ఒక్కొక్క పుస్తకము తెరచి ఏది ముందు చదవాలా అని అనుకుంటూ వుండగా హఠాత్తుగా ఒక పుస్తకము మీద విజయ చూపు నిలచిపోయింది. ఆ పుస్తకము తనది కాదని చూడగానే పసిగట్టింది. లోపలిపేజీ తెరచి పేరు చూసింది. 'అనురాధ' పేరువుంది. లెక్కల హోమ్‌వర్కు పుస్తకము అని కూడా వుంది. ఆరోజు పోయిన పుస్తకము ఈరోజు తన పుస్తకాలలో ఎలా కలిసిందా? అని అనుకుంది. ఎవరు పెట్టి ఉండవచ్చు. ఎవరు పెడితే ఏం తన పుస్తకాలలో కలిసింది. ఇప్పుడే అనురాధకి ఇచ్చివేస్తే మంచిది. టీచర్ క్రొత్త పుస్తకంకొని తిరిగి ఎక్కించమని చెప్పేసరికి ఈపాటికి అనురాధ సగం పూర్తి చేసి ఉండవచ్చు. ఒకవేళ ఇప్పుడు తను ఈ పుస్తకము అనురాధకిచ్చివేస్తే తనే తీసేనని అనూకి అనుమానం రాదుకదా! అనికూడా ఆలోచించేసరికి విజయకి చాలా భయం వేసింది. వారిద్దరి మధ్య స్నేహం విడిపోతుందేమోనని పోనీ మర్నాడు వెళ్ళి ఏమి ఎరగనట్లు అనురాధ లేనప్పుడు దాని పుస్తకాలలో పెట్టేస్తే, ఎవ్వరు

చూడకుండా అని అనుకుంది. కాని విజయ మనస్సు ఒప్పుకోలేదు. ఏదైతే అది ఐంది ఇప్పుడే ఇచ్చేయటం మంచిది. తను తీయనప్పుడు తనకెందుకు భయం అనుకుంటూ లోపలికి తొంగిచూసింది. అత్తయ్య షికారునుంచి వచ్చిందేమోనని అత్తయ్య కనిపించలేదు. ఇదే మంచి సమయం తిరిగి అత్తయ్య వచ్చేవేళకి వచ్చేయవచ్చు అనుకుంటూ పుస్తకం తీసుకొని బయలుదేరింది.

కాస్త దూరం వెళ్లాక అప్పుడు గుర్తుకి వచ్చింది. తనెప్పుడు అనూ వాళ్ళింటికివెళ్ళలేదు. ఎన్నోసార్లు రమ్మంది తనను. కాని తనే అత్తయ్యకి భయపడి వెళ్ళలేదు. కాని ఒకప్పుడు వాళ్ళ ఇల్లు ఎక్కడవుందో చెప్పినట్లు గుర్తుకి వచ్చింది, పార్కు ప్రక్కన పెద్ద బంగాళా అని, బయట 'డాక్టరు గిరిధర్' అని బోర్డు కూడా వుంటుందని చెప్పింది. దాని ప్రకారము ఇల్లు త్వరగానే కనుక్కుంది. మెల్లిగా కుంటూకుంటూ గేట్ తీసుకొని లోపలికి అడుగుపెట్టింది.

బయట గుమ్మందగ్గర ఒక కుక్క కట్టివేయబడివుంది. అది విజయను చూడగానే మొరగటం మొదలుపెట్టింది. లోపలికి వెళ్ళనా వద్దా అని సంశయిస్తూ అక్కడే నిలబడిపోయింది. కుక్క మొరగటం విని అనురాధతల్లి సీత బయటకి తొంగిచూచింది.

'నేను అనురాధకోసం వచ్చేను. ఒకసారి పిలుస్తారా' అంది విజయ ఎంతో మర్యాదగా.

అనురాధ వాళ్ళమ్మ సీత ఆశ్చర్యంగా విజయవైపు ఒకసారి చూచి 'అమ్మా అనూ ఇలారా ఒకమాటు. నీకోసం ఎవరో వచ్చేరు' అని లోపలికి కేకేసింది.

'నాకోసం ఎవరు వచ్చారబ్బా?' అనుకుంటూ ఒకసారి బయటికివచ్చి 'హో విజయా నువ్వా లోపలికి రా' అని వాళ్ళమ్మను ఉద్దేశించి 'అమ్మా! నేనెప్పుడు విజయగురించి చెప్తూవుంటాను కదమ్మా. ఈ అమ్మాయే విజయ' అంది.

అవును అనురాధ ఎప్పుడూ విజయ గురించే చెప్తూవుంటుంది. కొంతమంది కొంటె పిల్లలు విజయని మాటిమాటికి మాటలు అనడము, విజయని ఏడిపించటముకోసం ఆపిల్లలు విజయ పుస్తకము లేక పెన్సిలు తీసుకొని పరుగెత్తడం అవి తీసుకోటముకోసం విజయ వాళ్ళ వెంట త్వరగా కర్రలతోటి నడుస్తూంటే ఆపిల్లలు చూచి నవ్వడం, ఇంకా ఇలాగే ఎన్నో చెప్పింది. ఇవన్ని ఆలోచించేసరికి సీతకి విజయమీద ఎక్కడలేని జాలి పుట్టుకొచ్చింది.

అంతలో అనురాధ విజయని లోపలికి తీసుకెళ్ళి కూర్చోబెట్టింది. అప్పుడు విజయ పుస్తకము అనురాధకు ఇచ్చివేస్తూ 'ఇదిగో నీ పుస్తకం నా దగ్గరకు ఎలా వచ్చిందో తెలీదు. చదువుదామని పుస్తకాలు తెరిచేసరికి నీ పుస్తకం కనబడింది. వెంటనే నీకు ఇచ్చివేద్దామని వచ్చాను. నన్ను నమ్ము. నీ పుస్తకం నేను తియ్యలేదు. ఒకవేళ నేను తీసివుంటే ఆరోజు టీచర్ నిన్ను కొట్టే దెబ్బలకి చూసి అయినా ఇచ్చివేసేదాన్ని. అనూ, నన్ను నమ్ము. నేను తియ్యలేదు' అని కళ్లలో నీళ్ళు తెచ్చుకుంది విజయ.

అనురాధకి జ్ఞాపకం వచ్చింది. ఆరోజు



కొత్త మేజోళ్ల ఫాషన్లు. (యు. పి. ఎస్—డాడ్ ఫోటో)

తిరిగ్గా లంచ్ అవర్ అయిపోయాక బయటనుంచి క్లాసురూమ్‌లోకి తను ఎంటర్ అవుతుంటే వనజ అప్పుడే విజయ పుస్తకాలదగ్గర నిలబడి ఏదో చేస్తోంది. తనని చూడగానే గాభరాగా అక్కడనుంచి వెళ్ళిపోయింది. అప్పుడే ఈ పుస్తకం తన పుస్తకాలు అనుకొని విజయ పుస్తకాలలో పెట్టివేసింది కాబోలు. వనజ వారానికి రెండు మూడు రోజులు బడికే రాదు. పరీక్షలు దగ్గరకు వస్తున్నాయికదా! అందుకని నా పుస్తకం చాలా అవసరమువచ్చింది. అడిగితే ఇస్తానో ఇయ్యనో అనుకొని ఇలా దొంగతనంగా తీసుకొని దొంగతనంగా తిరిగి పుస్తకాలలో పెట్టేసింది. పొరపాటున విజయ పుస్తకాలలో పెట్టేసింది. పాపం విజయ ఎంత బాధపడ్తుంది. తనకెప్పుడూ విజయమీద అనుమానంలేదు—అనుకుంటూ విజయని ఎలాగో ఓదార్చింది.

అంతలో సీత టిఫిన్‌ప్లేట్లు రెండు తీసుకొనివచ్చి ఒకటి అనురాధకి ఒకటి విజయకి ఇచ్చి 'తినమ్మా విజయా' అని అక్కడేవున్న సోఫాలో కూర్చుంది.

కొంచెముసేపైన తర్వాత సీత 'విజయా పరీక్షలు దగ్గరికి వస్తున్నాయి కదా బాగా చదువుతున్నావా?' అని కాలు గురించికూడా అడిగింది. అప్పుడు విజయ 'కాలుకు కురుపు వేసిందండి. అది ఎన్ని మందులువాడినా తగ్గక రోజురోజుకీ ప్రాకి పోతుంటే అప్పుడు డాక్టర్లు కాలు తీసేస్తే కాని కుదరదు అని చెప్పేరండి. అమ్మ నాన్నగారు ఒప్పుకున్నారు. లేక పోతే పిల్ల ప్రాణానికి అపాయము అన్నారు డాక్టర్లు. అలా కాలు మోకాలు వరకు తీసేయబడింది' అని చెప్పింది విజయ. తిరిగి సీత వాళ్ళమ్మ నాన్న గురించి అడుగగా నాన్న తన కాలు తీసేసిన కొన్నిరోజులకే చనిపోయేరని ఉన్న డబ్బంతా తన కాలుకే ఖర్చుపెట్టడంచేత ఇక డబ్బులేక తనూ వాళ్ళమ్మ కలిసి మామయ్య ఇంటికి వచ్చేసినట్లు అక్కడ అత్తయ్య తమని ఎంత కష్టపెడ్తుందో అంతా సీతకి చెప్పింది విజయ.

విజయ ఇంటికి వెళ్ళటానికి లేచి నిలబడితే 'రేపు మా అనూడి పుట్టిన రోజు నీవు తప్పక రావాలి' అని సీత

# స్నేహఫలం

చెప్పింది. అనురాధ కూడా మరీ మరీ రమ్మని చెప్పింది. సరేనని తల వూపి ఇంటికి వచ్చేసింది.

* * *

మర్నాడు ఆదివారం ఉదయంనుంచే

ఇది మీకు తెలుసా!

## కాయగూరలు

రకరకాల కాయగూరలు వాడాలి.

బియ్యానికి పప్పుకి బదులుగా ఓపూట దుంపకూరలు వాడితే హాయి.

రోజూ ఒక ఆకుకూరైనా వాడాలి.

కాయకూరలు తాజావి వాడాలి. వీలైనంతవరకు తరగకుండానూ తరిగే మాటుంటే పెద్ద ముక్కలుగానూ వాడాలి.

పంచదారగాని, సోడాగాని కూరలకి జతచేయ కూడదు. ఉడికేటప్పుడు కొంచెం ఉప్పు వేస్తే చాలు.

ఎంత తక్కువ వీలైతే అంత తక్కువ నీరు వాడాలి-కూరలు వండేటప్పుడు ఉడికిన తరువాత నీళ్లుపారపోయకుండా, ఏచారుకో సూపు చేయడానికో వాడవచ్చు.

కూరగాయలెప్పుడూ గట్టిగా మూతపెట్టి కలియ పెట్టకుండా ఉడికించాలి.

—కె. రా.

వర్షం ప్రారంభమైంది. ఆ రోజు సాయంత్రము విజయ అత్తయ్యని అడగగా వెళ్ళమంది. మొదటిసారిగా అత్తయ్య ఎంత మంచిది అనుకుంది. వంట గదిలోకి వెళ్ళి తల్లి అనుమతి తీసుకొని తను అనూకి ఇయ్యవలసిన 'కృష్ణుడి చిత్రము' చేతో పట్టుకొని ఆ ముసురులోనే మెల్లగా క్రర్ర సహాయంతో నడుస్తూ వస్తుంది. పెద్ద వర్షం పడకపోయినా చిన్న చిన్న చినుకులు పడుతున్నాయి.

'తను గీసిన చిత్రము చూచి అనూ ఎంత ఆనందిస్తుందో' అని ఊహించుకుంటూ బురదలో కాలువేసింది. ఒక్కసారిగా జారి ప్రక్కకు పడిపోయింది. ఒక కారు తనకు దగ్గరగా స్పీడ్‌గా వస్తుందని తెలుసు. తర్వాత ఏమైందో తెలీదు.

* * *

అక్కడ అనురాధ ఎదురు చూస్తూ వుంది. తను పిల్చింది ఒక్క విజయనే. ఆ ఒక్క విజయ కూడా రాలేదు. నాన్నగారు కూడా త్వరగానే వచ్చేస్తానన్నారు కాని ఇంకా ఎందుకో రాలేదు. ఇలా ఇద్దరి గురించి ఎదురు చూస్తూ కూర్చొంది.

తను మొదటిసారిగా కుట్టించుకున్న పట్టు పరికిణీ జాకెట్టు విజయకి చూపాలని ఎంతో ఆతృతగా వుంది. తను ఎదురు చూస్తున్న కొలది విజయ ఆలస్యం చేస్తున్నందుకు అనురాధకి విజయ మీద చాలాకోపం వచ్చింది.

అంతలో వాళ్ళ నాన్నగారు వచ్చినట్లు కారు హారన్ వినిపించగానే అనురాధ లంగా పైకి పట్టుకొని పరిగెత్తుకొని ఎదురు వెళ్ళింది ఎంతో సంతోషంగా. కాని డాక్టరు గిరిధర్ ముభావంగా కారు దిగి లోపలికి వెళ్ళిపోవడంతో అనురాధకి చాలా బాధ అనిపించింది.

'ఏమండీ ఏమైందండి అలా వున్నారు' అంది సీత భర్త లోపలికి అడుగు పెట్టగానే. ఎప్పుడూ నవ్వుతూ ఉండే గిరిధర్ ఆరోజు ముభావంగా ఉండేసరికి ఎప్పుడైన తను చేపట్టిన కేసు సక్సెస్ అవకపోతే ఆరోజంతా అదోలా ఉంటాడు అదే కారణమై ఉండవచ్చు అనుకుంది సీత.

'ఈ రోజు మన అమ్మాయి పుట్టిన రోజు కదా అని స్పీడ్‌గా కారు డ్రైవ్ చేస్తూ వస్తున్నాను. నా కారు కొంచెము దూరములో వుండగానే ముందు నడుస్తున్న ఒక కుంటి అమ్మాయి కాలు జారిందేమో ప్రక్కకు పడిపోయింది. నేను ఎంత సడన్ బ్రేక్ వేద్దామన్నా కుదరలేదు.

కారు ఆమె మీదనుంచి వెళ్ళిపోయింది.' తిరిగి ఇలా అన్నాడు: 'నేనే ఆ అమ్మాయిని తీసుకొని హాస్పిటల్‌కి వెళ్ళి తలకి కట్టుకట్టి ఇంజక్షన్ ఇచ్చి వేరే డాక్టర్లకి అప్పచెప్పి వచ్చాను' అని ఎంతో విచారంగా తల చేతులతో పట్టుకొని సోఫాలో కూలబడ్డాడు డాక్టరు గిరిధర్.

'తలకి బాగా గాయాలు తగిలినవా?' అని అడిగింది సీత.

'ఊఁ బ్రతుకుతుందని నేను అనుకోవటంలేద'ని చెప్పాడు భార్యకి.

అనూరాధకి అనుమానం వేసింది ఆ అమ్మాయి విజయ ఏమోనని, వెంటనే 'నాన్నగారు నన్ను హాస్పటల్‌కి తీసుకెళ్ళరు? నేను చూస్తాను ఆ అమ్మాయిని' అని అడుగగా,

'అవునండి నేను కూడా వస్తాను మన అమ్మాయి స్నేహితురాలు కూడా కుంటిది. ఆ అమ్మాయిని ఈరోజు తనపుట్టినరోజని మనింటికి పిల్చింది. ఆ అమ్మాయేనేమో నాకుకూడా అనుమానంగావుంది' అని సీత చెప్పగా ముగ్గురు కలిసి హాస్పిటల్‌కి వెళ్ళేరు కారులో.

డాక్టర్ గిరిధర్ వెంబడి అనురాధ కూడా వార్డు లోపలికి అడుగు పెట్టింది. మంచం మీద విజయ తల కట్టుతో నీర్సంగా పడుకొని వున్నట్టు చూసేసరికి అనురాధకి ఎక్కడలేని దుఃఖము పొంగుకు వచ్చింది. వెంటనే మంచం దగ్గరకు వెళ్ళి కూర్చొని 'విజయా' అని పిల్చింది. విజయ మెల్లిగా కళ్ళు తెరిచింది.

గిరిధర్ వేరే డాక్టర్లను ఉద్దేశించి 'ఈ అమ్మాయి తల్లి తండ్రులకు కబురు చేశారా' అని అడుగగా 'ఆ. ఇప్పుడే స్పృహలోకి వచ్చింది. అడ్రసు అడగగా చెప్పింది. కబురు చేసేము. ఈ పాటికి వస్తూ ఉండవచ్చు' అన్నారు లోటి డాక్టర్లు.

విజయ మెల్లిగా కళ్ళు తెరచి అనురాధను చూస్తూ 'నా కిలా దెబ్బలు తగిలేయని ఎలా తెలుసు' అన్నట్టు సైగ చేసి అడిగింది మాట్లాడలేక.

'మా నాన్నగారు చెప్పేరు. మా నాన్నగారి కారు క్రిందే నీవు పడ్డావట' అంటు చెప్పలేక చెప్పలేక. ఇక ఏడుపు ఆపుకోలేక అనురాధ గట్టిగా ఏడ్చింది. విజయ మెల్లిగా తన చేతులతో అనురాధ కళ్ళు తుడిచి ప్రక్కనేవున్న కాగితం మీద వేసిన కృష్ణుడు చిత్రము తీసి విజయ అనురాధ చేతిలో పెట్టింది. 'ఇదే నీ పుట్టిన రోజుకి నే నిచ్చే కానుక' అని ఎంతో నీర్సంగా అంది. తను పడిపోయినా కూడా ఆ చిత్రము మాత్రము గట్టిగా పట్టుకొని వదల్లేదు.

అనురాధ అందుకొని చూసింది కృష్ణుడు చిత్రమును. అక్కడక్కడ రక్తం మరకలు ఉన్నాయి. కాని కృష్ణుడు మురళి వాయిస్తూ ఎంతో అందంగా కనిపించేడు. అదే వేరే సమయములో ఐతే కృష్ణుడి చిత్రమును చూసి ఎగిరి గంతులు వేస్తే కాని ఇప్పుడు అలాగా చెయ్యలేకపోయింది.

విజయ అక్కడున్నవారందరికి ఆఖరి నమస్కారం చేసి; అప్పుడే వచ్చిన తల్లి, అత్తయ్య మామయ్యలను చూసి మెడ ప్రక్కకి వాల్చేసింది. అనురాధ భయపడూ తల్లిని కౌగలించుకొని ఏడ్వటము మొదలుపెట్టింది. విజయ తల్లి రుక్మిణి, విజయమీద పడి ఏడుస్తుంటే అక్కడున్న వారందరికి కళ్ళు చెమ్మగిల్లేయి.

ఆ రోజు ఇంటికి వెళ్ళిం తర్వాత కూడా అనురాధ ఒక మూల కూర్చొని కృష్ణుడి చిత్రము చేతితో పట్టుకొని వెర్రిగా చూస్తూ కూర్చొంది. సీత గిరిధర్ కూడా అలాగే విచారంగా కూర్చొన్నారు. ఆ రోజు ఎంతో సంతోషంగా గడుస్తుందనుకున్నారు. కాని ఇలా జరుగుతుందని ఎవ్వరు అనుకోలేదు. ●






■ చిన్నప్పుడు - విద్యార్థి దశలో ఒక ఇంగ్లీషు 'వాచకం'లోని 'నక్షత్రాలు- గ్రహాలు - ఉల్కలు' అనే పాఠాన్ని చదువుతున్నప్పుడు తెలిసినవిషయం కొంత ఆశ్చర్యాన్ని కలిగించింది. ఘనద్రవ - వాయు పదార్థాల్లో వాయువే మొదటిదనీ, ఎన్ని కోట్ల సంవత్సరాల కిందటనో వాయురూపంగా వుండే గోళాలు క్రమంగా ద్రవరూపంగానూ, ఆతర్వాత ఘనరూపంగానూ తయారవతాయని అందులో వుంది. ఇది పాశ్చాత్యులు కనిపెట్టిన సత్యం నిత్యమై వుండాలని, వారి ప్రతిభను మెచ్చుకోవడం జరిగింది. కాని మన ప్రాచీన పురాణాలలో చెప్పబడిన పంచభూతాల ఉత్పత్తి వివరాలనూ, వాటి వాటి ధర్మాలనూబట్టి చూస్తే- వేద కాలంనాటికే మనవారికి ఎన్నో అద్భుత విషయాలు తెలుసునని స్పష్టమౌతున్నది.

పంచభూతాలనే మాట ఎరగనివారుండరు. అవి పృథివి, జలం, తేజస్సు, వాయువు, ఆకాశం అనేవి. ఇవి వరసగా ఒకదానికంటె మరొకటి ప్రాచీనమైనవి. అంతే కాదు. ఆకాశంనుంచి వాయువు ఏర్పడింది; వాయువువల్ల తేజస్సు, ఆ తేజస్సువల్ల జలం, జలంనుండి పృథివి ఏర్పడినవి. ఈవిషయాన్నే 'ఆకాశాద్వాయుః, వాయోరగ్నిః, అగ్నేరాపః, అద్భ్యః పృథివీ' అనే శ్రుతి తెలుపుతున్నది.

పంచభూతాల ఉత్పత్తికి పూర్వం పంచ తన్మాత్రాలూ ఉండేవి. అవి గుణరూపాలు. అయిదింటికీ అయిదు ప్రధాన గుణాలు ఆకాశానికి శబ్దమనేది గుణం. వాయువుకు స్పర్శం గుణం. రూపమనేది తేజస్సుకు గుణం, జలానికి రసంగుణం, పృథివి యొక్క గుణం గంధం. ఇది తర్కంలో అల్పజ్ఞానం ఉన్నవారికిన్నీ తెలుసును.

ఈ అయిదు తన్మాత్రములున్నూ తామస సాహంకారంవల్ల ఏర్పడినట్లు శాస్త్రజ్ఞుల ఆశయం. శబ్ద తన్మాత్రం వల్ల ఆకాశం ఏర్పడినది. ఆ ఆకాశం స్పర్శతన్మాత్రం వల్ల వాయువును జనింపజేస్తున్నది. ఆ వాయువు క్షోభలం కారణంగా రూప తన్మాత్రం వలన తేజస్సును ఉత్పాదింపజేస్తున్నది. ఆ తేజస్సు వాయువుతో కూడినదై రస తన్మాత్రంవల్ల జలాన్ని పుట్టిస్తూ ఉన్నది. ఆ జలం తేజోయుక్తమై గంధతన్మాత్రం వలన పృథివిని ఉత్పత్తిచేస్తూ ఉన్నది.

ఈ విధంగా పంచభూతాలకూ పరస్పర సంబధం ఉన్నది. ఆకాశంలో శబ్దగుణం మాత్రం ఉన్నది. కాని దానివల్ల ఏర్పడిన వాయువులో శబ్దమూ, స్పర్శమూ రెండూ ఉన్నవి. తేజస్సులో దానికి సహజమైన రూపంతోపాటు శబ్ద స్పర్శలు కూడా ఉంటున్నవి. ఇక జలంలోనో, దాని రసగుణంతో కూడా శబ్దస్పర్శ రూపాలు మూడూ - మొత్తం మీద నాలుగు గుణాలు కానవస్తున్నవి. పృథివిలో పృథివీ గుణమైన గంధంతోపాటు శబ్ద-స్పర్శ-రూప-రసాలు నాలుగూ చేరి మొత్తం అయిదు గుణాలూ కానవస్తున్నవి.

ఆకాశం—అవకాశం-కొంత ఖాళీ స్థలం లేకపోతే శబ్దం వినబడనే వినబడదు. వాయువును స్పర్శవల్ల తెలుసుకోవలసిందే కదా! తేజస్సు లేకపోతే అంతా—అంధకార బంధురంగానే ఉంటుంది. రుచినిబట్టి గాని జలస్వరూపం తెలుసుకోలేము. ఇక పృథివి ఘనపదార్థం గదా! అది గంధంవల్లనే గ్రాహ్యమవుతుంది.

మానవ శరీరం పాంచభౌతికమైనది. శరీరం పృథివీరూపం. రక్తలాలాదులు జల రూపాలు. చక్షురింద్రియం తేజోరూపమైనది. పంచ ప్రాణాలూ వాయురూపాలు. 'ఉదర రంధ్రాలూ ఆకాశాత్మకాలు. అందువల్లనే జీవి మరణిస్తే ఇవన్నీ పంచ భూతాలలోనూ ఐక్యం పొందుతాయి. ●






"కస్తూరి తిలకం లలాటఫలకే నాసాగ్రే నవమౌక్తికమ్
వక్షస్థలే కౌస్తుభమ్-కరతలే వేణుమ్ కరే కంకణమ్
సర్వాంగే హరిచందనంచ కలయమ్
గోపస్త్రీ పరివేష్టితో విజయతే గోపాల చూడామణి:"

మృదుమధురమైన స్వరం. వీణియ నిలువెల్ల పులకించి ఝల్లుమన్నది. మనసుల నిండుగా తీయని వూహాలు మల్లెలై, మాలలై వూగసాగాయి.

ప్రార్థనాగీతాన పరువులెత్తిన మధురిమకు పరవశించిన అవనిక ప్రక్కకు జరిగింది మెల్లగా.

'రాధాకృష్ణులు' అన్న నృత్యనాటిక ప్రదర్శింపబడుతోంది' అన్నదో సన్నని కంఠం కోయిలమ్మ ననుకరించుతూ.

శారద పూర్ణిమ. యమునాతీరం. పున్నమి వెన్నెలలో పుడమికాంత వన్నెలు దిద్దుకుంటోంది.

దూరాన మ్రోగింది మురళి మృదుమధురంగా.

యమున ఎడదలో కోటి వీణియలు ఝల్లుమన్నాయి.

తీరాన నిలిచిన రాధ హృదయాన అనురాగ వీణియ పులకించి. పొంగిపోయి నింగినంటింది. మెరుపు తీవలా తళుక్కుమన్నదా ప్రేమమయి.

సన్నని నడుము. నుదుట తిన్నని కుంకుమరేఖ, కన్నుల నిండుగా వెన్నెల వెలుగు విరిసిన మల్లియలా. కురిసిన వెన్నెలరేఖలా. మెరిసిపోతున్నది రాధ.

మనోహరంగా మ్రోగింది మురళి మధురంగా.

రాధ హృదయాన సందడి అలలా లేచింది. అందాల కలలో అల్లుకు పోతోంది ఆ మధురగానాని కామె హృది తూలిపోతోంది.

క్షణానికో వూహ. ఊహకో వూయల. ఊయలకో స్వామి. మనస్సు విరిసిన మందారమై మధురోహాలమందిరమై వూగిపోతోంది.

నల్లని స్వామి, ఆరేయి చల్లని కబురంపించి అదృశ్యమైపోయాడా క్షణంలోనే—

'యమునా తీరాన—ఎవరూ లేని ఏకాంతాన ఎడదలో నిలుపుకుందు—మురళితో కలుపుకొందు నిను—రాధా!' రమ్మని.

వస్తానన్నస్వామి రానే లేదు. వస్తున్నజాడా లేదు. వేణుగానమూ లేదు. ప్రణయ పూర్ణ సందేశమూ లేదు.

క్షణాలు గడిచిపోతున్నాయి. నిమిషాలు గడిచిపోతున్నాయి. నిరీక్షణ పెరిగిపోతున్నది.

వెన్నెల నవ్వింది నిర్మలంగా. మాలతి లత ఫక్కున నవ్వింది. చల్లనిగాలి చిలిపితనం రువ్విపోయింది రివ్వున. చెల్లబోయింది రాధ. నిరాశతో మూగపోయింది

# ఆరాధన

ప్రేమమయి హృదయం.

'రాడేమో! ఆ అందాలరేడు!' అన్న వూహకే వణికిపోయిందామె.

ఆశలన్నీ కరిగిపోతున్నాయి. అనురాగమంతా విరిగిపోతోంది. కనుల నిండుగా అశ్రుకణాలు తళుక్కు మంటున్నాయి. నిరీక్షణ నిలువెల్లా నిండి వూపివేస్తోంది. నలువైపులా కలయజూచింది.

ఆశారేఖ మెరిసిందా కనులలో. దూరాన పూపొదమాటున నెమలి పింఛం కదిలింది. లేచి నిలబడిందామె. మురళి మ్రోగింది. ఆనందంతో ముందడుగు వేసింది. చిత్రమైన మధురానుభూతి మనస్సును వూపివేస్తోంది.

అడుగులు తడబడుతున్నాయి. అంతరంగం తొందర పడుతోంది. ఆనందం పురివిప్పింది. అనురాగం అందాల మయూరమే అయ్యింది.

కలనిజమై నిలిచింది కన్నుల యెదుట. పరవశత పొంగిపోతోంది— అణువణువునా. పరుగున చేరిందా మధుర మురళీగాన లోలుని చెంతకు.

ఊహ తారుమారైంది. బంగారు కల కరిగిపోయింది క్షణంలోనే.

అది యమునా తీరమే! కానీ ఎవ్వరూ లేని ఏకాంతం గాదది. ఎదుట నిలిచినది మాధవుడే! కానీ కాంతలెందరో వున్నారాయన చుట్టూరా. రాధ కదంతా పద్మవ్యూహంలా వుంది.

మనస్సునే మల్లెల పానుపుగా మలచి, అనురాగమధువు నందించి ఆనందంతో తూలి సోలి పోవాలని వూహించిందా మధురాను రాగమయి.

కానీ కన్న కలలన్నీ చెదిరిపోయాయి. మనస్సున ఆందోళన చెలరేగింది. మాట తప్పిన మాధవుడు చిలిపిగా కనుసైగ జేశాడామె వంకజూచి.

రాధ నివ్వెరపోయింది. ఆశ్చర్యంతో నిలిచిపోయింది.

చుట్టూరావున్న గోపికలను చూసింది. ఎవ్వరూ చూడనేలేదామె వంక. మైమరచి ఆడుతున్నారందరూ. పరవశతతో పాడుతున్నారందంగా. చిన్నబోయిందామె. చిత్తరువులా నిల్చిపోయింది.

మురళి మ్రోగుతోంది. గజ్జెలు ఘల్లు ఘల్లు మంటున్నాయి. కానీ రాధకేమీ వినిపించడం లేదు. ఎవ్వరూ కన్పించడంలేదొక్క నీలమేఘశ్యాముడు తప్ప.

కనులముందో చిత్రం కదిలిపోతోంది. ఆమె హృదయాన అసూయ లేదిపుడు. ఆనందమూ లేదక్కడ.


వేణుగోపాలుడు మందహాసం చేశాడు. బంగారు పెదవుల్ని కదిలించాడు. అందాల మురళి నందుకున్నాడు. 'రాధా!' అన్నాడు నీలమేఘుండు నడిచి వచ్చాడు. కనులలో కనుమించి, మురళిపై పెదవి కదిలించాడు మృదు మధురంగా.

జగమంతటా ఆ జగన్మోహనుడే! విశ్వమెల్లా ఆ ప్రేమమూర్తి మధురగానమే!

రాధ కదంతా యింద్రజాలంలా వుంది. తానా మధుర మురళీగానలోలునిలో లీనమై పోతున్నట్లనిపిస్తోంది.

రాధాకృష్ణులు వేరు లేరు. ఏకమైన్నారు అనురాగాల ఆలయాన వెలసిన రసమయమూర్తి రాధికాలోలుడు. ఆ సత్యాన్ని గుర్తించిందా రాగమయి. ఆ పవిత్ర ప్రణయైకదీపాలు చిన్మయతతో నృత్యమారంభించారు.

కాలిగజ్జెలు ఘల్లుఘల్లు మంటున్నాయి మనోహరంగా మ్రోగుతోంది. మురళి. మనస్సులనిండుగా తీయని తలపులు జల్లులై వెల్లువలా పొంగిపోతూన్నాయి.



మాధవుని పాదపద్మాలపై వాలిపో యింది రాధ.

నృత్యం ముగిసింది. కాని శ్రోతలింకా ఆనందమయ జగత్తులోనే మునిగి వున్నారు. అధ్యక్షుని చప్పట్లతో ఇహలోకానికి వచ్చారు. నృత్యం పూర్తికాగానే అధ్యక్షుడు లేచి వచ్చి అభినందన లందించాడు. రాధ వేషంలో జీవించిన 'అనూరాధ' అన్న అమ్మాయికి నాట్యంలో ఎంతో ప్రావీణ్యం వుందని ప్రశంసించాడు. స్వయంగా ఆమెకు బహుమతి నందించాడు. అనూరాధ వేదికపై కాలు మోపగానే చప్పట్లు మిన్నంటాయి. ఆమె తెరవెనుకకు వెళ్లే వరకూ ప్రేక్షకుల అభిమానం సందడి చేస్తూనే వుంది.

ముఖాన వున్న రంగులు తుడుచు కుంటూ వుండగా విరుచుకుపడ్డారు ఆడ మానులు. ఆనందం అభిమానం పోటీ పడు తున్నాయి —

'అనూరాధా! అందమంటే నీదే! ఎంత చిలిపిగా నవ్వావు!! అబ్బ!'

'సరే! రంజని! నాకూ రాధ నవ్వు యింకా గుర్తొస్తోంది. నిజంగా మన అనూరాధ కళ్లనిండుగా వెన్నెల పువ్వులై పూసేదనుకో!'

'సుముఖం! వెన్నెలే అనూరాధగా వన్నెలు చిలికింది!'

'అవునే! వెన్నెలరేఖలా ఆ మందరగిరి ధారితోపాటు లోకాన్ని ఆనందంలో ముంచి వేసింది.'

ఆ అభిమానపూర్ణ ప్రశంసల కామె మౌనంగా చిరునవ్వు నవ్వింది. ప్రిన్సిపాల్ కూడా ఎంతగానో ప్రశంసించింది.

'మా యూనివర్సిటీ నీ డాన్సు మూలాన ఎంతో ఘనంగా వుందమ్మా! రేపు వాళ్ల కాలేజీలో నీ డాన్సు ఏర్పాటు చేస్తామని — నిరాకరించవద్దనీ, రెడ్డి కాలేజీ ప్రిన్సిపాల్ చెప్పారు.' అంటూ.

అనూరాధ ఏదో అనబోయింది కానీ ప్రక్కనున్న అభిమాన సంఘం ఆదని కనుపించలేదు.

'అలాగే మేడమ్! మన అనూరాధ మూలాన మన కాలేజీ పేరులోకి వస్తుంది!' అన్నారిద్దరు ముగ్గురు.

అందరిదగ్గరా సెలవు తీసికొనేసరికి సరిగ్గా పన్నెండయింది. తోడుగా తమ్ముడు, రాజా వున్నాడు. ఇంటికి వెళ్లేసరికి తల్లి ఎదురుగా వచ్చింది అంత ప్రొద్దుపోయినా. తల్లి ఎంత రాత్రి అయినా తనకోసం మేల్కొనే వుంటుందని తెలుసు అనూరాధకు. అందుకే అభినంద నలు కూడా పూర్తిగా వినకుండా దూరి సందడి చేయకముందే బయల్దేరింది.

'ఇంకా నిదురపోలేదామ్మా! తోడుగా తమ్ముడున్నాడుగా!' అన్నది తలగడ, దుప్పటీ అందుకుంటూ.

'మన యింటిగలవారి తాలూకు బంధు వులు వచ్చారమ్మా! వాళ్లు ఏవో మాట్లాడుకుంటూంటే వింటున్నాను. సరే! ముందు నువ్వు కాస్త కన్ను మూయి తల్లీ! బాబూ! రాజా! దుప్పటి తీసికోరా!' అంటూ కొడుక్కి దుప్పటి అందించింది.

'అన్నపూర్ణ తల్లీ! అమ్మాయి వచ్చిందా!' అన్నారాయింటిలోని తాతగారు.

'అవును బాబాయ్! ఇపుడే వచ్చింది!' అంటూ వంట యింటి తలుపులు మూసి వరండాలోకి వస్తూండగా అనూరాధ వచ్చింది.

'ముఖం లేదావెందుకమ్మా!' అన్నదామె.

'ఇదిగోనమ్మా!' అంటూ డబ్బు తల్లి చేతిలో వుంచింది.

'ఎక్కడిదమ్మా!'

'ఈరోజున బహుమతిగా యిచ్చారు మా కాలేజీలో. ఇంకా మంచి కళాభి మానులు. ఒక్కరైతే ఐదు వందలు బహూకరించారు.'

'అలాగా! మంచిదే! సరే! —ఆ! నువ్వు పడుకో యిక—' ఆ తల్లి గొంతులో ఏదో భావం క్రిందికీ పైకీ దిగపోయింది. కనులనిండుగా అశ్రుబిందువులు తళుక్కు మన్నాయి. కాని కూతురికంట పడనీయ లేదామె.

దీపం వత్తిని తగ్గించుతూ గోడనున్న 'ఫోటో', వంక చూసిందొక్షణం.

'మన బంగారుతల్లికి బహుమతి! మీ చేతులతో ఎందరికెన్ని బహుమతులిచ్చారో! కానీ...ఈనాడు రాధ బహుమతిగా జీవితం వెళ్లదీయవలసి వచ్చింది. ఏం చేయగలను? పెట్టినచేయి క్రిందైపోయింది. బిడ్డల భవిష్యత్తుకు దారే లేకుండా పోయింది...' అన్నట్టు గొణుగుతోంది అనురాగమయి లోలోన.

డాక్టర్ సలహా

# చర్మరోగాలని అశ్రద్ధ చేయరాదు

చర్మ రోగాలనబడేవి ఎన్నో రకాలు అందులో ఎన్నో అతి సాధారణమయినవి కావచ్చు కాని వాటిని అశ్రద్ధ చేయ రాదు అవి ఉండేవారికి అవి కష్టంగానే ఉంటాయి.

మొటిమలు తీసుకోండి ఇవి చాలా చిన్న చర్మరోగంవల్ల వచ్చేవి కాని, అవి ఉండేవారికి మానసిక బాధకూడా ఉంటుంది. వాటిని అశ్రద్ధచేసి ఈబాధని అధికం చెయ్యటమే అవుతుంది.

ఎన్నో రోగాలు అంటు రోగాలు కావు ఇటువంటి వారిని దూరంగా ఉంచవలసిన అవసరం లేదు. వారిని అసహ్యించుకుని వారి వ్యాధిని అధికం చెయ్య రాదు. కొన్ని రకాల పొడి రాలటం చాలా నిరపాయ కర మైన చర్మరోగం.



5.

కాబట్టి అన్నివిధాలా చర్మ రోగాలని అశ్రద్ధ చెయ్యటం తప్పు! వైద్యునిసాయం అత్యవ సరం...

(కాపీరైటు)

ఎంత అణుచుకున్నా గతంలోని వైభవం కన్నుల ముందర చక్రంలా తిరుగుతూనే వుంది. లోనుంచి బాధ, జ్వాలలా రగుల్తూనే వుంది. కళ్ళు అవిరామంగా వర్షించుతూనే వున్నాయి.

* * *

విజయవాడలో పేరుమోసిన డాక్టర్లలో మొదటి కోవకు చెందినవారు నాగభూషణంగారు. మొదటినుంచీ సిరిసంపదలతో తులతూగేది వారి కుటుంబం. అష్టైశ్వర్యాలు అనుభవించారాయన. అన్నిటినీ మించి ఆయన సహృదయులు. కళాభిమానులు, కళాపోషకులు కూడా. వైద్యంకన్నా ఆయనకు కళపైన అభిమానం మెండు.

అందుకే కన్నకూతురు అనూరాధకు ఆరవ ఏటనుంచే నృత్యం నేర్పించారు. ఆ నగరంలో ఎక్కడ కళాప్రదర్శన జరిగినా ఆహ్వానించబడేవారు. ఎందరికో ఎన్నో బహుమతుల్ని అందజేశారు. స్వయంగా 'కవిత' అన్న పత్రికను కూడా కొన్నాళ్ళు నడిపారు.

దాగివున్న కవితా రత్నాల నెన్నింటినో వెదికి తెచ్చారాయన. ప్రతి సంవత్సరమూ ఏ రచయితనో, కవినో, నటులనో సత్కరించేవారు ఘనంగా. అందుకే ఆయన కెందరో మిత్రులయ్యారు.

కళాభిమానమేగానీ, సంపాదన తరిగిపోతోందన్న ధ్యాసే రాలేదాయనలో ఎన్నేళ్ళయినా. దానికితోడు అగ్నికి ఆజ్యం పోయం వచ్చినట్లు బట్టల మిల్లులు రెండూ నష్టంతో మూసివేయబడ్డాయి. పంటలు పూర్తిగా నాశనమయ్యాయి.

# ఆరాధన

తమ్ముడు రాఘవరావుతో కలిసి చేస్తున్న పొగాకు వ్యాపారంలో లక్షరూపాయలు నష్టం వచ్చిందని తేలింది.


అన్నీ కలిసి ఆస్తిని కర్పూరంలా హారతిబట్టాయి. వెనుదిరిగి చూడకముందే వున్నదంతా శూన్యమైపోయింది. మిగిలిందల్లా ఆయనకున్న వైద్య వృత్తి, అనూరాధా, రాజా, అన్నపూర్ణమ్మలే.

వయసుతోబాటు, మనోవ్యథ కూడా కావలసినంత పెరిగి కూర్చుంది. ఆ వ్యథతోనే బ్యాంకులో ఒక్క వేయిరూపాయలుండగా కన్ను మూశారాయన.

అనూరాధ యింటరులో వుందప్పుడు. రాజా హైస్కూల్లో జాయినయ్యాడు. అన్నపూర్ణమ్మగారింతా అంధకారమే మిగిలినట్లనిపించింది. భర్త జీవించివున్నన్నాళ్ళూ ఆత్మీయుల్లా, మెలిగినవారంతా మంత్రించినట్లు మాయమయ్యారు. ఎవరి ముందు ఏమడిగినా లాభంలేదని గ్రహించిందా బాధామయి.

దుఃఖాన్ని అణుచుకుని కర్మకాండలు ముగించి ఏలూరు చేరుకుంది. ఉన్న డాబా అమ్మితే అయిదువేలురాగా తనఖా వదిలేసరికి అయిదువందలు మాత్రమే మిగిలాయి. బాంకులో డబ్బూ యిదీ చేతబట్టుకుని వరుసకు అన్నగారైన 'మోహనరావు'గారి యిల్లు చేరింది పిల్లలతో.

ఆయన దూరపు బంధువు. నాగభూషణంగారి సాయంతోనే ఆఫీసరై లక్షలార్జించుతున్నాడు. కాని ఆయన చేసిన మేలు కండేఫీ నోరు మెదపలేదు. వాళ్ళ



తల దాచుకోడానికి మాత్రం అద్దె పుచ్చుకుని ఓ రెండు గదులిచ్చాడు. అదే పదివేలనుకుందా యిల్లాలు.

రాత్రిళ్ళు విస్తళ్ళు కుట్టి ఆ యింటికి వస్తూన్న పనిమనిషి రాజయ్యతో అమ్మించేది అన్నపూర్ణమ్మగారు. అదీ అతి రహస్యంగా, పైవారికెవరికీ తెలియనీయకుండా చేస్తోంది. ఆ తల్లి ఆ విధంగా కన్నబిడ్డలకోసం అహర్నిశలూ కష్టపడుతోందని ఆ యింటివారికే తెలియదు. ఉంటూన్న యిల్లు కూడా వేరుగా వుండడం మూలాన ఆ పని ఎవరికంటా బడకుండా పరువును మిగుల్చుకొంటున్నదామె.

కొన్నాళ్ళు పోయిన తరువాత ప్రక్కవాటాలో వుంటూన్న పంతులమ్మ సాయముతో 'మిషన్' మీద జాకెట్లులూ, లంగాలూ కుట్టడం నేర్చుకుంది. ఆ వయస్సున అది కష్టమనిపించింది. కానీ బాధ్యతలా బరువును మోయించాయి.

మిషనుమీద వచ్చే డబ్బుతో బియ్యం, కూరగాయలు తెప్పించేదామె. పిల్లల చదువుకు బ్యాంకులోనుంచి అయిదువందలు తీసింది.


కానీ ఎంత పొదుపుగా వాడినా డబ్బు చాలడంలేదు. రాజుకు యస్.యస్.యల్.సి. పరీక్ష ఫీజూ, రాధకు బట్టలూ కావలసి వచ్చాయి. ఏం చేయాలో ఆ యిల్లాలికి తోచకుండా పోయింది.

బ్యాంకులో చిల్లిగవ్వ లేదిక. ఎలాగా అని వ్యథతో క్రుంగిపోతూన్న ఆమె హృదయానికి ఊరట లభించింది బహుమతి చూడగానే. కానీ లోలోన బాధ కలుక్కుమంటూనే వుంది. బాధ్యతల బరువు తెలియకుండా బిడ్డల్ని పెంచాలని కలలు కన్నదా బాధామయి. ఒక్క కల కూడా ఫలించనేలేదు.

మరొక్క సంవత్సరం గడిచితే అనూరాధ బి. యస్. సి. పూర్తవుతుంది. ఏదైనా వుద్యోగం దొరుకుతుంది. రాజా బాధ్యత రాధదే అనుకున్నదామె. కానీ ఆ ఒక్క సంవత్సరానికి కావలసిన డబ్బు ఎలా అందుతుందో ఆ భగవంతుడికే తెలియాలి అని నిట్టూర్చిందామె.

(ఇంకా ఉంది)

# ‘ చదువులోనూ ఆటలోనూ
# ఆమె నేర్పు గలది ! ’






కాని, కొన్నాళ్లకు ముందు ఆమెకు ఎంతో నీరసంగా వుండేది. నేను ఆమెను డాక్టరికి చూపించాను.

డాక్టరు ఇలా అన్నారు: “అదనపు శక్తి కోసం మీ అమ్మాయికి రోజూ హార్లిక్స్ ఇవ్వండి.”

హార్లిక్స్ త్రాగటం వల్ల ఇప్పుడు ఆమె ఉత్సాహంతో ఉబ్బి పోతున్నది!



హార్లిక్స్ ఆమెకు శక్తి ఉత్సాహములను యిచ్చింది!

పెరిగే పిల్లలకు చురుకుగా వుండుటకు కావలసిన అదనపు శక్తిని యిచ్చుటలో హార్లిక్స్ సహాయపడుతుంది. డాక్టర్లు పిల్లలకు హార్లిక్స్‌ను సిఫార్సు చేస్తారు. ఎందుకంటే అది వారికి దృఢత్వాన్ని బలాన్ని యిస్తుంది. మీ అమ్మాయికి కూడ హార్లిక్స్ అవసరము!

పూర్తి మీగడ గల పాలతో గోధుమ పిండి మరియు మాల్టెడ్ బార్లీల పోషకవంతమైన సారములు చేర్చి తయారు చేయబడినది

## హార్లిక్స్ అదనపు శక్తిని కలిగించును!

7573




'గాలిలో ఎగురుతున్నట్లు ఎప్పుడేనా కలగన్నావా?' ప్రొఫెసర్ మిడతంభొట్లు భార్యని అడిగారు.

'ఊహూఁ' అని పరాగ్గా రాధ సమాధానం. కారంపెట్టి కూర వండడానికి గుత్తి వంకాయలు తరుగుతున్న రాధకి భర్త వేసిన చొప్పదంటు ప్రశ్నకి అంతకన్న విపులంగా సమాధానం చెప్పవలసిన అవసరం కనిపించలేదు.

'అదికాదు రాధా! ప్రతివాడు గాలిలో ఎగరాలని కలలు కంటాడు. విమానంలో కూర్చుని ఎగరడం మాటకాదు నేను చెప్పేది. నిజంగా 'లఘుయానం.' అనగా అమాంతం గాలిలోకి తేలిపోగలగడం గురించి నేను చెబుతూంట, లియొనార్డో—డ—వించి రోజులనుండి యిటువంటి కోరికలు మానవుడి మస్తిష్కంలో మెరుస్తూనే వచ్చాయి' అని మిడతంభొట్లు విశదీకరించేరు.

మిడతంభొట్లుగారి అసలుపేరు ఎవరికీ తెలియదు. 'చెంబుగారు', 'గొట్టంగారు'లా ఆంధ్రదేశంలో చెలామణి అవుతూవున్న గౌరవ నామాలలో యిదొకటి.

'ఇంటికొచ్చి కూడ ఏమిటీ గొడవ, పత్రిక, చదువుకోండురూ!' తరిగిన వంకాయలు నీళ్లలో పడేస్తూ విసుక్కుంది రాధ.

అంత సులభంగా వదలిపెట్టేవాడయితే మిడతంభొట్లు ప్రొఫెసర్ అయేవాడా? ఆంధ్రదేశంలో ఎక్కడో 'శ్రీనయగా రాటయే వాడు'. ఇంట గెలిచి రచ్చగెలవమన్నారు కూడాను.

'గాలిలో తేలిపోవడమంటే ఏమిటనుకున్నావు? రెక్కలు లేకుండా, యంత్ర సహాయం లేకుండా, ఇంద్రజాలం చెయ్యకుండా ఎప్పుడైనా గాలిలో తేలిపోయావా? అలా...నల్లగాలిలో ... మెల్లి ... మెల్లగా తేలిపోవాలన్న కోరికైనా పుట్టలేదా నీకు?' ఆతృత, అమాయకత్వం తొణికాయి మిడతంభొట్లు మొహంలో.

'లేకేమి! పెళ్లికాక మునుపు, సముద్రపుటొడ్డుకి షికారుకెళ్లి, భవిష్యత్తుని తల్చుకుంటూ, అలా...అలా... ఊహాలోకంలో తేలిపోతూ చీకూ చింతా లేకుండా ప్రయాణం చేస్తూ వుంటే, గుదిబండలా మిమ్మల్ని నా మెడకేసి కట్టేసి నా ప్రయాణాలని భూస్థాపితం చేశారు పెద్దవాళ్లంతా' అని వెటకారంగా అంటూ రాధ కత్తిపీట దగ్గరనుండి లేచింది.

చదువుకుందామని తెచ్చుకున్న పత్రికని కాస్తా నేలకేసి కొట్టేరు మేస్టారు. పరిస్థితిని గమనించి రాధ సముదాయించడం మొదలు పెట్టింది.

'అది కాదండీ! ఎగురుతూ వున్నట్లు నేనూ కలగన్నాను. కల కల్ల అవుతుంది గాని నిజం ఎలాగవుతుంది. ఒకసారి మంతావారి మేడమీద నున్న బట్టలారేసుకొనే దండెంమీద వెళ్లి వాలినట్లు కల వచ్చింది. నేను సిగ్గుతో చచ్చిపోయాను గాని ఎవరూ గమనించినట్లు కనిపించలేదు. ఆదేమిటో శరీరం అంతా గాలి దూది పింజలా తేలిపోతూన్నట్లు అనిపించింది.'

'ఘూశావా మూశావా!! ఇలాటి కల రావడానికి కారణం ఏమిటా అని ఎప్పుడేనా ఆలోచించేవా?' దొరికిన సదవకాశాన్ని దుర్వినియోగం చెయ్యదలుచుకోలేదు మిడతంభుట్లు. 'రాధా! అసలు కల అనేది మన మెదడులోని నాడీమండలానికి ఏదో అవ్యక్తమయిన ప్రేరేపణ జరిగితే అది కల రూపంలో సంభవిస్తుందిట. ఈ ప్రేరేపణ లిప్త మాత్రంలో సుషుప్తావస్థలో వున్న మన మనోవీధిలో సందర్భోచితమయిన దృశ్యాన్ని ఒకదానివి సృష్టిస్తుందిట. అదే కల'. ఊపిరి పీల్చుకుందుకు ఆగేరు ఫిజిక్సు మేష్టారు.

తన ఎడమ చెయ్యి నుదుటిమీద వుంచి 'మీ వరస నాకేమీ అర్థం కాడం లేదు. మీ మేష్టర్లంతా కలిసి, ఎంత వద్దంటున్నా వినకుండా, ఆ చింతచెట్టు కింద చదరంగం ఆడతారాయిను. ఒళ్ళు వెచ్చగా లేదే! గాలి దోషమో ఏవిటో! అవధానిగారిని పిలిపిస్తాను' పీట, కంచాలు పెడుతూ వున్న రాధ నిజంగా ఆత్రపడసాగింది.

'గోమూత్రం, నిమ్మకాయ రసం, రుద్ర జడాకు పసరు కలిపి, తేనెతో రంగరించి అరగంటకో చెంచాడు పుచ్చుకోమన్నావు కాదు. ఇంకా నయం! మా నాన్నగారు దగ్గరుంటే 'లేఖసిస్ 200' గంటకి మూడు మాత్రల చొప్పున వేసేసి తన హోమియోపతీ వైద్యం తడాఖా చూపించేద్దురు. రాధా! ఒకసారి ఏమిటి జరిగిందో చెపితే నువ్వు నమ్మవు!'

'నమ్మకపోయినా నమ్మకపోవచ్చు.'

'మెడ్రాసులో భౌతిక శాస్త్ర పండితుల సదస్సు అయితే వెళ్ళేను. వెల్కం హొటేలులో...'

'నాతో పొలం పనిమీద గొల్లపాలెం వెళతానని మీరు నాకు తెలియకుండా మెడ్రాసు వెళ్ళేరా? బుద్ధి పోగొట్టుకున్నారు కాదు. గాలిదోషం పట్టిందంటే పట్టు...'

'ఆగు రాధా ఆగు! చెప్పేది కడ తీరా విను. ఎక్కడున్నాను? వెల్కం హొటేలు. అకస్మాత్తుగా హొటేలుకి నిప్పు అంటుకుంది. గందరగోళం, పరుగులు, కేకలు. అందరూ తప్పించుకుపోయారు. నేను ఒక్కడినీ అగ్నికి ఆహుతి అవుతున్న భవనంలో బందీని అయిపోయాను. ఏ తలుపు తెరచినా రాదు. వేడికి అనుకుంటాను—అన్ని తలుపులూ బిగుసుకుపోయాయి. నా ఆర్తనాదం ఎవరి చెవినా పడలేదు. చెమటలు పోసేస్తున్నాయి. ఈ లోగా ఎర్రటి కార్లలో అగ్నిమాపకదళాలు, గణ గణ గంట వాయించుకుంటూ వస్తూన్న శబ్దం వినిపించింది. రానురాను గంటల శబ్దానికి చెవులు గింగురులెత్తిపోతున్నాయి. మంచం పక్కనున్న అలారం గడియారం మోతలో ఈ గంటల ధ్వని కలిసిపోయింది. మెలుకువ వచ్చేసింది.'

'నమ్మబుల్‌గానే వుందని నేను అంటే మీరు నమ్ముతారా?'

'వెటకారం చెయ్యకు రాధా! గమనించవలసిన విషయం ఏమిటో తెలిసిందా? కనీసం పది నిముషాలపాటైనా ఈకలంతా కని వుంటాను. అప్పుడు కదా అగ్నిదళాలవారు రావడం, గంటలు వాయించడం జరిగింది. అదే వేళకి శకీమని అలారం కొట్టిందంటే ఆశ్చర్యంగా లేదూ? అసలు అలారం ఎప్పుడు కొడుతుందో కలకి ముందస్తుగా తెలీదు కదా! గడియారం చప్పుడు చేసిన క్షణం వరకు గాఢ నిద్రలోనే వుంటాము. నిజమయిన గాఢనిద్రలో అసలు కలలు రావు. అలారం కొట్టిన వుత్తర క్షణంలో గాఢ నిద్ర కాస్త భంగమయి మామూలు నిద్రగా మారుతుంది. ఈ మామూలు నిద్రలోనే మనం కలలు కంటాం. మరొక లిప్తమాత్రపుకాలంలో మెలుకువ వచ్చేస్తుంది. కనుక మన గడియారం గంటలు కొట్టడం మొదలుపెట్టిన తర్వాత, మెలుకువ రావడానికి ముందు వున్న అత్యల్ప కాలంలో నేను మెడ్రాసు వెళ్ళినట్టు, హొటేలుకి నిప్పు అంటుకున్నట్టు ఒక కథ అల్లి, అలారం చప్పుడుకి మన మెదడు ఒక అర్థాన్ని కల్పించిందన్న మాట.' మిడతంభుట్లుగారు వూపిరి పీల్చుకున్నారు.

'అలాగే గాలిలో ఎగరడం కూడ ఒక కలే అంటారు! నేను మంతావారి మేడ కాదు కదా కనీసం మన మూరుకైనా వేళాడలేదేమి?' రాధ నిలదీసి అడిగింది.

రాధ అమాయకత్వానికి మిడతంభుట్లు కొద్దిగా నొచ్చుకున్నారు. రాధ అడిగిన ప్రశ్న 'చొప్పదంటు' ప్రశ్న అని తీసి పారవేయలేము. సమాధానం చెప్పడం అంత తేలికయిన పని కాదు. సుషుప్త — జాగ్రదావస్థల సరిహద్దులో సంభవించే అనుభవాలని వైజ్ఞానికంగా సమర్థించడం అంత తేలిక ఏమీ కాదు— కాని ఈ వుపోద్ఘాతం లేకుండా తనకి ఈ మధ్య జరిగిన అనుభవాలని చెబితే రాధ గాభరా పడవచ్చు. తక్షణం కర్తవ్యం ఏమిటా అని ఆలోచిస్తూనే మిడతంభుట్లు పక్కమీద నడ్డి వాల్చేరు.

* * *

దంతధావనం చేసికొని, కాఫీ కుంపటి దగ్గర ముక్కాలిపీటమీద కూర్చొని కాఫీ తాగుతూ 'అద్గదీ. వాతప్లవనం — దీనినే ఇంగ్లీషులో 'లెవిటేషన్' అంటారు. మానవుడు నీళ్లలో శవాసనం వేసి తేలడం లేదూ! అలాగే ఈ భూమి చుట్టూ వున్న వాతావరణం ఒక గాలి సముద్రం. ఈ వాయు సాగరం అడుగున వున్నాం మనం. నీళ్లలో ఆసనం వేసి తేలగలిగినట్లే ఈ వాయు సముద్రంలో కూడా కూడా తేలగలగాలి. ఆది భౌతిక ధర్మం. కాని యిటువంటి క్రియ నిజంగా సాధ్యమేనా? శంకరాచార్యుల వారు యిలాటి పనులు సాధించేరని పురాణాలు ఘోషిస్తున్నాయి.'

రాధ ముఖంలో కవళికలు నశించాయి. గంభీర వదనంతో మవునంగా వుండిపోయింది.

'రాధా! ఈ రాత్రి నేను నిద్ర నుండి లేచేసరికల్లా గభీమని మిద్దిమీద నుండి కింద నున్న మంచంమీదకి పడ్డట్టు అనిపించింది. రాత్రల్లా వాయు యానం చేస్తున్నట్లే అనిపించింది. కలో! నిజమో! లేక కలే నిజమయిందో! అంతా సినిమాలా వుందనుకో! ప్రతి క్షణం వర్ణించి చెప్పగలను. చల్లటిగాలి వీస్తున్నది. ఆకాశంనిండా శ్రావణ మేఘాలు అలుముకుని వున్నాయి. నేనేమో గాలి కెరటాలలో తేలిపోతూ, మేఘాలలో నారదులవారిలా ప్రయాణం చేస్తున్నాను. చలిగాలికి తెలివి వచ్చేసింది. చుట్టూ చూద్దును గదా, నా కళ్లని నేనే నమ్మలేకపోయాను. మంచంకోళ్ళు, రాత్రికి రాత్రే, పద్నాలుగేళ్ళ కుర్రాడు ఎదిగినట్టు ఎదిగిపోయాయో ఏమో, ఇంటి

తప్పుకున్న వాసాలు చేతికి అందేయి: వీపుకీ పరుపుకీ మధ్య పదడుగులకి పైగా అంతా ఖాళీ. పచ్చి ఖాళీ!! ఒత్తిగిల్లి చూశాను. ఒక్క కండరం శ్రమించకుండా, ఇచ్ఛా మాత్రంగా ఒత్తిగిల్ల గలిగేను. కిందికి చూద్దును కదా, చంబాడు నిశ్చింతగా నిద్రపోతునాడు. ఒక్కసారి వళ్లు ఝల్లుమంది. అంతే! గభీమని, మామూలా పదడుగుల ఎత్తునుండీ పరుపు మీదకి పడ్డాను.'

'బాగుంది! బాం!!...మీ ఆటలు నా దగ్గర కాదు. నేనేదో వెర్రి మాలోకంలా కళ్లప్పగించి చూస్తున్నాను. ఇహ వేళా కోళాలు కట్టిపెట్టండి. మీరు కథల పోటీకి కథ వ్రాస్తునారు. మీ వూహ లన్నీ నా మీద ప్రయోగిస్తునారు' అసన్న మవుతూవున్న ఆపదని ఎదుర్కోడానికి సోమ్మతలేని అసహాయస్థితిలో వున్న మానవుడి నైజమే రాధ సమాధానంలో మూర్తీభవించింది.

'రాధా! ఇదేమీ కాకమ్మ కథ కాదు.'

'కాకపోతే ఏమిటండీ? నేనూ కలలు కన్నాను. ఆ మాటకొస్తే ఒకసారి కల గంటూన్నట్టు కలగన్నాను! కలలో వుప కల!! ఎంత గాభరాగా వుంటుందో మీరే ఆలోచించండి.'

'జరిగింది మాత్రం నిజం, నమ్మ, నమ్మకపో!'

# గాలిదోషం

'మిడతంభుట్లుగారూ, మీరు భౌతిక శాస్త్రంలో ప్రావీణ్యత గడించేరు మనం భూమి మీద వున్నాం గదా? భూమికి ఆకర్షణ శక్తి వుందని నేను మీకు చెప్పాలా? నేను గాలిలో తేలిపోతూన్నానంటే మీరు నమ్ముతారా?'

'లేదు, లేదు. ఇప్పుడొచ్చిన చిక్కంతా అక్కడే! నాకూ నమ్మాలని లేదు మరొక సందర్భంలో అయితే నమ్మేవాడిని కానేమో! కాని నమ్మవలసిన అవసరం వచ్చింది. నా అనుభవానికి వైజ్ఞానికమయిన విపులీకరణ వుంటుందేమోనని గ్రంథాలయానికి వెళ్లేను. పై అరలో వున్న పుస్తకాలు అందకపోతే కొద్దిగా గెంతేను అంతే! అమాంతం మాయాబజారులో ఘటోత్కచుడిలా పైకి తేలిపోయాను. అప్పుడు ఏదో పైత్యం చేసిందనుకున్నాను. కాని రాత్రి జరిగిన సంఘటన తర్వాత అంతా నిజమే నేమో...'

'అమ్మా! యీ రోజు సప్తమీ బుధ వారం, మృగశిర ఘడియలు నాలుగు గంటల వరకు — రాహుకాలం సూర్యాస్తమయం వరకు వుంది. రాధమ్మా! ఏమిటి చిన్నబాబుకి అస్వస్థతగా వుందని కబురు పెట్టావు.' అంటూ అవధానిగారు రానే వచ్చారు. వస్తూనే వంటగదిలో వెళ్లి పీట తెచ్చుకొని విఘ్నేశ్వర జపం మొదలు పెట్టేరు.

'మీ అందరికీ మతిపోయి వుండాలి. ఇంత బతుకూ బతికి ఇంటెనక్కాల చచ్చి నట్టు, ఫిజిక్సు ప్రొఫెసర్ననిపించుకొని భూతాలు, చెరుపు, చిల్లంగి... అంటే నమ్ముతానా?'

మిడతంభుట్లు గొడవ ఎవరూ విని పించుకోలేదు.

'...గోవిందా, మధుసూధనా, త్రివిక్రమా...అమ్మాయీ! మన చిరంజీవి జాతకం వక్రమమ్మా! శ్రీధరా, హృషీకేశా ...హ్రాం! భూం!...దుర్...' అని అవధానిగారు మంత్రాలు, ఆజ్ఞలు ఒకే గుక్కలో వల్లిస్తూ ఒక్క గాట్టి పొడుం పట్టు లాగించేరు.

'దీన్నే అష్టావధానం అంటారుట.' అని మిడతంభుట్లు ఎగతాళి చెయ్య బోవడం, రాధ రుస రుస లాడడం లిప్త మాత్రంలో జరిగిపోయాయి.

'లగ్నంలో వున్న పంచమాధిపతి గురుడు, శని స్థానంలో వున్న సూర్యుడిని వక్ర దృష్టితో చూస్తునాడమ్మా! ఇది జాతకుని మనో చలనానికి...'

రాధమ్మని చప్పుడైన తలుపు మిడతంభుట్లు రంగంనుండి నిష్క్రమించేడని సూచించింది.

*

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ భౌతికశాస్త్ర సమ్మేళనం జరుగుతుందన్న వార్త వినగానే మిడతంభుట్లు మనస్సు ఎగిరి గంతేసింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసికొందామని ఎంతో ఆరాటంతో సమ్మేళనం కార్యదర్శి ప్రకాశంగారిని దర్శనం చేసికొన్నాడు మిడతంభుట్లు కథంతా ప్రశాంతంగా విన్న ప్రకాశంగారు—

'మేష్టారూ! సమావేశం ఆఖరురోజున అతిథులందరి గౌరవార్థం 'ఎంటర్టెయిన్‌మెంట్' వుంటుంది. 'రిహార్సల్స్' వ్యవహారాలన్నీ చిదంబరంగారు చూస్తు నారు. నేను చెప్పేనని చెప్పండి, తప్ప కుండా మీకు ఛాన్సు యిస్తారు'.

మిడతంభుట్లు అహం బాగా దెబ్బ తింది. కాని ఆయన కార్యశూరుడు అలాగేనని ఒప్పుకున్నాడు.

* *





దూరాన్న వున్న నీలిరంగు సముద్రపు హోరు నేపథ్య సంగీతం అందజేస్తూ వుంటే, వివిధ దేశాలనుండి వచ్చిన పండితులు మూడురోజులపాటు భౌతిక శాస్త్రంలో కుస్తీలుపట్టి అలసిపోయారు చల్లని సముద్రపుగాలికి వేస్తూవున్న చిరు చలిని లక్ష్యపెట్టకుండా రష్యానుండి వచ్చిన పండిట్ పిసరెంకోగారు, జర్మనీ నుండి వెళ్ళి అమెరికాలో స్థిరపడిపోయిన అమెరికన్ పండిట్ ఎబర్‌హార్ట్‌గారు ఐన్‌స్టైన్ సిద్ధాంతం మీద లోబిఛేవ్‌స్కీ క్షేత్రగణితం ప్రభావం ఏమిటా అని తీవ్రంగా చర్చించేస్తున్నారు. విదేశాలనుండి వచ్చిన అతిథుల సత్కారం కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు ఆ మూడు రోజుల పాటు ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిహద్దులలో మధ్యనిషేధం చట్టాన్ని రద్దుచేశారేమో, దాని మజా కూడ సభికుల వుత్సాహానికి కొంతవరకు కారణమయింది

'ఎక్స్‌క్యూజుమి! ప్రొఫెసర్ ఎబర్‌హార్ట్!, జ్డ్రాస్త్‌వీతి! ఎకడమీషియన్ పిసరెంకో!' పొల్లుపోని ఇంగ్లీషు, రష్యన్ భాషలలో ఇద్దరినీ పలకరించి, అతిథుల సంభాషణలో ఉత్సాహం చూపించేరు మిడతంభుట్లుగారు. తెల్లవాడు మెచ్చుకొంటే కాని సాటి నల్లవాడి మెప్పు పొందడం దుర్లభమని మిడతంభుట్లు గారు ఎప్పుడో అనుభవంవల్ల తెలిసి కొన్నారు. 'ఎంటర్ టెయిన్‌మెంట్ ప్రోగ్రామ్' మొదలవకుండానే తన గోడు మరొకడి చెవిన పడేయాలన్న వుత్కంఠతో వున్న మేష్టారికీ యీ సదవకాశం విడుచుకోవడంలో ఏమంత విజ్ఞత కనిపించలేదు.

మిడతంభుట్లుగారు గుక్క తిప్పుకోకుండా చెప్పినదంతా వూపిరి బిగపట్టుకుని విన్నారు. రెండు నిమిషాలపాటు బరువైన నిశ్శబ్దం వాతావరణంలోకి దిగింది.

'మీ అనుభవం వింటూవుంటే వెతకబోయిన తీర్థం ఎదురైనట్లు అయిందండీ' అన్నారు రష్యన్‌భాషలో సామెతలు చెప్పడంలో ఆరితేరిన పిసరెంకోగారు.

'మీ అనుభవాన్ని మేముకూడా పంచుకోడానికి వీలవుతుందా? ప్రొఫెసర్‌గారూ' అని అమెరికన్ కూడా ప్రోత్సహించడంతో మిడతంభుట్లు నిజంగా ఎగిరి గంతేసేరు.

'...రం ఎగరడం మీ అనుభవం అని చెప్పకండి' అని పిసరెంకోగారు చమత్కరించారు. అంతా గొల్లుమని నవ్వడంతో బరువెక్కిన వాతావరణం కొంత తేలికయింది.

మిడతంభుట్లుగారు గుప్తంగా పేంటు జేబులలో దాచిన వీశరాళ్లని బయట పడేశారు. రెండడుగులు వెనక్కివేసి కొమ్మ చివరనున్న మామిడికాయని అందుకోడానికా అన్నట్లు కాళ్లు సాగదీసి ఎగరబోయేరు అమాంతం గాలిలోకి లేచిపోయిన మిడతంభుట్లుని చూసేసరికి తమ కళ్లని తామే నమ్మలేక పోయారు ప్రేక్షకులిద్దరూ. గాలిలోకి తేలిపోవడమేకాదు, చిటారుకొమ్మ చివర దరిదాపు రెండు మూడు నిమిషాలు విశ్రమించకుండా 'నిలబడ' గలిగేరు మిడతంభుట్లు మేష్టారు

ఇటువంటి విశేషమయిన విశేషానికి తార్కికమయిన కారణం ఏమిటా అని చాల పెద్దఎత్తున చర్చ జరిగింది చెట్టు కింద చేరిన త్రిమూర్తుల మధ్య భూమికి ఆకర్షణశక్తి నశించింది అన్నారు ఒకరు. ఆ లెక్కని అందరూ తేలిపోవాలే! ఆ మాటకొస్తే ఆకర్షణశక్తి నశించిన భూగోళం తన గతి తప్పకుండా సూర్యుడి చుట్టూ తిరగలేదే! ఇలాగే ఎన్నోపిల్ల సిద్ధాంతాలు, పిచిక సిద్ధాంతాలు తిరగేసి చూశారు. ఈ జటిలమయిన ప్రశ్నకి సమాధానం వెదకడానికి ఒకపద్ధతిని అవలంబించడానికి అంగీకరించేరు

'ఒక్క మిడతంభుట్లు మేష్టారికే యిటువంటి అనుభవం కలుగుతున్నది గనుక ఆయన భౌతికకాయంలో శారీరకమయిన దోషం ఏదైనా వుండివుండాలి లేదా ఆయన తక్షణ పరిసరాల్లో వున్న గాలిలోనైనా ఏదో దోషం వుండివుండాలి. ఉదాహరణకి ఆ వ్యక్తి చుట్టూవున్న గాలి అకస్మాత్తుగా చిక్కబడిందనుకుందాం.' అప్పుడు ఆ అధిక సాంద్రత పొందిన గాలిలో ఆయన తేలిపోడానికి, అదికూడా ఆ వ్యక్తి యిచ్ఛాయిచ్ఛాలతో నిమిత్తం లేకుండా, సావకాశం వుంటుంది గదా!' అని పిసరెంకోగారు ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించేరు.

'అటువంటప్పుడు మిడతంభుట్లుగారి తక్షణ పరిసరాల్లో వున్న వస్తువులు కూడా యిటువంటి అనుభవాన్నే పొందాలి కదా?' ఎబర్‌హార్ట్‌గారు సందేహాన్ని వెలిబుచ్చేరు.

'థర్మోడైనమిక్స్' రెండవ సూత్రం మీద నేను ఆశ ఎక్కువ పెట్టుకున్నాను ఎంతవరకూ నిజమో మరి!' అని మిడతంభుట్లుగారు బితుకు బితుకు మంటూ గొణిగరు.

అతిథులు యిద్దరూ ప్రోత్సహించగా మిడతంభుట్లుగారు తనకి తోచిన సిద్ధాంతం

# గాలి దోషం

తాన్ని ప్రతిపాదించసాగేరు.

'నిశ్చలంగా వున్న నీటితో నిండిన ఒక గాజు బుడ్డిలో ఒక సిరా చుక్క వేస్తే ఏమిటవుతుంది? కాలచక్రం తిరుగుతూ వున్నకొద్దీ సిరా నీటిలో నెమ్మదిగా కలిసిపోతుంది. వేసినచోట వుండకుండా క్రమం తప్పి చెదిరిపోతుంది. ప్రయత్నం చెయ్యకుండా, శక్తిని వ్యయించకుండా ఆ సిరా చుక్కని నీటిలోనుండి మళ్లా తియ్యలేము. గాజు బుడ్డిలో సిరాయే కాదు, ఈ ప్రపంచంలో ఏదయినా సరే కట్టడి, ఒత్తిడి లేకుండా ఒదిలివేస్తే క్రమత్వం నశించి అక్రమత్వం ప్రజ్వరిస్తుంది. ఉపాధ్యాయుడు అనే బాహ్యమయిన ఒత్తిడిని తీసివేస్తే విద్యార్థులు క్రమ శిక్షణ లేకుండా అల్లరి చెయ్యరూ? యుగాలు గడుస్తూ వున్నకొద్దీ ప్రపంచంలో ధర్మం నశించి అధర్మం ప్రబలటం లేదూ? ఇది ప్రకృతి సిద్ధం. దూరాన్ని కొలవడానికి గజాలు, అడుగులు వాడినట్లే, కాలాన్ని కొలవడానికి గంటలు వాడినట్లే ఈ అక్రమత్వాన్ని కొలవడానికి 'యంతరపి' (ఎంట్రోపీ) అనేమాట వాడతారు. కాలం గడుస్తూ వున్నకొద్దీ అక్రమత్వం పెరుగుతుందన్న విషయాన్ని భౌతిక శాస్త్రవేత్తలు యంతరపి పెరుగుతున్నదని అంటారు.'

అప్పటికే కుతూహలంతో మూగిన ప్రజలలో ఒకడు ఉత్కంఠ భరించలేక మేష్టరిని తొందర పెట్టసాగేడు.

'నిర్జీవ మయిన భౌతిక ప్రపంచంలో యంతరపి పెరగడమనేది ప్రకృతి ధర్మం. యంతరపి తగ్గిందంటే కాలచక్రం వెనక్కి తిరిగినట్టే. ఇది అసంభవ మని మనందరికీ తెలుసు. కాని, చూశారూ, సజీవులలో ఇది సాధ్యం. గజిబిజిగా వున్న అక్రమత్వం నుండి క్రమత్వం సంభవిస్తుంది. మన జన్మ కొండే దీనికి ఉదాహరణ. తల్లి గర్భంలో పెడ్డ దగ్గర నుండీ, తల్లి రక్తమాంసాలు తీసికొని తీసికొని ఒక క్రమమయిన పద్ధతిలో పిండం వృద్ధి పొందుతుంది. ఆకారం లేని రక్తమాంసాలు కల్లిదండ్రుల ఆకారంలోకి మారుతున్నాయి కదా? కాలచక్రాన్ని వెనక్కి తిప్పవలసిన అవసరంలేకుండా యిక్కడ యంతరపి తగ్గడం జరిగింది. ఇది 'థర్మోడైనమిక్స్ రెండవ సూత్రానికి విరుద్ధం'

ఎబర్ హార్ట్ గారికి ఇదేమీ అర్థం కాలేదు. 'మేష్టారూ, మీరు చెప్పేదానికీ, మీ అనుభవానికీ సంబంధం ఏమిటండీ' అని అడిగారు.

'వస్తున్నా! ఈ రెండవ సూత్రం నమ్మ అయినట్లు కనిపించడం యిటువంటి సూక్ష్మమయిన స్థాయిలోనే. భారీఎత్తున రెండవ సూత్రం అక్షరాలా వర్తిస్తుంది. సజీవ కాయంలో క్రమత్వం ఎక్కువ గనుక నున్నా, బాహ్య ప్రపంచంలో క్రమత్వం తగ్గాలి కనుక నున్నా సజీవమయిన కాయానికీ, నిర్జీవమయిన వాతావరణానికి మధ్యనున్న అంచువద్ద విచిత్రమయిన సంఘటనలు జరగవచ్చు. ఉదాహరణకు నా శరీరంలో వున్న పదార్థం ఏష్యం అయిపోయిందనుకుందాము; అంటే ఎముకలు గుల్లబారిపోయి వుండవచ్చు. పదార్థాన్ని నిర్మూలం చెయ్యలేము గనుక ఏష్యం అయిన శారీరక పదార్థం బాహ్య వాతా—వరణంలోకి పోవాలి. అంటే శరీరం చుట్టూ వున్న వాతావరణంలోని గాలిలోకి అధికమయిన పదార్థం చేరిందన్నమాట. అప్పుడు గాలిసాంద్రత పెరిగిందన్నమాటే గదా! బెండు నీటిలో తేలినట్లే, అప్పుడు గరిష్టమయిన సాంద్రత పొందిన గాలిలో నా శరీరంకూడా తేలిపోయి వుంటుంది.'

'మీరు చెప్పిన సిద్ధాంతమే సరి అయితే ఒక్క ఎముకలే ఎందుకు గుల్లబారాలి? రక్తమాంసాలు కూడా ఏష్యం అయిపోవడానికి అవకాశం వుందే! అదెందుకు జరగలేదు?' పిసరెంకోగారు ధర్మసందేహం వెలిబుచ్చేరు.

'కావచ్చు నా శరీరంలో ఎందువల్లనో అర్థాంతరంగా ఈ ప్రక్రియ జరిగి మళ్లీ తిరుగుముఖం పడుతున్నది. పరిస్థితులు సరి అయినవయితే, శరీరం అంతా ఏష్యం అయిపోడానికి ఆస్కారం లేకపోలేదు.' మిడఇంఘుట్సు గారు సమాధానం చెప్పేరు.

'ఇటువంటిది చరిత్రలో యింతకు ముందెప్పుడూ ఈ ప్రపంచంలో జరగ

[illegible] అతీంద్రియాన్ని తేల్చడం కష్టం' అమెరికన్ ప్రొఫెసర్ పెదవి విరిచేశారు.

'లేకేమి! శంకరాచార్యులవారు యిటువంటి విచిత్రాలెన్నో చేసి చూపించేరని మా పురాణాలు ఘోషిస్తున్నాయి. గాలిలో తేలడం, ఒకచోట అదృశ్యం అయి మరొకచోట ప్రత్యక్షమవడం, పరకాయ ప్రవేశం యిలాంటి వెన్నో!'

'ఇది ఇప్పటితో తేలే విషయం కాదు అప్పుడే వేళకూడా నిశిరాత్రి దాటింది రేపు ఈ విషయం కూలంకషంగా చర్చిద్దాం' అని అంతా ఆ రాత్రికి విరమించేరు.

* * *

సిలోన్ రేడియోలో లలిత సంగీతం నేపథ్యగానాన్ని సమకూరుస్తూ వుంటే 'ఏమండీ! ఏమండీ! ఇంకా లేవరేం? మద్దినాళ కావస్తూ వుంటేను' అన్న రాధ కంఠస్వరం మేలుకొలుపులా వినిపించింది. చింత నిప్పుల్లాంటి కళ్లతో బద్ధకంగా ఒళ్ళు విరిచేరు మిడతంభొట్లు మేష్టారు.

'ఏమిటోనండీ! యంత్రం, యంత్రం అని ఒకటే కలవరింతలు. భయంవేసి అవధానిగారిని పిలిపించేను'

'ఏమీ లేదయ్యా! ఆంజనేయస్వామి కోవెలలో రాత్రిల్లా ఈ యంత్రంమీద జపం చేశాను. ఇది మెళ్లో వేసికున్నావంటే అన్నీ సర్దుకుంటాయి. అంతా ఆ వాయుపుత్రుని మహిమ! నేను జపం చేస్తూ వుండగానే అశరీర రూపంలో నీ దగ్గరకువచ్చి నీచేత 'యంత్రం' అనే మాట పలికించేడు. రాధమ్మా ప్రమాదం గడిచిపోయింది. మరి నే వెళ్లివస్తాను'

రాధ, అవధాని చేస్తున్న కుట్రనుండి బయట పడడానికి మార్గాంతరం లేక వూపిరి బరువుగ పీల్చి, బరువైన తన భౌతిక కాయాన్ని గ్రంథాలయానికి చేరవేశారు మిడతంభొట్లు మేష్టారు. ●




# వైద్యులూ — వారి తెగ(గు)లూ

అమెరికాలో వైద్య వృత్తి చాలా కష్టతరం. ఏ క్షణంలో నైనా రోగులు వైద్యులకు దావా నోటీసులు ఇవ్వవచ్చును. ఇవి ముఖ్యంగా శస్త్ర చికిత్సలో.

ఆ దేశంలో నేను చూసిన, పని చేసిన వైద్యులలో ఈ తెగలు నాకు కనిపించారు.

కోపిష్టి:—ఈయనకు ముక్కు మీదే కోపం. రోగి ఏది చెప్పినా మండి పడతాడు. (డాలర్లు మాస్తే చల్లార్తాడు) ఒకమారు ఈయన ఉదరం ఆపరేషన్ చేస్తున్నప్పుడు ఇన్సిషన్ చాలా లోతుగా యిచ్చేసాడు. (వీరిమీద కోపమో మరి) కత్తి లివర్‌ను రెండు అంగుళాల లోతులో ముద్దు పెట్టుకుంది. అసిస్టెంట్ 'సార్! లివర్ తెగింది' అని వినయంగా చెప్పాడు. 'తెగిందని నాకు తెలుసు. నువ్వు నాకు చెప్పనక్కరలేదు' అని ఈయన అరిచాడు.

ఆపరేషన్ థియేటర్‌లో ఏ ఆయుధం పని చేయకపోయినా ఈయనకు చిర్రెత్తుకు పోతుంది. కత్తులు, కత్తెరలు ఏ మాత్రం కొయ్యకపోయినా మరుక్షణం అవి గాలిలో ఎగురుతుంటాయి. చాల రోగులను కొట్టడం కూడా వీరికి కద్దు.

వీరు రోగులను వారి పేరుతో వ్యవహరించరు. వీరి పేషంట్ల పేర్లు యిలా గుంటాయి. అపెండిక్స్, పెప్టిక్ అల్సరు, ఫ్రాక్చర్. వారిని వీరు పరీక్ష చేస్తున్నప్పుడు కూడా వీరు యిలాగే వ్యవహరిస్తారు.

మొండిమనిషి:—వీరికి తను ముందు అనుకొన్న రోగ నిర్ణయం సరి కాకపోతే చిర్రెత్తుకోపోతుంది. ఒకమారు వీరు తను అనుకొన్న అల్సర్ ఎక్స్‌రేలో మొదటిమారు కనిపించలేదని నాలుగుమార్లు బేరియమ్ ఎనిమా చేసారు. అల్సర్ కనిపించలేదు కాని, రోగి నాలుగు నెలలు మలబద్ధకంతో బాధపడ్డాడు!

అజ్ఞాని:—వీరి వైద్యపరిజ్ఞానం చాలా తక్కువ. తోటి వైద్యులతో రోగాలను గురించి మాట్లాడుతున్నప్పుడు చాలా గంభీరంగా, గుంభనంగా ఉంటారు. చాల తక్కువ మాట్లాడుతారు? తనకు ఏవన్నా సందేహం వచ్చినప్పుడు తోటి వైద్యులను, వైద్య విద్యార్థులను ప్రశ్నల రూపంగా అడిగి ఉచిత సలహాలు పొంది 'నిన్ను పరీక్షించడానికి అడిగాను. ఫరవాలేదు, మంచిలోకి వస్తావు' అని వారికి ప్రోత్సాహమిస్తున్నట్లు మాట్లాడుతారు.

లౌక్యుడు:—వీరికి వైద్య పరిజ్ఞానం చాల ఎక్కువ. కాని రోగులతో చాలా లౌక్యంగా మాట్లాడుతారు. వారి మాటలు యిలా ఉంటాయి. 'నీ ట్యూమర్ అంతా తీసివెయ్యడం చాల కష్టం. వీలయినంత వరకు ప్రయత్నిస్తాను, ఆపైన నీ అదృష్టం.' మరునటిరోజు తన వైద్యుడు ట్యూమర్ అంతా తీసివెయ్యగలిగారని విన్న రోగి సంతోషం వర్ణనాతీతం.

చమత్కారి:—ఈయన తనలో హాస్యరసం ఉట్టిపడుతూందనుకొంటాడు. రోగుల పరిస్థితి గమనించడు మరి. ఒకమారు ప్రసవవేదన పడుతున్న ఒక రోగితో 'నీకు కవలపిల్లలయితే బాగ ఉంటుంది కదూ!' అని పగలబడి నవ్వుతూ అన్నాడు. పాపం అసలే బాధపడుతున్న ఆవిడ మొఖం భయంతో మరీ పాలిపోయేది. మరోమారు ఈ మహానుభావుడే ప్రోస్టేట్ ఆపరేషన్ చేయించుకోబోతున్న ఒక రోగితో యిలా అన్నాడు. 'ప్రోస్టేట్ గ్లాండ్ ఆపరేషన్ చేయించుకొన్న తర్వాత లైంగిక వాంఛ

పోతుంది. ' అది మళ్ళీ పొందడానికి కొందరు పడే తిప్పలు చూడడానికి ఒకే సరదాగా ఉంటాయి.' అసలే సిగ్గు పడుతున్న ఆ రోగి మరి కుచించుకొని పోయాడు

డబ్బాలరాయుడు :— ఈయన గొరంతని కొండంతలు చేస్తాడు. తను చేసిన చిన్న ఆపరేషన్ ఐనా చాలా కష్టమైన కేస్ అని, తను చాలా నేర్పుగా చెయ్యబట్టి రోగి బ్రతికాడని చెప్తారు వీరు. 'ఆ కేస్ నేను కాబట్టి చెయ్యగలిగను. ఎంత బ్లీడింగో మరి చెప్పలేను. కాని యిది నాకు మామూలే.' అని సెలవిస్తారు. ఈ (సెల్ఫ్‌డబ్బా) డాక్టర్.

విరాగి :— వీరు రోగికి ఏది జరిగినా చాలా వైరాగ్యతత్వంతో వ్యవహరిస్తారు. అర్ధరాత్రి ఏదైనా అవాంతరం వచ్చి పిలిస్తే వస్తానని చెప్పి పక్క దిగరు. తాపీగా మరసటిరోజు వచ్చి, రోగి 'పై అంతస్తుకు'కు వెళ్ళాడని తెలుస్తే, 'ఆ బతకాలని రాసి ఉంటే, నేను రాక పోయినా బతికేవాడు!' అని నిట్టూర్పు విడుస్తారు. కానీ ఈ వైరాగ్య భావం, తన వారికి ఏదైనా సంభవించి నప్పుడు ఎక్కడికి పోతుందో మరి!

విమర్శకుడు :— 'మిమ్మల్ని అంతకు ముందు చూసి వైద్యంచేసిన వారికి అసలు ఏమీ తెలిసినట్లు లేదు. మిమ్మల్ని ఒక ప్రయోగ జంతువు (గినీపిగ్) మాదిరి ఉపయోగించు కొన్నారు' యిలా ఉంటాయి వీరిమాటలు. కాని వచ్చే సంవత్సరం అదే రోగి వేరే వైద్యునితో తనను గురించి యిలా మాట్లాడుతాడని వీరు ఆలోచించరు.

అసలు యిలాంటి విమర్శలే అమెరికా లోని 60% దావాలకి కారణం. వీరి మాటలు నమ్మి రోగులు తమ గత వైద్యులను కోర్టుకీడుస్తారు.

ఈ వ్యాసం వైద్యప్రపంచంలో కొంత మార్పునైనా తెస్తుందని ఆశిస్తూ, ఆంధ్ర పాఠకలోకానికి 12,000 మైళ్ల నుంచి శుభాకాంక్షలు తెల్పుతూ.

భవదీయుడు,

జూలూరు పాండురంగ విఠల్ ●

# వారఫలం

## 17-7-1970 శుక్రవారం మొదలు 23-7-1970 గురువారం వరకు

**మేషం:** వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా బాగా ఉంటుంది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సాహిత్యకళారంగాలలో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

**వృషభం:** కొన్ని వ్యవహారాలలో అనవసరమైన శ్రమకు గురికాగలరు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలలో చికాకులు యేర్పడతాయి. వినోద కాలక్షేపాలలో పాల్గొంటారు.

**మిథునం:** అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో నమ్మినవారివల్ల యిబ్బందులకు గురికాగలరు. ఆందోళన కలుగుతుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు ఆరోగ్యం బాగా ఉండదు. ప్రయాణాలోచనలు చేస్తారు.

**కర్కాటకం:** ఏ వ్యవహారాల్లోను యితరులమీద ఆధారపడడం తగదు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను వ్యతిరేకత యేర్పడుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

**సింహం:** వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సాటివారితో వాదప్రతివాదాలు తగవు. రాజకీయ వ్యవహారాలలో చికాకులు యేర్పడతాయి. వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. అధిక వ్యయం జరుగుతుంది.

**కన్య:** మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాలు లభిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు—దైవకార్యాలు నెరవేరతాయి. సంతానానికి సౌఖ్యంతోపాటు లభిస్తాయి.

**తుల:** వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. అనుకూల వార్తను వింటారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. విద్యావైజ్ఞానిక రంగాలలో ఖ్యాతి లభిస్తుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు.

**వృశ్చికం:** భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాఫల్యం చేయగలరు. ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. వినోదకాలక్షేపాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలలో అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాలలో ఖ్యాతి లభిస్తుంది.

**మకరం:** కొన్ని వ్యవహారాలలో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ప్రయాణాలలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.


**కుంభం:** వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మటం తగదు. వారంఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రులను కలుసుకొంటారు.

**మీనం:** అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో మీరు శ్రమపడినా, ప్రయోజనం ఉండదు.


స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. బంధువులకు సహాయం చేస్తారు.

—మహేష్


మొగుడూ పెళ్లాం
Jayadev
ఈ పచ్చడి మీ
తలకాయలా వుంది
బాపు
ఇంకా ఉతక వలసి
నవి చాలావున్నాయ్!
త్వరగా కానీండి!!
ఏమండోయ్! పక్కింటి పిన్నిగారికి
ఒంట్లో బాగా లేదట -
వాళ్ల గిన్నెలు కూడా కాస్త
తోమి పెడుదురూ!!
నన్ను కాసేపు విశ్రాంతిగా కూచో
నివ్వకుండా ఎందుకలా పిల్లల్ని
ఏడిపిస్తారూ??
ఈయనకి నిజంగా రోగమొచ్చిందా—
లేక మీ ఇద్దరూ కలిసి నాటకమాడుతున్నారా??
నన్నొదిలి పోయావా నా దేముడో
నా బంగారు
కొండా......

గొలుసునవల

# అపరాజిత



నాయుని కృష్ణకుమారి

**జరిగినకథ**

మధు మాధవిని ప్రేమించాడు. మాధవిని రాజారావు పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాడని తెలుసుకుని మధు కృంగిపోయాడు. రాధకి మధుకి గల సంబంధాన్ని తెలుసుకుని మాధవి ఆశ్చర్యచకితురాలవుతుంది. రాధ రాసిన ఉత్తరంలో ఆమె మనస్తత్వం పూర్తిగా అర్థమైపోయింది రాధ గర్భవతి. తల్లి కాబోతున్నానన్న భయం ఆమెకి లేదు. ఉద్యోగాన్వేషణలో హైదరాబాదు చేరుకున్నది. టీచరుగా ఉద్యోగం సంపాదించుకున్నది. మాధవి రాజారావుని కలుసుకోవడం తటస్థించింది. రాధ కథనంతా ఏకరువు పెట్టింది. రాజారావు మాధవిని తనతో వచ్చెయ్యమన్నాడు. మాధవి అతనికి సంతృప్తి కలిగించే సమాధానం ఇవ్వలేకపోయింది.

## 20

కథ నడిచే తీరు బాగుంటుంది. అంతా పాత్రలమధ్య సంభాషణలుగానే కథను పొదిగి నడపడంవల్ల రచన పాఠకుడి ముక్కుకు తాడుపోసి చరచరా ముందుకు లాక్కుపోయే విధంగా ఉంది. శైలి, భాష బాగుంది. మధు తన్మయంగా చదవసాగాడు.

ఒకచోట ఒకపాత్ర బహుశా రచయిత్రి దృష్టిలో అసలు హీరోయిన్ అంటోంది, 'చూడు శ్రీధర్! నన్ను నువ్వు మర్చిపోమన్నా పోలేవు. ఇప్పుడు నాపట్ల నీ ప్రవర్తన నీమీద పెద్ద బాధ్యతనే మోపుతోంది. ఆ లక్ష్మితోపాటు ఈ సుందరికి కూడా ఇక నీహృదయంలో స్థానం ఇవ్వక తప్పదు!'

మధు మనస్సు చళ్లున కొరడాతో కొట్టినట్లయింది. ఎవరు? ఎవరీ రాధికా రాణి! తన రాధ కాదుకదా! ఎన్నాళ్లకిందటి మాటలివి! తమ జీవితంలో తానూ రాధా పాత్రలుగా మారి చెప్పుకున్న డైలాగులు కథల్లో కెక్కించే అవకాశం రాధకు తప్ప మరెవరికుంది!'— ఇక నొక్కక్షణం మధు మనస్సు స్థిరంగా ఉండలేకపోయింది. అక్కడున్న ఫైల్సన్నీ వెతుక్కుని మొత్తం కథంతా చదివాడు. ఆ శ్రీధర్ తనే. రాధ రాసిన కథే ఇది. కాబట్టి శ్రీధర్ లక్ష్మిమీద ప్రేమను సుందరిమీదికి మళ్లించుకున్నాడు చివరకు ఆవిడ లేందే బ్రతకలేననే స్థితికి వచ్చాడు. సుందరిని పెళ్లిచేసుకున్నాడు. కథ చివర లక్ష్మి చచ్చిపోయింది. అనాలోచితంగా మధు మనస్సు వికలమైనట్లయిపోయింది— 'ఒద్దు! మాధవి చచ్చిపోదు. చచ్చిపోకూడదు. నలుగురికి నీడనిస్తూ పదిమందిని సేదదీర్చే పచ్చని చెట్టులాంటి మాధవి జీవితం మోడుబారి పోకూడదు: స్వార్థత్యాగంతో కలకలలాడుతూ పదికాలాలపాటు పచ్చగా బ్రతకాలి' అనుకున్నాడు మనస్ఫూర్తిగా.

తర్వాత సుందర శర్మను కలుసుకున్నప్పుడు ఉత్కంఠను ఆపుకోలేకపోయాడు మధు. 'రాధికారాణి ఎవరండీ? మీకు తెలుసా?'

'ఓ! ప్రఖ్యాత రచయిత లేవయ్యా. ఆవిడ రచనలంటే పడిచస్తారు జనం. తర తరాలుగా పురుషుల ఇనపహస్తాలలో స్త్రీ జాతి నలిగి నశించి పోతున్నదట కదూ! అందుకని వాళ్ల ఉద్ధరణకి కంకణం కట్టుకుంది. మొగుళ్లకెదురు తిరగమనీ, వాళ్లకు లొంగి అడుగులకు మడుగులొత్తద్దనీ చెప్తుంది.' కసిగా అన్నాడు సుందరశర్మ.

'బలేవారండీ మీరు! ఈ జరుగుతున్న నవలలో ఆ ధోరణేం లేదే!'

'ఇదా! ఇందులో మరో సొంత ధోరణి ఉంది. గమనించావో లేదో ఇందులో! హీరోయిన్ ప్రేమించినవాణ్ణి ఒద్దనుకుని బావతో లేచిపోవాలని చూస్తుంది. మరో హీరోయిన్ జబర్దస్తీగా పెళ్లి కాకుండానే పిల్లణ్ణి కంటుంది. హీరోకే అనుకో! పైపెచ్చు అలా అనడం తప్పు కాదని ఆవేశంగా వాదిస్తుంది— ఉత్త ఆడరచన్లు. పైగా సంఘం దాని నియమాలూ, అన్నీ స్త్రీని నాశనం చెయ్యడానికి పురుషులు సృష్టించారని గోల పెడతారు.'

'అయితే ఇటువంటివి జీవితంలో జరగవంటారా?' 'జరిగితే మాత్రం కథలు రాసుకోవాలేమిటి? ఆడవాళ్లు తమ స్థానం ఎరిగి ఉన్నదానికంటే తప్పిపడకూడదు కాబోలు! ఆఫీసుల్లో వాళ్లే, చదువుల్లో వాళ్లే, చివరకు పత్రికల్లో కూడా వాళ్లేనాయె— మా ఖర్మ ఎలా కాలిందంటే, ఏ ప్రఖ్యాత రచయిత్రి రచన లేకపోతే పేపర్లు చెల్లకుండా తిరిగి వచ్చేస్తాయ్—'

— మధు నవ్వుతున్నాడు. 'అందుకే కాబోలు

మహానుభావుడు ఆడపేర్లు కూడా పెట్టుకుని పత్రిక నింపుకుంటుంటాడు. పురాణ కాలంలో పురుషద్వేషు ల్నెరుగుదుము గాని ఈ కాలాని కితగాడు స్త్రీద్వేషిగా వెలుస్తున్నాడు' అనుకున్నాడు. అంతతో ఊరుకోకుండా,

'మీకు భావ విప్లవాన్ని సూచిస్తూ మరుగునున్న సత్యాల్ని వెలుగులోకి తెచ్చే ఈ ఆడ రచయిత్రులు ఇష్టంగా ఉన్నట్లు లేదు. అవున్లెండి ఎవరైనా, మనం చేస్తున్న అన్యాయాల్ని, అవెంత వికృతంగా ఉంటున్నాయో, విపులంగా చూపిస్తే సహించగలమా? మీరేకాదు నేనూ సహించలేననిపిస్తుంది. కాని అవి నిజాలు. దాగమంటే దాగవు. మేలుకుంటున్న స్త్రీశక్తి వాటినింకే మాత్రమూ సహించకుండా బట్టబయలు చేయడానికే నిశ్చయించుకున్నట్లుంది. అందుకే వాటికి జనాదరణ ఎంత ఉందో మీకు తెలుస్తూనే ఉన్నది కదా!'— అన్నాడు మధు. సుందరశర్మ, ఏమిటి పిడి ధోరణి అన్నట్లుగా మిర్రి మిర్రి చూచాడు. మళ్లీ మధే అందుకుని, 'ఇంతకూ అసలు సంగతి వదిలి దూరంగా వచ్చేశాం. ఎవరీ రాధికారాణి?' అని అడిగాడు.

'ఈ ఊరే! రెస్క్యూ హోంలో టీచరుపని చేస్తోందట. ఇంటర్వ్యూ ఏమన్నా చెయ్యదలచుకున్నావా? ఆఫీసు ఫైల్లో అడ్రసుంది, వాళ్లింటికి వెళ్లు' అన్నాడు శర్మ.

మధు, శర్మ ముఖంకేసి చూస్తూ ఊహాడా. అనాసక్తంగా, 'నిజమే ఓ పెద్ద ఇంటర్వ్యూ జరపవలసిందే. ఇవ్వాళే వెళ్లి చూస్తాను.' అని లేచి వచ్చేశాడు.

అడ్రసు చేతపట్టి ఇల్లు కనుక్కునేటప్పటికి బ్రహ్మప్రళయమైపోయింది. సాయంత్రం నాలుగ్గంటలకు బయలుదేరిన మనిషి చీకటి పడుతుండగ గమ్యం చేరుకున్నాడు. ఇల్లు చిన్నది. ఇంటికి ముందు వెల్లా కొద్దిగా ఉంది. అందులో రంగకాల పువ్వులు, పొడుగ్గా కాడల చివర, విడిగి మధురంగా నవ్వుతూ వచ్చే వాళ్ల నాహ్వానిస్తున్నయ్. జంకు జంకుగా తడిక తోసుకుని, ఇంటి ఆవరణలో ప్రవేశించాడు మధు. గుమ్మంలో పండంటి పిల్లవాణ్ణి ఒడ్డాల్లో ఉంచుకుని ఓ ముసలమ్మ కూచుని ఉంది. వనమనిషిలా ఉన్న



దాని వాలకం చూచి ఇది 'రాధికారాణిగా రిల్లేనా' అన్నాడు.

'మా అమ్మగారిపేరు రాధమ్మగారు' అన్నది అవ్వ...

'హోమ్‌లో టీచరుపని చేస్తారు గదూ మి అమ్మగారు! వారున్నారా?' అని అడిగాడు.

'లేరు అయమ్మ ఇంకా హోమ్‌నుంచి రాలేదు.' అని మధు కదలకపోయేసరికి,

'కుర్చీ తెస్తానుండండి బాబూ'అంటూ పిల్లవాడితొసహా లోపలికెళ్ళింది అవ్వ.

ఈ పిల్లవాడెవరు?—ఒక్కసారిగా గుండె గొంతుకలో కొట్టుకున్నట్లయింది. రాధికారాణి కథలో సుందరి అవివాహిత మాత. ఆ అంశంకూడా కల్పితం కాదా? అంటే, తను...తను — తండ్రి అయ్యాడన్నమాట! ఎంత చిత్రం? పెద్దవాళ్ల తతంగాలు లేకుండా పెళ్లికర్మలు లేకుండా తనకే ఇంతవరకూ తెలియకుండా ఒక్కక్షణంలో తను తండ్రినయ్యానన్న ఆ ఎఱుక ఎంత గిలిగింతలు పెడుతోంది?

'అవ్వా!' అని కేకవేశాడు.

అవ్వ చేతుల్లో పిల్లవాడితోటి వచ్చింది. మధు అదాటుగాలేచి పిల్లవాడిదగ్గరకు చేరి పాలబుగ్గలమీద చేయివేసి నిమిరాడు. ఎంత మధురమైన, మృదుస్పర్శ! వాడి కళ్లల్లో కళ్ళుగుచ్చి వాడు తనవాడే అని చెప్పుకోడానికి ఆధారాలు వెదికాడు. మనసంతా గాలిలో తేలిపోతూ ఉంది. ముఖం అనిర్వచనీయమైన తృప్తితో వెలిగిపోతూ ఉంది. బయట అడుగుల చప్పుడు కూడా లెక్కపెట్టకుండా తన్మయంగా అలా చూస్తూ ఉండిపోయాడు.

ఆ తన్మయత్వంలోనుంచి పిల్లగాలిలా మెల్లిగా వో మంద మధురధ్వని అతణ్ణి బాహ్యప్రపంచంలోకి తెచ్చి విడిచింది.

'బాబును ఆయనకిచ్చేసి నువ్వు రెండు కప్పులు కాఫీ పట్రా అవ్వా!'—

కొత్తగా వచ్చిన ఎవరో వో మనిషికి పిల్లవాణ్ణి అందివ్వడ మేమిటో, అమ్మగారి గొంతు అంత బరువుగా ఉండడ మేమిటో, ఏదీ అర్థంకాక అయోమయంగా బాబును మధు చేతుల్లో ఉంచేసి అవ్వ లోపలికి వెళ్ళిపోయింది.

'తీసుకోండి! ఇది మీ సొత్తే! ఇప్పటికి మీకే అప్పగించగల శుభఘడియ వచ్చింది.' అన్నది రాధ. ఆవిడ గొంతు ఆనందమో, ఆవేశమో తెలీని తన్మయస్థితివల్ల స్వల్పంగా ఒణుకుతుండడం మధు గమనించాడు. రాధముఖం ప్రఫుల్ల కమలంలా స్వచ్ఛంగా, వికాసంతో వెలిగిపోతోంది. ఈ రాధ తన్ను పరిపూర్ణంగా ప్రేమించి తన్ను తాను సమర్పించుకున్న రాధే, ఏవిధమైన మార్పూ పొందకుండా తనకోసం వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్న రాధ! తన ప్రేమఫలాన్ని పండించి పసిపాప రూపంలో చేతుల్లో ఉంచగలిగిన రాధ! తన రాధ! ఒక్కమాటైనా ఆడనీయకుండా ఆవేశం కంఠగతమై మధును ఉక్కిరిబిక్కిరి చేసింది. పిల్లవాడున్న సందిలి కొంచెంగా ఒణుకుతుండగా, రెండో చేతో దగ్గరగా నిలబడ్డ రాధను మరీ దగ్గరగా పొదువుకున్నాడు. ఆ స్పర్శ రాధకెన్నో అర్థాలు విప్పి చెప్పింది. ఈ మధు ఇక నీవాడేనని నిర్ధారించింది. ఆనంద పారవశ్యంచేత చెమ్మగిల్లిన రాధ కళ్లల్లో కోటి స్వర్గాలు విరిసి నర్తించాయి.

* * *

ఆవేళ మాధవికి పోస్టులో వచ్చిన మూడుత్తరాలూ, ఆవిడకు మూడు జీవితకాలాలపాటు సంచలనం కలిగించే వార్తలు తెచ్చాయి. అందులో ఒకటి రిజిష్టరు చేసిన ఉత్తరం. అందులో రాజారావు తన వీలునామా పంపించాడు. స్వయంకృషిచేత తాను సంపాదించిన ఆస్తి అంతా మరదలు మాధవికి చెందేటట్లు రాశాడు. శకుంతలను పెంచి పెద్దచేసి దాని జీవితాన్ని తీర్చిదిద్దే బాధ్యతకూడా ఆస్తితోపాటే అప్పగించాడు. అందులో వో ఉత్తరం కూడా ఉంది.

'మాధవీ!

నిన్ను పొందలేని ఈ జీవితానికి అర్థం కనపడడం లేదు. మనస్సంతా నీవై వెలిగే నేను, నిన్ను మర్చిపోవడమనేది సాధ్యం కాదని ఇన్నాళ్ల అనుభవం తర్వాత గ్రహించాను. నీ అక్కకూతుర్ని పెంచే బాధ్యత నీదే. తనకిచ్చిన మాటకోసం జీవితంలో పెద్ద త్యాగానికికూడా ముందుకు తూగి నిలిచినదానివి, శకుంతల పెంపకపు బాధ్యతను నీవు చిరునవ్వుతో స్వీకరించగలవని నాకు తెలుసు. ఆ నమ్మకం ఉండబట్టే దాన్ని నీ దగ్గర వదలి వచ్చేశాను.

శాంతిలేని ఈ మనస్సుతో మనుషుల మధ్య బ్రతకలేను మాధవీ! కృత్రిమపు బ్రతుకు ఈడ్వలేను. ప్రకృతిలో ఉన్న సౌందర్యాన్ని అన్వేషిస్తూ వెళ్లిపోతున్నాను. ఎక్కడికి వెళ్తానో ఎప్పుడు వస్తానో చెప్పలేను. అసలు రానేమో కూడా. కాని నీకు మాట ఇచ్చి వెళ్తున్నాను. నేను ఆత్మహత్యమాత్రం చేసుకోను.

నీ బావ

రాజారావు.'

ఈ ఉత్తరం అశనిపాతంలాగే తాకింది మాధవికి. చిత్రమైన మనిషి! తాను కోరి చేయి అందించబోయినప్పుడు అభిమానపడి అందుకోలేక పోయాడు. ఇప్పుడు!— నిజంగా అంతగా ప్రేమిస్తున్నాడా బావ తన్ను! అయనంటే తనకు అంతులేని గౌరవం! ఒక సజ్జనుణ్ణి చూచినప్పుడు కలిగే వెన్నెలలాంటి చల్లదనం మనస్సుకు! అటువంటివాణ్ణి కూడా సుఖపెట్టలేక పోవడం అటుంచి, పైపెచ్చు అశాంతికి కారణమైంది తను. తన జాతకం అలాంటిది కాబోలు!'

రెండో ఉత్తరం రాధ రాసింది. మధు తన్నెలా స్వీకరించిందీ, తానెంత ఆనందంగా ఉన్నదీ వివరించింది. అందులో, ఆ ఉత్తరమంతా గుప్తంగా తనమీద సానుభూతిలాటి భావమేదో పూసల్లో దారంలా కనపడకుండా దాగుకొని ఉండడం గమనించక పోలేదు మాధవి. అది చదవగానే తనకు కలగవలసినంత ఆనందం కలగలేదన్న సత్యం మాధవి మనస్సుకు ముల్లులా గుచ్చుకుంది. అన్నాళ్లూ రాధ జీవితానికో స్థిరత్వం కలిగితీరాలని ఆక్రోశించిన హృదయానికీ వికారమేమిటి? ఈర్ష్య అంటే ఇదేనా? తన జీవితం ఒక గమ్యం లేకుండా నాశనమైపోతుంటే, తన చెల్లెలు స్థిరంగా సంసారం చేసుకుంటున్నదన్న అసూయా దీనికి కారణం? లేక తను ప్రేమించిన మనిషి మరో వ్యక్తికి ఎటువంటి ప్రతిఘటనా లేకుండా సొంతమై పోయాడన్న గుండెమంటా ఇది? ఒకవేళ మధు రాధను కాదని తన్ను కోరితే అతని మొహమైనా చూడడాని కిష్ట

గించేదా తను! అతణ్ణి భరించగలిగేదా? తనకేం కావాలో అనికే తెలియడంలేదు. జరగకూడనిదేదో జరిగిపోయింది తర్వాత, ఇప్పుడు కథ ఎలా ముగిసినా తనకు సుఖం లేదు— తనకీ జీవితంలో ఎప్పుడూ సుఖం లేదు. తనది దగ్ధ హృదయం!

మూడో ఉత్తరం యూనివర్సిటీవారు పంపించింది. ఎప్పుడో తాను చేసిన ప్రయత్నాల ఫలితంగా విదేశాలకు ఆహ్వానం వచ్చింది. ఈ ఉత్తరం మండుతున్న తన గుండెలమీద పన్నీరు చిలకరించింది. కారు చీకట్లో, ఒక్కక్షణం మెరిసే నిశిచే మెరుపైనా అది ఎంతగా వాంఛనీయమైంది! ఈ మనుషుల మధ్యనుండి తా నెరగని మనుషుల మధ్యకు, తాను చూడని లోకాలలోకి పారిపోవాలి. బావ ఒకవిధంగా పారిపోతే తాను మరోవిధంగా ఈ చిత్రవధను తప్పించుకుంటుంది. ఒక కొత్త జీవితం. జీవితానికో అర్థం ఇకముందైనా తనకు లభ్యం కొవచ్చునేమో చూడాలి! శాంతంగా నిర్వేదంగా నూరేళ్ళపంట అయిన తన జీవితాన్ని సార్థకం చేసుకోవాలి? పరిస్థితులు సంఘర్షణ తన్ను చిత్తు చేయాలని చూస్తున్నా తాను ఓడిపో కూడదు. ఈ నిర్విరామ జీవన సమరంలో తాను అపరాజితగా వెలగాలి. వరంలాంటి ఈ జీవితాన్ని విచారాలమధ్య, ఫలించని మమతలమధ్య, మసిచేసుకో కూడదు!— ఈ నిర్ణయంతో కొద్దిగా శాంతించింది మాధవి. పెద్దమ్మను రాధ దగ్గరికి పంపించేస్తాను. శకుంతలను నాతోనే తీసుకు వెళ్ళడానికి ఏమన్నా వీలుంటుందేమో కనుక్కుంటాను—అనుకుంది.

ఆ రాత్రంతా మాధవికి కంటిమీద కునుకు లేదు. భవిష్యత్తులోకి తొంగి చూస్తూ కూడా గతాన్ని నెమరు వేసుకోకుండా ఉండలేక పోవడం మనుషుల్లో కనిపించే బలహీనత. గతంలో ఎక్కడ చూసినా మధు కనిపించసాగాడు. లవేదో సినిమాలో ప్రతిచోటా రాధకు శ్రీకృష్ణుడే కనిపించినట్లు! మధును తనింకా ప్రేమిస్తూనే ఉందా? తన్ను కాదని, తో పడుచు వెంట తగిలిన అతి సామాన్యుడైన ఆ మగవాడికోసం తన మనస్సు ఆక్రోశిస్తూ ఉందా? ఆ మాత్రం మగవాడు తనకు దొరకడనేనా ఈ అశాంతి? ఇదేనా ప్రేమ! కాదు!— ప్రేమ అనే ఈ పదం వెనక గూడు కట్టుకున్న బలహీనత స్త్రీ జాతికి అందులో నా భారత స్త్రీ జాతికి ఒక్కనాటికీ అర్థం కాదు. మాధవి మనస్సు అసహనంతోటీ, అర్థం లేని కోపంతోటీ మండిపోసాగింది.

తనకు మధుమీద కాదు ప్రేమ! అతని మీదకంటే, తన జీవితంలో మరోమనిషికి స్థానం లేదనుకోవడం మీద ప్రేమ! పురాణగాథల్లోని సీత, అనసూయ దమయంతి సుమతి వంటి స్త్రీలయొక్క శీల గరిమమీద మోజువల్ల పెరిగిన ఇష్టం ఇది. ఇది ప్రేమకాదు!—

ఆలోచనల్తో అలిసిపోతోంది మాధవి. సన్నని జలతారు వలువ, ముసుగు వేసినట్లుగా, మాధవి మనోగత చైతన్యం మీదికి నిద్ర జారుతోంది. అయినా ఆ నిద్రకు లొంగిపోవడంకూడా ఇష్టం లేదులా ఉంది తనకు! ముడిసిన రెక్కల్ని టపటపా విదిలించుకుని నీటిమీద కొంత దూరం పయనించే, నీటి పులుగులా, నిద్రను విదుల్చుకుని మళ్ళీ ఆలోచనల్ని ఆహ్వానించ సాగింది.

'పోని! ఆ యిష్టాన్ని పోగొట్టుకోవడమెందుకు? మధును గురించి ఆలోచించినప్పుడు మనస్సు బాధతో మండిపోతుంది నిజమే. కాని ఆ బాధలోనే మళ్ళీ ఏదో స్మశానశాంతి. ఒక రకపు వెగటు' కలిగించే ఇష్టం. అదీ లేకపోతే తను బ్రతకలేదు.


ఏం చేస్తుంటాడూ మధు! అనుకోకుండా తనభార్యగా మారి తన జీవితంలో కష్టసుఖాల్ని సమానంగా పంచుకోడానికి సిద్ధమైన రాధను అలరిస్తున్నాడు కాబోలు!

తన ఆలోచనలకి తానే నవ్వుకుంది. కట్టుకున్న భార్యతో కాపరం చేసుకునే వాడిని గురించి తనకీ ఆరాటమెందుకు?

ఇంతలో పక్కలో ఉన్న శకుంతల ఒత్తిగిలి మెత్తని తామర కాడలాంటి చేతిని మాధవి మెడచుట్టూ వేసింది. ఆ స్పర్శకు మాధవి ఉలిక్కి పడ్డది. ఒక్కక్షణంలో సగం నేవట్లో, మనస్సులో గూడుకట్టుకున్న బాధంతా దుఃఖమై గుండె లోపలి నుండి పైకి ఎగదట్టడం మొదలు పెట్టింది.

'ఇది మధు చెయ్యికాదు. ఆ కృతఘ్నుడి చెయ్యి కానేకాదు!' అని ఆక్రోశిస్తున్న హృదయాన్ని నిర్దాక్షిణ్యంగా అదిమిపెట్టి, తన్ను కరుచుకుని నిద్రపోతున్న శకుంతల ముఖానికి ముఖం మోటించి, నీళ్ళునిండిన కళ్ళను గట్టిగా మూసుకుంది మాధవి!'

(అయిపోయింది)



# ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

## నడివీధిలో హత్య

శోలింఘుర్‌కు చెందిన రాజాపేటలో వెంకటేశన్ అనే అతని భార్య అదే వూరుకు చెందిన కిట్టుకాన్ అనే అతనితో రహస్య ప్రేమాయణం సాగిస్తుండగా అతను చూసి, దండించేసరికి ఆమె వురి పోసుకు చనిపోయిందట. ఇది జరిగిన తొమ్మిదినెలలకినాడు వెంకటేశన్ పట్టపగలు 11—30 గంటలకు నడి వీధిలో కిట్టుకాన్ని కత్తితో పొడిచి చంపి, పగ తీర్చుకున్నాడట.

## దైవోపహతులు

గొడుగాపలేనంత గాలివాన వస్తుండడం వల్ల వో యిద్దరన్నదమ్ములు ఆ గొడుగుతోనే వోమామిడి



చెట్టు క్రింద తలదాచుకోబోయేసరికి వో పిడుగు మీదపడి, యిద్దరూ అక్కడికక్కడే చనిపోయారట ఇది గోపాపూర్‌లో జరిగింది— కనుకనే—లలాట లిఖితారేఖ అంటారు.

## పోలీసు తెలివి

గురువాయూరు శ్రీ కృష్ణుని గుడిలో వో హుండీలో 500 యూవాన్ [లేకయూవాన్!] మావో నాణాలు వున్నాయట. ఈ నాణాలను వో అజ్ఞాత వ్యక్తి ఎవరూ చూడకుండా తెచ్చి, పడేసుండాలని పోలీసు పసిగట్టేసిందట— ఎవరూ చూడకుండా వేయకపోతే నలుగురితో చెప్పేస్తారు— ఆహో ... అదీ చేస్తారు. . . . వైనాట్!

* * *

## మెదడులో తుపాకీ గుండు

12 ఏళ్ళ విలియమ్ ఇల్లియట్ అనే అతను తుపాకిని ఒక స్నేహితునికి అందిస్తుండగా అది ప్రేలి, గుండు అతని కనుబొమ్మ ప్రాంతంలోంచి లోపలకు దూసుకు పోయిందట. అలా లోపలికి పోయిన ఆ గడు 'మెదడు' ప్రాంతంలో స్థిర పడిందట. ఆ గుండు తీయడం కష్టసాధ్యమనీ, దానివల్ల విలియమ్‌కి ఏ ఆపదా లేదని, ఆ గుండు తోనే అతను నిర్భయంగా జీవించగలడనీ డాక్టర్లు అంటున్నారట. ఇది ఎస్సెక్స్ [సౌతెను]లో జరిగిందట—ఆయురన్నం ప్రయచ్ఛతి అన్నారార్యులు.

## బస్సుతో స్కూటరు ఢీ

బెంగుళూరు యున్నార్ కాలనీకి చెందిన 19 ఏళ్ళ సురేంద్రకుమార్ అనే అతనికి సిటీబస్సు తగిలి, అతని స్కూటరు తిరగబడిందట. దెబ్బలు చాలా బలమైనవి తగలడం వల్ల ఆసుపత్రికి తీసుకు వెళ్ళే దారిలోనే చనిపోయాడట తను.

## భూమి తగాదాలో హత్య

సాలవేడు అనే గ్రామంలో మోరి అనే అతను తన తమ్ముని పెళ్ళికి భూమి కుదువ పెట్టాడట. ఆనక బాకీ తీర్చమని అడిగితే తమ్ముడు పోట్లాడాడట. దాంతో ఆవేశం వచ్చి చేతి కందిన ఇడిప కమ్మితో లాగి తన తమ్ముడు క్రిష్మన్ తల మీద బాదాడట. ఆ దెబ్బతో తల పగిలి, నెత్తురు మడుగులో క్రిష్మన్ విలవిలా తన్నుకు చనిపోయాడట.

## ప్రమాదం చెప్పిరాదు

సేళూరుకు చెందిన గోపాల్ అనే ఆసామి ఒక ఇనుప చీమ్మని కాల్చి, దాన్ని నమ్మెట పెట్టి కొట్టి వొంచుతుండగా పట్టు తప్పి, ఆ చీమ్మ ఎగిరి అతని కంఠంలో దిగిపోయిందట. అతనక్కడి కక్కడే చనిపోయాడు.

* * *

## అట్లకాడతో హత్య

కుళందై అనే 35 ఏళ్ళ ఆసామి కోపం వచ్చి తన భార్యను అట్లు పోసే అట్ల కాడతో పొడిచాడట అది ఫలించక పోగా ఆ నేరానికి అతనికి కోర్టు నెల కఠినశిక్ష విధించింది—సరిగ్గా పొడవనందుకాదు—హత్యాప్రయత్నం చేసినందుకు— ఇది తమిళనాడులో జరిగింది.

## పట్టు తప్పిన సి. ఐ. డి.

బెంగుళూరుకు చెందిన వ్యక్తి అనే అతను, మధురకు చెందిన భాష్యమ్ అనే అతను తామిద్దరూ పోలీసు సి. ఐ. డి. అధికారులమని చెప్పి వో వడ్డీ వ్యాపారి యింటి మీదపడి, లంచం యిస్తావా, లేక నీ దొంగలెక్కలు బైటికి లాగమంటావా అని బెదిరించారట. అపర చాణక్యుడైన ఆ వడ్డీవ్యాపారి వీరిని అనుమానించి పోలీసులకు తెలివిగా వప్పగించాడట. ఇది సేలంలో జరిగింది. వీరిద్దరూ నక్సలైటులా అనుమానమట.

## నూతిలో శవం

గడ్డి కోసుకు రావడానికి వెళ్ళిన జయమ్మ అనే 20 ఏళ్ళ వివాహిత ఎంత సేపటికి తిరిగి యింటికి రానందు వల్ల అయిన వారంతా వెతక నారంభించారట. వూరుకు 4 ఫర్లాంగుల దూరంలో వో నూతి ప్రాంతంలో ఆమె తీసుకు వెళ్ళిన బుట్ట కనిపించిందట. నూతిలో ఆమె శవమూ కనిపించిందట. డాక్టరు పరీక్షలో ఎవరో ఆమెను గొంతు పిసికి చంపి వుండాలని తెలిసిందట. ఎవరు ఎందుకు జరిపారనే విషయం మీద పోలీసు విచారిస్తోంది.. టిస్ దైర్యాటి— [సొరిపలిలో జరిగిందిది]



# పెళ్లి బస్సు బోల్తా

పెళ్లివారిని మోసుకు వెళ్తున్న ఓ బస్సు రాణిపూర్ ప్రాంతంలో బ్రహ్మఘాట్‌లో గతితప్పి, 200 అడుగుల లోతులోకి దొర్లి పోయిందట. ఆరుగురు చనిపోయి, 50 మంది తీవ్రంగా గాయపడ్డారట.

# కొంపా గూడూ లేని జనం

మనదేశంలో 83.7 మిలియను జనాభా వుండడానికి సరియైన కొంప [అసలు కొందరికి కొంపయినా




లే] లేకుండా వున్నారని, అసగా ప్రతి ఐదు మందిలో నలుగురికి యిల్లూ వాకిలీ లేవని ఢిల్లీలో ఆ సంబంధశాఖ మంత్రి బి. ఎస్. మూర్తి ముచ్చటించారట.

# కోమాలోనే ప్రసవం

ఆర్నెల్ల క్రితం ఓ ప్రమాదంలో స్పృహ కోల్పోయిన 27 ఏళ్ళ [illegible] స్త్రీ కోమాలోనే మొన్న జూన్ 7వ తేదీన ప్రసవించిందట. మెదడుకు దెబ్బ తగిలి ఆరునెలల క్రితం ఆమెకు స్పృహ పోయినా, ఆమెకు పుట్టిన పిల్లకు అదే విధంగానూ దుష్ఫలితాలు నివ్వలేదట. ఈ సంఘటన హాలెండులో జరిగింది. ఈ విషయాన్ని చెపుతూ, ఇది హాలెండుకు కొత్త గాదని, కొన్నేళ్ళ క్రితం కోమాలో నాలుగు నెలలున్న ఆమె ఆ దశలోనే ఒక శిశువును కన్నదనీ, ఆనక దశలోంచి మామూలు స్థితిలోకి వచ్చాక, కాలక్రమేణా యింకా బోలెడు మంది పిల్లలను కన్నదనీ, డాక్టర్ డి. జిగ్గెల్ ఉవాచ. ●



లవ్ లెటర్
బొమ్మలకథ 10 సీరియల్
శంకు
నిజమేరా! రెండు వేపులా తెల్లగానే వుంది! కనీసం పేసులు గుర్తులు నాతెరు! దానిభావమేమైయుండునోపు?
????
అన్నట్టు నువ్ జోల కెమిస్ట్రీ స్టూడెంట్ అన్నావ్ కదూ!
ఔను!? ఏం?
అయితే యీ వుత్తరం 'కోబాల్టు క్లోరైడ్'తో రాసుంటుంది!
అంటే!
'అంటే' ఏంవిటి నీ మొహం! కోబాల్టు క్లోరైడుతో రాస్తే, రాసిన అక్షరాలు యిలా కనబడవ్! దిబ్బ్లి కాసేపు ఎండలో పెడితే నీలంగా ఆ అక్షరాలు కనబడ్తాయి!
ఐతే ఆ ఉత్తరం యిలా యివ్వరా! ఎండలో పెట్టి చూస్తా!
(ఇంకా ఉంది)

# నలుగురు మూర్ఖుల కథ

బేతాళుని ప్రహేళికా మంజరి కథలు

అనువాదం: తిరుమల రామచంద్ర



'రాజా, గతగతాలలో చాలా అలసిపోయావు. మనో వినోదం కోసం ఒక కథ చెబుతాను విను' అంటూ మరొక కథ ప్రారంభించాడు బేతాళుడు.

విశాల అనే పట్టణంలో అర్థదత్తుడనే బేహారి ఉండేవాడు. అతనికి అనంగమంజరి అనే కొమార్తె ఉండేది. ఆమె అంటే తండ్రికి చాల ఇష్టం. ఆమె చాల రూపవతి. అర్థదత్తుడు అనంగమంజరిని తామ్రలిప్త వాస్తవ్యుడయిన మణికర్మ అనే బేహారికిచ్చి వివాహం చేశాడు. మణికర్ముడు కుబేరతుల్యుడు. తండ్రి పెండ్లి ఏమో చేశాడు కాని, కుమార్తెను వదలి క్షణమయిన ఉండలేకపోయాడు. అందువల్ల మణికర్ముడే అత్తవారింట్లో ఉండవలసి వచ్చింది.

మణికర్ముడు కొంతకాలానికి తన పట్టణానికి వెళ్ళాడు. అనంగమంజరికి నల్లతాచుపాము వదలినంత సంతోషం కలిగింది, అప్పటినుంచి స్వేచ్ఛగా వుండసాగింది ఇష్టమయినవాడు కనిపించడమనేది రాజ్యం అబ్బినట్లు, అమృతం లభించినట్లు, చంద్రుడు చల్లగా తన కిరణాలు ప్రసరింపజేసినంత ఉత్సవం. ఇష్టంలేనివాడు కాలసర్పం.

ఆమె ఒకనాడు, గ్రీష్మఋతువులో, మేడ ఎక్కి చల్లగాలికి విహరిస్తున్నది. యౌవనంతో మదించి ఉంది. శరీరానికి చందనం అలదుకొంది, సిగలో తురుముకొన్న విచ్చిన మల్లెలదండల చుట్టూ తుమ్మెదలు మూగుతున్నాయి. దారివెంట వచ్చిపోయేవారిని చూస్తున్నది.

అప్పుడు ఆమెకు ఒక మన్మథ సుందరుడయిన బ్రాహ్మణకుమారుడు కనిపించాడు. అతని పేరు కమలాకరుడు. నయనానంద బాంధవుడయిన అతనిని చూచి అనంగమంజరి క్షణంసేపు నళినిలాగ, లీనమయిపోయిన దానిలాగ ఏదో పాముకరచి మత్తెక్కినట్టు, ఎవరో కొల్లగొట్టినట్టు అయిపోయింది. ఒళ్ళంతా కదలి పోయింది., ధ్వనించే నగలు ఇలా చేయడం యుక్తంకాదు సుమా అన్నట్టు అనిపించింది.

కమలాకరుడు కూడ, ఆ చంద్రరాగముఖిని పద్మరాగాలలాగ ఎర్రటి చేతులుగల దానిని చూచాడు. లావణ్య మణిపుత్రికవంటి ఆ సుందరిని చాలసేపు చూచాడు. ఆమె రూపాతిశయానికి ఆశ్చర్యపడి, తల పంకిస్తూ వెళ్ళిపోయాడు. తల పంకించడం చూడగా, ఆమె ముఖంలో ప్రవేశించి పాతుకుపోయిన తన చూపును నెమ్మదిగా లాక్కుంటూ వున్నాడా అనిపించింది.

అనంగమంజరికి అప్పటినుంచి మదనతాపం ఎక్కువయింది. తామరతూళ్ళు, అరటితోటలు మండే వంట చెరుకులుగా కనిపించాయి. చంద్రకిరణాలతో నవ్వుతూ, మదనోజ్వలమయి వున్న రాత్రి ఘోర దావానల వ్యాప్తమనిపించింది. తన ఉద్యానవనంలోని పార్వతీదేవి మందిరానికి వెళ్ళి, పుష్పశరునివంటి ఆ యువకునితో తనకు పొందు కలగాలని వేడుకొనేది.

అతని చింతలో ఆమె కృష్ణపక్షంలోని చంద్రలేఖలాగ శరత్కాలంలోని పెలపటి

లాగ, కేవలం వెలుగే మిగిలినదయింది. కేయూరాలు, చేతికంకణాలకు దిగజారి పోయాయి. శరీరం బాగా చిక్కిపోయింది ముఖం పాలిపోయింది.

స్మరజ్వరభయవ్యాధిగ్రస్త అయిన ఆమెను మాలతిక అనే నెచ్చెలి చూచి శోకాకుల అయింది. కమలాకరుని వద్దకు దూతిగా వెళ్ళడానికి ఒప్పుకొంది. ఆమె ఆదేశంతో ఒకనాడు కమలాకరుని ఇంటికి వెళ్ళింది. కమలాకరుడు అనంగమంజరి విరహంతో తన మందిరోద్యానంలో గడుపుతున్నాడు. మిత్రులు ఓదారుస్తున్నారు.

మాలతిక ఆస్థితిలో వున్న కమలాకరుని వద్దకు వెళ్ళి తన చెలి అనంగమంజరి మన్మథవ్యథను తెలిపింది. 'నీవు లేకుండా, నా నెచ్చెలి మహా బాధపడిపోతున్నది, నిన్నే ఎప్పుడూ తలచుకొంటూంది. వాడిపోతున్నది. ఏమీతోచక పక్క మీద పడుకొంటుంది. మూర్ఛపోతుంది, వేగిపోతుంది. పొర్లాడుతుంది. నీ విరహతాపానికి ఆమెకు చందనపు పూతలు నిప్పును మండించేవి అవుతున్నాయి కర్పూరపు పొడులు విషబిందువులవుతున్నాయి. ముత్యాలహారాలు వహ్నిజ్వాలా వికారాలవుతున్నాయి. అలాటి తాపంతో వేగిపోతున్నది' అని తెలిపింది.

ఆమాటలన్నీ కమలాకరునికి అమృత వర్షమనిపించింది. అంతవరకు పడుకొన్నవాడు, సంతోషంతో లేచి నిలబడ్డాడు. అర్ధరాత్రి తన చారులు సూచించిన ప్రకారం మాలతికతోపాటు అనంగమంజరి ఉద్యాన వనానికి వెళ్ళాడు.

'ఇదిగో నీ ప్రియుడువచ్చాడు!' అని మాలతిక అన్నమాటలు అనంగమంజరి చెవిలో పడ్డాయి. ఆరిపోతున్న దీపానికి నూనె పోసినట్టయింది. కన్నులు కలువలు విప్పి అతనిని చూచింది. సిగ్గు ఎగ్గు వదలిపెట్టి అతనిని కౌగలించుకొంది. 'ఓ సుందరుడా, నాకు దొరికావు. ఇక నాముందునుంచి ఎక్కడికి వెళ్ళతావు?' ఇలా అంటూ కన్నీళ్లు కుక్కుకుంటూ ప్రాణం వదలింది.

అకస్మాత్తుగా ప్రాణం వదలిన తన ప్రియురాలిని కమలాకరుడు చూచాడు. బిట్టుగ ఏడ్చాడు, ఆమెను గాఢ-గాఢాలింగనం చేసుకొని ప్రాణాలు వదిలాడు.

# ...బృహత్కథామంజరి

ఉదయమయింది. బంధువులందరికీ వారిద్దరి మరణవార్త తెలిసింది. అందరూ దుఃఖంతో అక్కడ చేరారు. అర్థదత్తుడు కోపంతో సిగ్గుతో దుఃఖంతో తన కుమార్తెను తిట్టడం ప్రారంభించాడు.

ఇంతలో మణివర్మ అనంగమంజరి భర్త, తామ్రలిప్తనుంచి వచ్చాడు. అక్కడ గుమిగూడిన తన భార్య బంధువులను చూస్తూ, ఉత్కంఠతో ఉద్యానం ప్రవేశించాడు. అతనికి తన భార్య అంటే ఎంతో ప్రేమ. తన భార్య పరాయి పురుషుని-కౌగిటిలో మరణించి వుండడం చూచి, వెంటనే ప్రాణాలు కోల్పోయాడు.

అనంగమంజరి అన్య పురుషునిపై వ్యామోహంతో పడి చచ్చింది. ఆ పరపురుషుడు కమలాకరుడు, అనంగమంజరి లేక పోవడంతో మరణించాడు.. ఏమిటి ఈ కాముని బలం! శివుని కంటి మంటలలో పడి కాలినా, ఇంతటి భ్రాంతి కలిగించాడే !

అక్కడ చేరిన వైశ్యగణాలంతా వైశ్య కుల దేవత అయిన గౌరీదేవిని ప్రార్థించారు ఆమె కరుణించి వారినందరినీ బతికించింది.

బేతాళుడు ఈ కథ చెప్పి, 'రాజా, ఈ ముగ్గురిలో ఎవరికి ఎక్కువ ప్రేమో చెప్పు,' అని అడిగాడు.

రాజు ఇలా అన్నాడు: 'వణిక్పుత్రి, విప్రకుమారుడు కామునివల్ల దశమావస్థను - మరణాన్ని పొందారు ఇదేమీ ఆశ్చర్యంకాదు. గాఢానురాగం కలవాడు మణివర్మడే. పిడుగు పడ్డట్టుగా, ప్రియమైన ప్రాణాలు వదలిపెట్టాడు.'

బేతాళుడు రాజు సమాధానం విని, మళ్లీ ఎగిరి చెట్టు కొమ్మకు వ్రేలాడసాగినాడు. రాజు, శ్రమ అనుకోకుండా అతన్ని మళ్లీ కొమ్మ మీదినుంచీ దింపి, నడవసాగించాడు.

బుజం మీద వ్రేలాడుతున్న బేతాళుడు మరొక కథ చెప్పాడు.

బ్రహ్మస్థలమనే అగ్రహారంలో విష్ణుస్వామి అనే బ్రాహ్మణుడున్నాడు అతనికి నలుగురు కొడుకులు. అందరూ వేదవిద్యా పారంగతులు. తండ్రి మరణానంతరం వారు మేనమామల యింటికి వెళ్లారు. లేనివారు అందువల్ల వారిని వారు కలిమి మేనమామలు ఉపేక్షతో చూచేవారు.

నలుగురూ తమ దారిద్ర్యం గురించి చాల విచారపడేవారు. మేనమామలు ఏమి అవమానించినా భరించేవారు. 'దారిద్ర్యమనేది మరణంకన్నా ఘోర దుఃఖం. మాంసం మీదే బతికే గద్దలు శవాన్ని పీక్కు తింటాయి; ఆకులు లేక, మోడయి పోయిన చెట్టు మీద గడిపివేస్తాయి. కాని, దారిద్ర్యమనే వ్యాధి తగిలినవాడిని ఎవ్వరూ తాకరు. శవంతోనూ దరిద్రుడు పోటీ పడలేడు. ఎందుకంటే శవాలు చల్లగా, ఊపిరి తీసుకొనే బాధ లేకుండా సుఖ గా దీర్ఘనిద్ర పోతూంటాయి దరిద్రుడో మోతాపంతో వేడి నిట్టూర్పులు వదలుతూ నిద్ర లేకుండా గడుపుతాడు. ఒకడన్నాడట — ఈ దారిద్ర్య దుఃఖంనుంచి నన్ను నేను రక్షించుకోడానికి శ్మశానం వెళ్లాను. అక్కడ భూత ప్రేత పిశాచాలు భయం కలిగిస్తూన్నాయి ఎవడో బుద్ధిమంతుడు కాబోలు రక్షించాడు — చేసిన కర్మ తెగకుండా చావు ఎలా వస్తుందయ్యా అంటూ' ఇలా వారు చింత పడేవారు.

దారిద్ర్య నివారణార్థం వారు — మళ్లీ కలుసుకొనడానికి, ఒక సంకేత స్థానం ఏర్పాటు చేసుకొని — విడి విడిగా దేశాంతరం వెళ్లారు.

వారు ఎన్నో కౌతుకాశ్చర్యాలు నిండిన ఈ భూమిని తిరిగి విచిత్ర విద్యలు నేర్చుకొని కొంత కాలానికి నిర్ణయించుకొన్న సంకేతస్థలం చేరారు. పరస్పరం తమ సంగతులు చెప్పుకొన్నారు

నాకు అస్థిసంపాదనే విద్య తెలుసునని అందరికన్నా పెద్దవాడు చెప్పాడు. ఆ అస్థులకు మాంసంకండ కలిగించే విద్య నాకు తెలుసునని రెండవవాడన్నాడు. చర్మ రోమాలు పుట్టించే దానిలో నేను నిపుణుణ్ని అన్నాడు మూడవవాడు. నేను ప్రాణాలుపోసే విజ్ఞానంలో సమర్థుడని అన్నాడు నాల్గవవాడు.

ఇలా వారు తమ తమ విద్యలు చూడడానికి ఎంతో ఉత్కంఠతో వున్నారు. వారికి దైవవశాన ఒక సింహం అస్థిపంజరం దొరికింది. అది విరిగి చెల్లా

(64 వ పేజీ చూడండి)



'అల్లుడే మేనల్లుడు'లో విజయనిర్మల, కృష్ణ.

# సినిమా

## హీరో కృష్ణకు వాణిశ్రీ హితబోధ

దిక్కు లేనివాళ్ళకు దేవుడే దిక్కు! కానీ ఆ దేవుడు ప్రత్యక్షంగా కనిపించడు. ఏదో రూపంలో తను చెయ్యదల్చుకున్న సహాయాన్ని అందిస్తాడు. ఈ వేదాంతం ఎందుకని మీరడగొచ్చు; అవసరం వచ్చింది గనకనే చెప్తున్నా.

వాణిశ్రీకి అందచందాలున్నాయి. కానీ అమ్మా నాన్నలు లేరు. ఆమెకు గుమ్మడిగారింట్లో ఆశ్రయం దొరికింది. హీరో కృష్ణ గుండెలో చోటు దొరికింది.

కృష్ణ తన గదిలో కూర్చుని వున్న సమయంలో వాణిశ్రీ వయ్యారంగా వచ్చి పాల గ్లాసు అందించింది.

వాణిశ్రీ: పాలు తీసుకోండి

కృష్ణ: నాకు కావలసిన ప్రతి చిన్న దానికి మీరింత ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందుకు థ్యాంక్స్.

వాణిశ్రీ: ఇది నా కర్తవ్యం.

కృష్ణ: ఇది కేవలం కర్తవ్యం అనుకోలేను. ఇందులో గృహిణిత్వపు ఛాయలు కూడా తొంగి చూస్తున్నట్టున్నాయి.

వాణిశ్రీ: అలా అనడంలో మీ ఆంతర్యం?



"ఆడజన్మ"లో జమున.

కృష్ణ: అర్థం కానట్టు నటించడం మీ ఆడవాళ్ళ ప్రత్యేకతనుకుంటా? (అంటూ కృష్ణ వాణిశ్రీ చీరె కొంగును పట్టుకుంటాడు) వాణిశ్రీ సిగ్గుతో వణికిపోయింది.

వాణిశ్రీ: ఛీ వదలండి. మీరింత హీనంగా ప్రవర్తిస్తారని కలలో కూడా అనుకోలేదు.

కృష్ణ: నన్ను అపార్థం చేసుకోవద్దు.

వాణిశ్రీ: అపార్థం చేసుకొన్నది మీరు. మీ ఆశ్రయంలో వున్నదాన్ని కనుక మీ అరచేతిబొమ్మనౌతానని, మీ ఐశ్వర్యానికి

## సినిమా డైరీ

- జూన్ 22న "సతి అనసూయ" షూటింగు బి. ఎ. సుబ్బారావు దర్శకత్వంలో జెమినీ స్టూడియోలో ప్రారంభమైంది. జమున, కాంతారావు, ప్రభాకరరెడ్డి, అనూరాధా పాల్గొన్న సన్నివేశాలను జూన్ 27 వరకు చిత్రీకరించారు
- "రౌడీ రాణి" షూటింగు జూన్ 26 నుండి జూలై 2 వరకు [illegible] స్టూడియోలో జరిగింది కర్పగం, గోల్డెన్, వాహినీ, స్టూడియోల్లో వివిధ సెట్లపై జరిగిన షూటింగులో రాజబాబు, విజయలలిత, ప్రభాకరరెడ్డి, రావికొండలరావు, బ్రహ్మజీ పాల్గొన్నారు. ఈ చిత్రానికి కె. ఎస్. ఆర్. దాస్ దర్శకుడు.
- ఎన్టీఆర్ ఎస్టేట్స్‌వారి "కోడలు దిద్దిన కాపురం" షూటింగు జూన్ 25 నుండి జూలై 10 వరకు వాహినీలో వివిధ ఫ్లోర్‌లో జరిగింది. చిత్రంలోని నటీనటులందరూ పాల్గొన్నారు. ఈ చిత్రానికి శ్రీ యోగానంద్ దర్శకుడు
- రాజ్యం పిక్చర్స్ వారి "రంగేళి రాజా" షూటింగు హైద్రాబాదు సారథి స్టూడియోలో జూలై 1 నుండి 4 వరకు జరిగింది. శ్రీ సి. ఎస్. రావ్ దర్శకత్వంలో నాగేశ్వరరావు, కాంచన, చలం, వందనలు పాల్గొన్నారు

విజానికి నవ్వుతానని అనుకున్నారు అంతేగా!

కృష్ణ అలా అనుకోవడం పొరపాటు నేను నిజంగా...


వాణిశ్రీ మీ గౌరవమర్యాదలను గంగలో కలిపి మీ అంతస్థును మరచి యింతగా దిగజారిపోవడం సిగ్గుచేటు—అంటూ చురచుర వెళ్ళిపోయింది ఆమె వంక అదేపనిగా (కృష్ణ) చూస్తుండిపోయాడు 'కట్' అన్నాడు దర్శకుడు లక్ష్మీదీపక్ ఈ సన్నివేశం బి ఎస్ మూవీస్‌వారి 'పచ్చని సంసారం' చిత్రానికిగాను గోల్డెన్ స్టుడియోలో చిత్రీకరించబడింది



“శ్రీకృష్ణవిజయము”లో జయలలిత.

## ఇదేనా మన ప్రగతి?

స్వయంకృషితో హీరో నాగేశ్వరరావు సకల విద్యా పారంగతుడయ్యారు కానీ ఆయన విద్యకు నేటి సమాజంలో విలువ లేకుండా పోయింది. ఆయన ఉద్యోగం కోసం తిరగని ఆఫీసు లేదు ఎక్కడికి వెళ్ళినా 'మీకు మంచి పర్సనాలిటీ వుంది. మంచి సర్టిఫికెట్స్ వున్నాయ్ మంచి మార్కులొచ్చాయ్ కానీ ఈ పోస్టు షెడ్యూల్డు వర్గానికి కేటాయించబడింది' అని సాకు చెప్పి సాగనంపేవారొకరయితే, 'ఈ ఉద్యోగానికి



“కిలాడీ సింగన్న”లో రంగారావు, రత్నశ్రీ

రు 5,000 లు డిపాజిట్ కట్టాలి' అని మరొకరు చెప్పినప్పుడు 'అంత డబ్బుంటే నేనే వ్యాపారం చేసుకునేవాడ్ని' గదా అని హీరో అక్కినేనికి విసుగుపుట్టి అలా వెడుతూ వెడుతూ నడివీధిలో వున్న పూజ్య బాపూజీ శిలావిగ్రహాన్ని చూచి, దానిముందు నిల్చి ఆ పుణ్యాత్ముడు కన్న కలలనుగూర్చి ఒకసారి యిలా సింహావలోకనం చేసారు. కవి ఆరుద్ర వ్రాసిన పాటను ఘంటసాల నాగేశ్వరరావు ద్వారా యిలా పాడారు

గాంధీ పుట్టిన దేశమా
నెహ్రూ కోరిన సంఘమా
సామ్యవాదము రామరాజ్యము

సంభవించే కాలమాయిది'—అంటూ నేటి సామాజిక దురవస్థకు వాపోయారు 'కట్' అన్నారు దర్శకుడు వి. మధుసూదనరావు ఈ ఘట్టాన్ని అశోక్ మూవీస్ వారి 'పవిత్రబంధం' చిత్రంలో చూస్తారు. 'పవిత్రబంధం' చిత్రానికి ఆరుద్ర



“శ్రీదేవి”లో గుమ్మడి, సూర్యకాంతం.



'రెండు కుటుంబాల కథ'లో జానకి, కృష్ణ

రచన్ను, రాజేశ్వరరావు సంగీతాన్ని, రామకృష్ణారావు ఛాయను, కృష్ణారావు శిల్పాన్ని నిర్వహిస్తున్నారు శ్రీ టి. గోవిందరాజన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను నాగేశ్వరరావు, వాణిశ్రీ' కాంచన, పద్మనాభం, గీతాంజలి పోషిస్తున్నారు. నవయుగా ద్వారా విడుదలయ్యే ఈ చిత్రానికి శ్రీ టి. వి. లిప్. శాస్త్రి సహ నిర్మాత.

* * *

# సినిమా

ఊర్వశి శారద, నటరత్న రామారావును గాఢంగా ప్రేమించింది ఆయన్ను భర్తగా పొందలనుకుంది కానీ రామారావు బిజీ హీరోయిన్ వాణిశ్రీని మనసారా కోరాడు. వాణిశ్రీకూడా ఎన్‌టిఆర్‌ను ఆరాధించింది. శారదతన్ను ప్రేమిస్తున్నట్లు రామారావుకు తెలియదు ఒకరోజు రామారావుగారికి తనమనస్సులోని కోరికను యెరుకపరచింది.

ఎన్. టి. ఆర్. తన ప్రేయసిని గూర్చి శారదకు చెప్పడంతో, ఆమె మంచం పట్టి, క్రుంగిపోయింది. ఒకరోజు రామారావుగారిని పిలిచి 'నాకడసారి కోరిక చెల్లించి నాకు ఆత్మతృప్తి కలిగించండి చావు బ్రతుకుల మధ్య పతమత మయ్యే నాకు మీరు ఈ పసుపు దారాన్ని కట్టండి' అని ప్రాధేయ పడింది. శ్రీ రామారావు మనస్సు చివుక్కుమంది. ఈ దుర్భరబాధను కవి ఆరుద్ర యిలా వ్రాశారు

నుడిగాలిలోన దీపం
కడవరకు వెలుగునా
లోకాన ఎన్నిరు జల్లేనులే
నీకేమో కన్నీరు మిగిలిందిలే.

అనేడి పాటను ఘంటసాల ఘనంగా పాడారు (రామారావుకు). 'కట్' అన్నారు దర్శకుడు సి. ఎస్. రావ్, ఈ సన్నివేశం నవశక్తి ప్రొడక్షన్స్‌వారి చిత్రంలో కనిపిస్తుంది

శ్రీ పి. గంగాధరరావు నిర్మిస్తున్న ఈ చిత్రంలో వాణిశ్రీ, రామారావు నాయకీ నాయకులు శారద మరొక ముఖ్య భూమికను ధరిస్తోంది ఈ చిత్రానికి శంకర్ జైకిషన్లు సంగీత సారథ్యాన్ని వహించడం ముదావహం. హిందీగాయకి శారద తెలుగు పాటలను స్పష్టమయిన వుచ్చారణతో పాడడం మరొక విశేషం. ఈ చిత్రం జ్యోతి పిక్చర్స్‌ద్వారా విడుదల అవుతుంది.

# ఖుషీ చేసిన మిస్

విలన్ సత్యనారాయణకు ఖుషీగా, దిల్ ఖుష్‌గా జీవించగడపడం అలవాటు. ఇరవైనాలుగ్గంటలూ 'డబ్బు డబ్బు' అంటూ కలవరించడం ఆయనకు సరిపోటి తను యేదయినా చెయ్యదల్చుకుంటే. క్షణాల్లో చెయ్యగల దీశాలి. ఎప్పుడూ అందమయిన అమ్మాయిల సరసన విలాసంగా ఆడి పాడడం సత్యనారాయణకు సరదా, ఒకరోజు సెక్స్ బాంబ్‌షెల్ జ్యోతిలక్ష్మి తన వలపు చూపులతో, వంపు సొంపులతో సత్యనారాయణ్ని కవ్వించింది, ఎలాగో తెలుసా ? కవి దాశరధి వ్రాయగా, ఎల్. ఆర్. ఈశ్వరి పాడింది--



'కత్తికి కంకణం'లో రమణుల రాజనాల.


తప్పక చూడండి!
మనుషులు దూరమైనా
మనసులు దూరం కావు.
మమతలు మాసిపోవు.
అద్వితీయ కథాగమనంగల
మేటి చిత్రం!
రామ విజేతా ఫిలింస్
తల్లితండ్రులు
డిస్ట్రిబ్యూటర్స్:
ఆంధ్ర: జ్యోతీ
సీడెడ్: నవభారత్
నైజాం: ఉషా
మైసూరు: విజయా
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె. బాబూరావు
నిర్మాత: కె. ఎ. ప్రభాకర్



'సుగుణసుందరి కథ'లో కాంతారావు, దేవిక.

పాటకు జోతిలక్ష్మి తన ఆటను జోడించింది.

గులాబీ వున్నది నీ యెదుటే
చలాకీ చిన్నది నీ కొఱకే
నా సొంపులో నీ సొంపుచూసి
చిత్తైపోవాలి.
ఏమయ్యా, పక్కకు రావయ్యా
రాకుంటే దక్కను పోవయ్యా

ఈ దృశ్యం శ్రీలక్ష్మి ప్రొడక్షన్స్‌వారి 'కౌడిరాణి' చిత్రంలో కనిపిస్తుంది పై సన్నివేశాన్ని దర్శకుడు కె ఎస్ ఆర్. దాస్ వాహినిలో చిత్రీకరించారు

* *

## సినీవహా

'ఆడపడుచు' చిత్రాన్ని నిర్మించిన శ్రీ హేమాంబరధరరావు వడపళనిలో ఒక 'ఏర్‌కండిషన్డ్' ప్రివ్యూ థియేటరును నిర్మించారు ఈ థియేటరుకు 'సుభాషిణి' అని పేరు. జులై 1 న శ్రీ ఎన్ టి రామారావు థియేటరును సాయంత్రం ఆరున్నరగంటలకు ఓపెన్ చేసారు. పూర్వ అధినేత శ్రీ కామరాజా స్పీచ్ ఆన్ చేసారు 'కధానాయకుడు', 'దేవత' చిత్రాల్లో కొంతభాగం, న్యూస్రీలు నెహ్రూ డాక్యుమెంటరీ చిత్రాన్ని స్క్రీన్ చేసారు అన్ని వసతులు కల్గిన ఈ 'సుభాషిణి' ప్రివ్యూ థియేటరు మన చిత్ర పరిశ్రమకు అత్యంత ప్రయోజనకారిగా వుండగలదు. సీటింగ్ అరేంజిమెంటయితేనేమి, సౌండు సిస్టం అయితేనేమి ఎంతో సౌకర్యంగా వున్నాయి. తే

## కలర్ అనసూయ

సృష్టిస్థితి లయ కారకులయిన బ్రహ్మ విష్ణు మహేశ్వరులను తన పాతివ్రత్య మహాత్మ్యంతో పసిపాపలుగా మార్చిన సాధ్వీలలామ 'సతి అనసూయ' జీవిత చరిత్రను శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ ఎంటర్‌ప్రయిజస్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్నారు ఈ చిత్రానికి బి ఏ. సుబ్బారావు దర్శకత్వాన్ని, ఆదినారాయణరావు సంగీత సారధ్యాన్ని నిర్వహిస్తున్నారు. టైటిల్ పాత్రను జమున, అత్రి భూమికను కాంతారావు, నర్మదగా శారద, ఆమె భర్తగా సత్యనారాయణ, నారదుడిగా శోభన్‌బాబు, శివుడిగా ప్రభాకరరెడ్డి, పార్వతిగా అనురాధ, హాస్యవిదూషకునిగా రాజబాబు, అతని ప్రేయసిగా మీనాకుమారి నటిస్తున్నారు.

## మీకు తెలుసా?

డెన్‌మార్కు నగరంలో తీసే చిత్రాలకు సెన్సార్ లేదట. ప్రపంచంలో ఏ దేశంలో కానరాని అసభ్య చిత్రాలను ఈ దేశంలో చూడొచ్చు

హిందీచిత్ర నిర్మాణంవల్ల అధిక లాభాలు వస్తాయనే నమ్మకంతో, మన నిర్మాతల్లో చాలామంది హిందీ చిత్రాలవైపు మొగ్గుతున్నారు

హిందీ నటుడు దిలీప్‌కుమార్ హాలివుడ్ నటులవలె జీవితాన్ని గడుపుతున్నారు. సంవత్సరానికి రెండు చిత్రాలను మాత్రమే దిలీప్ అంగీకరిస్తున్నారు.

షర్మిలాటాగూర్ ఆగస్టులో ప్రసవిస్తుంది. ఆమె సుమారు 20 చిత్రాల్లో నాయకిగా నటిస్తూంది ప్రసవించడమే తరువాయి, నిర్మాతలు ఆమెను వదలిపెట్టరు.

— శ్రీనివాస్



'చిట్టిచెల్లెలు'లో వాణిశ్రీ, హరనాథ్, రామారావు.

# పుస్తకాలు

## మనుచరిత్రము

ఎమెస్కో సంప్రదాయ సాహితిలో తొలిప్రచురణ, అల్లసాని పెద్దనామాత్యకృతము. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి పీఠికతో రావూరి దొరసామిశర్మగారి పరిష్కరణ. పాకెట్ సైజు 192 పుటలు. వెల సాదా ప్రతి 2 రూ. లైబ్రరీ ఎడిషన్ రూ 3—75. ప్రకాశకులు యం. శేషాచలం అండ్ కో, మచిలీపట్నం—మద్రాసు — సికింద్రాబాదు.

సంస్కృత భాషాభ్యాసానికి పంచకావ్యాలలోని రఘువంశం ప్రథమ పఠనీయమైనట్లే, తెలుగులో ప్రవేశం సంపాదించడానికి మనుచరిత్ర తొలుత చదవ వలసిన ప్రబంధం. ప్రాచీన ప్రబంధాలలో దీనికున్న ప్రచారం మరొకదానికి లేదు. గత శతాబ్దంలోనే బ్రవును దొరగారి వ్రాతప్రతులూ, వ్యాఖ్యలూ దీనికి వెలశాయి. కాని, ఈ శతాబ్దిలో ఆనంద ప్రెస్సువారు ప్రకటించిన కోమాండూరి వారి వ్యాఖ్యతోడిప్రతి, వావిళ్ల రామస్వామి శాస్త్రులు గారి వ్యాఖ్యతో కూడిన ప్రతీ ప్రచారానికి వచ్చాయి. వ్యాఖ్య లేకుండా దీన్ని అర్థం చేసుకోవడం సులభం కానందువల్ల, వాటి అవసరం ఎక్కువ అయింది. దరిమిలాను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు తక్కువ వెలకు ప్రాచీన ప్రబంధాలు ప్రజలకు అందజేసే ప్రణాళికలో దీన్ని ప్రకటించారు. కాని, అది సామాన్య ప్రజకు అందకుండానే ఖర్చయిపోయిందనే అందరూ చెప్పుకుంటారు. ఇట్టి స్థితిలో నవ్యసాహిత్యానికిగొప్ప దోహద మిస్తున్న శేషాచలం కంపెనీ వారు త్రివర్ణ ముఖచిత్రంతో సహా చిన్న సైజున మంచికాగితాలపై సర్వాంగసుందరంగా ప్రాచ్య సంప్రదాయ సాహితిని ప్రకటింప సంకల్పించడం, తొలుతమనుచరిత్రనే ప్రకటించడం మెచ్చుకో దగిన విషయం.

కొత్త పద్ధతిని వెలువడిన యీ ప్రబంధానికి ఆశ్వాసాలవారీగా కథా సంగ్రహం అతి క్లుప్తంగా ఇవ్వ బడింది. ప్రతి ఆశ్వాసంలోనూ సందర్భాను సారంగా శీర్షికలు పెట్టబడిఉన్నాయి. కవి సమ్రాట్ కళా ప్రపూర్ణ శ్రీ విశ్వనాథసత్యనారాయణ గారి విపులమైన పీఠిక చేర్చ బడింది. శ్రద్ధగా బహుమతులు పరిశీలించి ముచిత పాఠనిర్ణయములు చేసి, సుప్రసిద్ధ విద్యద్విమర్శకులు శ్రీ రావూరి— దొరసామిశర్మ గారు శుద్ధ ప్రతి తయారు చేసినట్లు తెలుస్తున్నది. వారు పరిశీలించిన ప్రతుల్లోముద్రితాముద్రితాలు ఉన్నవి. అయితే దీని పరిష్కరణలో ఎక్కువ శ్రద్ధ చూపబడినట్లు మాత్రం గ్రంథాన్నిబట్టి తోచడం లేదు.

ఇందులోని అపపాఠాలను తెలుపుతూ శ్రీ. శ్రీ. వేటూరి ప్రభాకరశాస్త్రి గారు కొన్ని దశాబ్దాల క్రితమే వ్యాసాలు ప్రకటించారు. తర్వాత వెలువడిన ఆనంద, వావిళ్ల వ్యాఖ్యా ప్రతుల్లో కొన్ని పాఠాలు సంస్కరించ బడ్డాయి. వాటిని చూచినట్లు పరిష్కర్త చెప్తున్నారు. కాని, సంస్కరించ బడిన పాఠాలు మాత్రం ఇందులో కానరావు. మచ్చుకు— మొదటి ఆశ్వాసాన్నే గమనించ వచ్చును.

44వ పుటలో 11—వ పద్యం చివర ఆట్టి శ్రీకృష్ణ దేవరాయాగ్రగణ్య, డొక్కనాడుకుతూహలంబుప్పతిల్ల,' అని ఉన్నది. ఇక్కడ కృష్ణ దేవరాయల వారెందరో ఉన్నారనీ, కృతికర్త వారిలో అగ్రగణ్యుడనీ విపరీతార్థం వస్తున్నది. ఇక్కడ శ్రీ కృష్ణ రాయవీరాగ్రగణ్య'డనేపాఠం ఉందనీ, అదే ఉచితమనీ శ్రీ శాస్త్రిగారు తెలియ జేశారు. 'వీరాగ్రగణ్య' డనడమే సరియైన దని అందరూ గ్రహించ గలరు. ఆపాఠం యిందులో కానరాదు.

59వ పేజీలో 82 వ పద్యం మొదటిరెండు పాదాలలోనూ మండలికతపన శోభిత! కుండల పతిశయన... .'అని ముద్రితమై ఉన్నది. మండలికతపనశోభిత అంటే అర్థం ఏమిటి? కుండల పతిశయన అనే దానికి దేనితో సమన్వయం? అది రాయలకు విశేషణంకాదు కదా, ఇలాటి సందేహాలు కలుగుతాయి. పెద్దన యిలా వ్రాశాడనగలమా? శ్రీ ప్రభాకరశాస్త్రిగారు బ్రవునును అనుసరించి యిక్కడ'మండలికతపన! పూజితకుండల పతిశయన!' అనే పాఠాన్నిగ్రహించారు. 'మండలి కతప' రాయల వారి బిరుదు. అందువల్ల ఆ బిరుదం సంబోధనగా వాడబడింది. 'పూజిత కుండల పతిశయన'అంటే పూజించబడిన శేషశాయి కలవాడా! అని అర్థం. ఈ పాఠంలో ఏ చిక్కూ లేదు.

ఇట్టి ప్రబంధాలు టీకా నిపేక్షాలు కావు. సౌలభ్య సౌకర్యాల దృష్ట్యా చూచినా గ్రంథం చివర కొన్ని పుటల్లో కఠిన పదాలకు ఇవ్వడమైనా అవసరం. పద్యాల భావాన్ని స్థూలంగా గ్రహించడానికి కయినా అవి ఆవశ్యకాలే!

ప్రాచీన ప్రబంధాలను బహుళ ప్రచారానికి తీసుకుని రావలెననే ప్రకాశకుల ఉదారసంకల్పం ఎంతో ప్రశంసనీయమే! వారు ఇకముందయినా గ్రంథాలను శ్రద్ధగా సంస్కరింప చేసి, అవసరమైన పదాలకు అర్థాలతో సహా ప్రకటించి పాఠక లోకానికి ఇతోధికంగా ఉత్సాహాన్ని కలిగించగలరని భావిస్తున్నాను.

క్రొత్తరీతిని వెలువడిన ఈ ప్రబంధం అందరి ఆమోద ప్రోత్సాహాలనూ పొందగలదని నానమ్మిక.

—అంగీరస

# హస్తకాలు

## సెలయేటి గలగల

'విహారి—శాలివాహన' రచించిన చిన్న సమస్య నవల

ఈనాడు చదువులో, ఉద్యోగాల్లో అమ్మాయి లది పై చెయ్యి కావటం మహిళా లోకానికి గర్వ కారణమే. అయితే— శ్వాశ కాకపోతే లేవంయినా ఆడపిల్లని ఒక అయ్య చేతిలో పెట్టక తప్పదుగా?— దాంతో ఎక్కడలేని సమస్యలున్నా.

మనమ్మాయికంటె చదువూ అర్హతా కాస్త ఎక్కువ ఉన్నవాడై వుండాలి వరుడు. ఆ తరువాత— ఈడూ జోడూ, కట్నాలూ కానుకలున్ను.

అబ్బాయికంటె అమ్మాయి ఎక్కువ చదువు కున్నదయితే?— ఇదే సమస్య ఎదురయింది రేణుకను కన్నవారికి. శంకరం తనంటే తక్కువ చదువు కున్నా తనకోసం, తనవాళ్ళ కోసం మనసిచ్చి పెళ్ళాడింది రేణుక.

పెళ్లయేదాకా బాగానే ఉన్నాడు శంకరం. తరవాత బయల్దేరాయి సమస్యలెన్నో. 'మగాడు తిరక్క చెడ్డాడు' అన్న సత్యాన్ని తెలుసుకున్నాడు. బావ మనస్సు అప్పటికి అర్థమయింది రేణుకకు. పరిస్థితులతో రాజీపడింది.

142 పేజీల ఈ నవల రూ 3. ప్రచురణ. స్టూడెంట్స్ బుక్ సెంటర్, విజయవాడ—2

—శివకుమారి

# న్యూఢిల్లీ లేఖ

7వ పేజీ తరువాయి)

కాదంటారు?

[ఈ శాఖకి లయిసెన్సులు ఇచ్చే అధికారం పోవటం లేదని పోయినవారం ఒక వార్త ఎకనమిక్ టయిమ్స్ పత్రికలో వెలువడింది—సం.]

## ఛోటారాజాకి అవమానం

పాపం 'ఛోటారాజా' గారికి అవమానం ఇంతటితో తీరలేదు. ప్రధానమంత్రి ఇంటి నుంచి వచ్చిన తర్వాత వారు కొందరు విలేఖరులని పిలిచి వారితో తాము ప్రధానమంత్రితో 90 నిముషాలు సంప్రదించినట్లూ, ప్రధానమంత్రి బలవంతం మీదనే తాము మంత్రివర్గంలో ఉండటానికి వప్పుకున్నట్లూ, దేశ సేవకోసమే పారిశ్రామికాభివృద్ధి శాఖని స్వీకరించినట్లూ చెప్పారు

ఇదంతా నిజంకాదని ప్రధానమంత్రి వారికి ఉత్తరం రాశారు. శ్రీ దినేష్‌సింగ్ పరిస్థితి ఏమిటో మెత్తగా, స్పష్టంగా తెలియ బరచారు.

తక్కిన పేకముక్కలని కలపటం తేలికపనిలయింది తమని మంత్రివర్గంలోనే ఉంచినందుకు డాక్టర్ రావుగారు కృతజ్ఞతతో నిండి పోయారు. శ్రీ హనుమంతయ్య జీవితాశయం నెరవేరింది. ఇన్ని సంవత్సరాల తర్వాత వారు కేంద్రంలో మంత్రి అయ్యారు. కొందరిని పయికి తోశారు. కొందరిని పనిలో నుంచి తీసివేశారు. కొందరు కొత్తవారు వచ్చారు.

ఒకసారి అందరి పరిస్థితులనీ పరిశీలించి చూస్తే— బాబూ జగజీవనరామ్ తప్ప తక్క మంత్రులెవరికీ పార్లమెంటులో బలంలేదని తెలుస్తుంది. వారి నియోజకవర్గం ప్రధానమంత్రి గారే

## కామరాజ్ కృషి

పాతకాంగ్రెసు వారు తమ సంఘం మహాసభ జరుపుకున్నారు. శ్రీ కామరాజ్ బాగా మాట్లాడారు. 'భారత దేశాన్ని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి!' అనే నినాదాన్ని లేవదీశారు. దక్షిణాదిన ఆయన బాగా కృషి చేశారు. 'భారత దేశాన్ని రక్షించాలి అనే నినాదం ప్రధానంగా కం సభని ఒకదానిని ఏర్పాటు చేయమన్నారు. మేడమ్ ఇందిరా గాంధిని ప్రధాన మంత్రిగా చెయ్యటం తమ పొరపాట్లలో ఒకటి అని బాహాటంగ అంగీకరించారు. మరి కొందరితో కలిసి భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించటానికి పూనుకొంటున్నది పాత కాంగ్రెసు. అవసరమయితే జనసంఘం, స్వతంత్ర పార్టీలతో చేతులు కలపవచ్చునని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. వీరి సహాయంతో కమ్యూనిజాన్ని ఎదిరించాలని అన్నారు.

సోషలిస్టుల ధోరణి మారలేదు. వారు కమ్యూనిస్టులకి వంత పాడుతున్నారు వారి సిద్ధాంతం ప్రకారం ముస్లిమ్ లీగ్ లౌకిక స్వభావం కల రాజకీయ పక్షం, జనసంఘం మాత్రం మత దురభిమానం కల పార్టీ. పాత కాంగ్రెసులో ఎంత నిప్పు దాగి ఉందో రాబోయే నాళ్లలే తెలుప గలవు. భారతదేశం కమ్యూనిజానికి లోనవుతుందో లేదో కూడా తెలుప గలవు.

# ...బృహత్కథామంజరి

(56వ పేజీ తరువాయి)

చెమరుగా పడివుంది. నలుగురూ దాని అస్థులను జతపరచి, మాంస చర్మరోమాలు కల్పించి ప్రాణం పోశారు

అది దంష్ట్రాకరాళముఖంతో భయంకర పంచాననంగా ఆకలితో అంగలారుస్తూ లేచింది. వెంటనే ముందు పంజాతో నలుగురినీ ఒక్క చరపు చరచింది, చంపివేసింది.

బేతాళుడు ఈ కథ చెప్పి, 'రాజా విప్రవధదోషం ఎవరిది?' అని ప్రశ్నించాడు.

'సింహాన్ని బతికించిన వాడిదే పాపం. ఆపాపం ఇతరులకు అంటదు' అని రాజు సమాధానం చెప్పాడు.

బేతాళుడు ఆ సమాధానం విని వినగానే, రాజుకు మౌనభంగం కావడంవల్ల భుజం మీదనుంచి ఎగిరిపోయి, శింశుపా వృక్షానికి వ్రేలాడినాడు.

(ఇంకా ఉంది)

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.



నాన్నగారూ, మీ దగ్గర ఎంత మంచి సువాసన




Lakme TALC
Lakme TALCUM
VETIVER

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

